
ఆంధ్రసచిత్రవారపత్రిక

-4-75
0 పైసలు



ఈ వేసవిలో మీ పిల్లలకు ఎక్కడ చెమట పేలుడు సంభవిస్తుంది?



ఎక్కడ పేలినప్పటికీ, జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరుతో అరికట్టండి ఒక్క జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరు మాత్రమే 3 రకాలుగా పనిచేయు ఋజువైన ఔషధీయుక్త ఫార్ములా కలిగియున్నది

- చెమటను పీల్చుకొని, చర్మముల రంధ్రములను మూసివేయుటను అరికడుతుంది
- క్రిముల పెరుగుదలను నిరోధిస్తుంది
- చల్లదనం, హాయిని చేకూర్చి తక్షణ ఉపశమనము చేకూరుస్తుంది



స్నానము తదుపరి మరియు నిద్రపోవుటకు ముందు జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరు విరళంగా చల్లండి అది ఒక్కటే తల్లులు విశ్వసించే ఔషధీయుక్తమైన పౌడరు, చెమట పేలుడు నుంచి ఉపశమనమును కల్గించేది — తక్షణమే

చందనపు సువాసనలో గూడా దొరుకుతుంది.

ఒక్క జాన్సన్స్* ప్రిక్లీహీట్ పౌడరు మాత్రమే మంటను ఆపుతుంది, దురదనుంచి ఉపశమనం ఇస్తుంది. తక్షణమే.

Johnson & Johnson*




జీవితంలో మంచివి కొన్ని ఉత్తమమైన ఆదరణకు తగుతాయి

మీకు ఉండే మంచి వాటిల్లో మీ తెల్లటి నూలు వస్త్రములు ఒకటి నాశిరకపు బ్లూలను తిరస్కరించండి మీ నూలు వస్త్రములకు తగిన పోషణను ఇయ్యండి. రాబిన్ బ్లూనే వాడండి. మేలైన నాణ్యతకల బ్లూ.

రాబిన్ బ్లూ

తెల్లని నూలు వస్త్రములను లాభకరంగాను, సురక్షితంగాను అదనపు ప్రత్యేక తెలుపు చేస్తుంది.



బ్యాలట్ ఫలితాలు

28 3 75 తేదీ పత్రిక ముఖచిత్రం ఎంతో ఆకర్షణీయంగా ఉన్నది పత్రికను చూసి మేమే ఆశ్చర్య పోయినాము బ్యాలెట్‌లో విజేతలయిన శోభన్, వాణిశ్రీ, చంద్రకళ, చంద్రమోహన్, నవ్వుల రాజా రాజబాబుగార్లకు మా శుభాకాంక్షలు అందజేయగలరని ఆశిస్తున్నాము

పి సుధాకర్, శ్రీదేవి, లక్ష్మి సత్యవతి, బాబి, చిన్నికృష్ణాదేవి (కొవ్వూరు)

* * *

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు సింహస్వప్నమై, వారి గుండెల్లో నిదురించిన

ఉత్తరాలు

స్వాతంత్ర సమర యోధుడు 'అల్లూరి సీతారామ రాజు'' మాతృదేశ దాస్య విముక్తికి, గావించిన వీర విహారానికి బ్రిటిష్ సింహాసనమే కదిలింది అల్లూరి సీతారామరాజు ఉత్తమ చిత్రంగా రావటం వింతయినా, సంతోషంగా యుంది

వి వి ఆర్ శర్మ (విజయనగరం—2)

ధర్మపథం

వివిక్త ప్రదేశపు విశిష్టత ద్వారా మొక్కై వంగనిది మానై వంగునా ? విద్యాభ్యాసం పిల్లలను కట్టుదిట్టాలతో పెంచుతు వస్తుంటే పిల్లలు కూడ విజ్ఞానవంతులై పెరుగుతూ వస్తుంటారు అప్పుడు ఏ ఆటంకాలు లేకుండా పెద్దవాడై తన భవిష్యత్తును గురించి ఆలోచించి పూలబాటనునిర్మించుకొంటాడు విద్యాభ్యాసం, నిశ్చలమైన ధ్యానమును చక్కని ఉదహరణతోబులుసు వెంకటరమణయ్య చక్కగా వ్రాశారు

విస్ ప్రకాష్, టి బాల్‌చందర్, జి కిషన్, రాధాకిషన్, మనోజకుమార్, (ధర్మపురి)

కథలు

కడిగిన ముత్యంలా ప్రకాశిస్తూన్న జీనత్ అమన్ ముఖంతో రాజిల్లిన పత్రిక చాల బాగుంది ''ఇంద్ర ధనుస్సు''లో ''వంశీ'', విధవరాలైన ''కుసుమ''ను చేసుకుంటానని చెప్తాడు ఇక్కడ రచయిత్రి శ్యామలగారు విధవా వివాహాలను ప్రోత్సహిస్తున్నట్లు కనపడుతుంది ఇది చాలా అభ్యుదయమైంది ఆమెకు ధన్యవాదాలు

జన్నిల నాగేశ్వరరావు, (హైదరాబాదు 37)

తక్కువ

మీరు ఈ మధ్య ఉత్తరాలు చాల తక్కువగా ప్రచురించుచున్నారు (14 3 75)వ తేది నాటి పత్రికలో ప్రచురించిన తరాలు—అంతరాలు కథ, ఈనాటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చక్కని గుణపాఠము సీరియల్స్ రెండు ఒక దానితో మరియొకటి పోటీపడుచున్నవి. తేనె పలుకులాంటి సినిమా విశేషాలు పత్రికకే హైలైట్

లీలా, కాంత (చిత్తూరు)

కాదిది ఉగాది

మానవుడి
నెత్తిమీద
దొంతరలుగా
పేరుకు పోతున్న
ఈ కష్టాల
కొండల్ని
ఉదాసీనంగా
చూస్తూ
దాటి పోయే
ఉగాది
'యుగాది' కాదు—
క్షణకాలం ఆగి
నిరుత్సాహంతో
కుంచించుకుపోతున్న
మనిషిని వెన్ను తట్టి
సమస్యలకూ
సవాళ్ళకూ
అభిముఖంగా
నిలబెట్ట గలిగిన్నాడే
మనకు 'ఉగాది' —

—అవనిగడ్డ సూర్యప్రకాష్

రాక్షస ఉగాది

మొన్నటి 'ప్రమాదీ చలో'
ఏమాత్రం ప్రమోదం లేదు.
నిన్నటి 'ఆనంద'తో
ఆనందానికి అసలే కరువు'
ఇహ! తెల్లవారితే వచ్చే హో 'రాక్షసి'
నువ్వు కూడా ఏ మాత్రం
రాక్షసత్వాన్ని తీసుకురాకు
మా బతుకులు మరీ అధ్వాన్నం చేయకు
థాంకింగ్ యూ

ఎం ఎస్ ఆర్ కె ప్రసాద్ (విజయవాడ)



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 1972)
శుక్రవారం : 25-4-'75
రాక్షసనామ సం. చైత్రమాస శు. పూర్ణిమ
సంపుటము : 68 సంచిక : 32

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా – రు. 33–80 పై
ఆరుమాసాల చందా – రు 16–90 పై
విడిప్రతి వెల 60 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003.

విషయానుక్రమణిక


అట్టమీద బొమ్మ :
'అందరూ మంచివారే' లో నటి మంజుల


కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :

—— లోకంపోకడ ✻ ఓ పెన్ ——





సినిమా తీస్తాన్ జాగ్రత్త!

యస్.యస్.లాల్

ఈ ప్రపంచంలో 'లకీ ఫెలోస్' చాలా కొద్ది సంఖ్యలో వుంటారు. వాళ్ళకి కోరికలుండవు అవి పుట్టగానే యిట్టే నెరవేరి పోతుంటాయి.

సోమసుందర్రావు సినిమా తియ్యాలనుకున్నాడు అది అనుకున్న అయిదారు రోజులకి వాళ్ల నాన్న పోయాడు. తరవాత బెంగతో వాళ్లమ్మ కూడా పోయింది. ఇద్దరి కర్మకాండ బ్రహ్మాండంగా జరిపించేశాడు. దినవారాల కొచ్చిన చుట్టాలంతా పిల్లనిస్తాం చేసుకోమన్నారు; అతనికి కాదు — మూల మూలుగుతున్న ఆస్తికి. అందర్నీ చేసుకుంటానన్నాడు. తరవాత ఉత్తరాలొచ్చాయి. సమాధానం రాయలేదు. అతనికి తెలుసు; తనకోసం వయసొచ్చిన కన్యలు (సినిమాల్లో) చాలామంది వెయిట్ చేస్తున్నారు. వాళ్లకి అన్యాయం చెయ్యదలుచుకోలేదు.

వెంటనే ఆస్తి ఏమూల ఎంతెంత వుందో కాగితంమీద రాసి టేబుల్ మీద పెట్టమన్నాడు గుమాస్తాతో. వెళ్లి ఒకసారి చూసుకొచ్చాడు కూడాను. గోడలు పగుళ్లిచ్చి, శిధిలావస్థలో వున్న ఇళ్లు నాలుగయిదు కనిపించాయి అమ్మేసి రెండు లక్షలు ట్రంకు పెట్టిలో పెట్టుకొని మద్రాసులో మకాం వేశాడు, పెద్ద హోటల్ చూసుకొని.

స్టూడియోల ప్రదక్షిణం

రెండు మూడు రోజులు స్టూడియోలన్నీ తిరిగి చూశాడు అప్పుడే బయట ప్రపంచాన్ని చూస్తున్న బాల బుద్ధుడిలా. పట్టపగలే కళ్లు కనిపించని గుడ్డివాళ్లను చూసి జాలి పడ్డాడు. వొంటినిండా గుడ్డలేక అల్లాడిపోయే కన్యాస్త్రీలను చూసి నిట్టూర్చాడు. భోజనం మానేసి కుళ్లను మాత్రమే తినే బీవచ్చవాళ్ని చూసి నీరయిపోయాడు. మసి బొగ్గులాంటి నల్లడబ్బుతో ఆకలి తీరక అలమటించే కొందరు గొప్పవాళ్ల హాహాకారాలు విని తల్లడిల్లి పోయాడు. వీళ్ళ ఆకలికి పాపి కొండలు, పడమటి కనుమలు మరమరాలు, హిమగిరులు ఐస్ క్రీం, అగ్నిపర్వతాలు ఆమ్లెట్లు. సప్త సముద్రాలు బాదం ఖీర్ అనుకున్నాడు. వెంటనే జ్ఞానోదయం చేసుకున్నాడు. సినిమాతీసి రెండులక్షలు వీళ్ళకి తగలేసే కన్నా తల్లితండ్రుల పేరిట అన్నదానాలు చెయ్యడం పుణ్యప్రదం అని నిర్ణయించుకున్నాడు.

కొత్త విషయాసక్తి

ఇంతలో అతనికొక సెకెండ్‌థాట్ వచ్చింది. ఇక్కడ కొంతమంది గొప్పవాళ్ళదగ్గర పనిచేసి కొత్త విషయాలు నేర్చుకుందామనుకున్నాడు. సుందర్రావు 'లకీఫెలో' కాబట్టి అతని కోరిక వెంటనే నెరవేరింది. వాళ్ళనాన్నగారి స్నేహితుడు ఒకానొక రెడ్డిగారి రికమండేషన్ లెటరుతో ఒక గొప్ప దర్శకుడి దగ్గర అసిస్టెంట్‌గా చేరిపోయాడు.

ఆయనంటే అతనికి చాలా అభిమానం. అతనికి సీనియర్స్ మరోయిద్దరు అసిస్టెంట్స్ వున్నారు ఆయనదగ్గర. రోజూ షూటింగ్... కొత్త వాతావరణం...అన్నీ కొత్త పరిచయాలు అంతా బాగుందనుకున్నాడు సుందర్రావు.

ఒకరోజు సెట్లో చాలాసేపటివరకూ ఒక ఆర్టిస్టుగారు రాలేదు. ఆయన తప్ప మిగిలిన వాళ్లంతా వచ్చారు.

"ఎందుకు రాలేదండీ" అనడిగాడు సుందర్రావు.

"ఆర్టిస్టుగారు పన్నెండింటికి గాని నిద్రనించి లేవరు." సమాధానం చెప్పాడు సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్రావు.

"అటువంటప్పుడు మనం ఎందుకు ఉదయాన్నే కాకులరుస్తున్నప్పుడు రావటం?"

"అటువంటి ప్రశ్నలడక్కూడదు ఇది మన తలరాత" మందలించాడు.

సుందర్రావు కాసేపు అటూ యిటూ తిరిగి కునికిపాట్లు పడుతున్న దర్శకుడి దగ్గరికెళ్లాడు, కొన్ని ప్రశ్నలడగాలనే వాంఛతో.

'అభిమాన రచయిత'

"సార్ మీ అభిమాన రచయిత ఎవరండి ?" సవినయంగా అడిగాడు.

అదిరిపడ్డాడు దర్శకుడు. సమీప కాలంలో నరులెవ్వరూ యిటువంటి ప్రశ్న అడగలేదు. చివరికి "షేక్స్‌పియర్" అని తేల్చేశాడు

"ఆయన కామెడీస్ అంటే యిష్టమా, లేక ట్రాజెడీసా ?" మరోప్రశ్న.

"ఎప్పుడో కాలేజీలో చదివాను. తరువాత ఎక్కడా తగల్లేదు. అందులో నేను జువాలజీ స్టూడెంటుని."

జీవరాసుల్లో మనుషులగురించి మాత్రమే తెలీదన్నట్లుంది.

"షా గురించి మీ అభిప్రాయం ?"

"ఓహో ఆయన మన మద్రాసు చాలా సార్లు వచ్చారు. రెండు మూడు సార్లు మన ఇంటికి వచ్చారు. ఆంధ్రామీల్స్ బాగా లైక్ చేశారు. ఆయన సినిమాకు చేసిన సేవ అంతా యింతా కాదు..."

"మాస్టారూ..." గడ్డకట్టుకుపోయాడు సుందర్రావు. తను అడుగుతున్నది చందూ

లాల్ షా గురించికాదని ఎలా చెప్పాలో అర్థం కాలేదు. షాక్‌నుంచే కాస్త తేరుకొని ''సాకీ కథలేమయినా చదివారా సార్?'' అనడిగాడు.

''ఉమార్‌ఖయాం సాకీ బాలే ఫస్టు నేనేవోయ్ తెలుగులో తీసింది.'' సగర్వంగా వుంది ఆయన సమాధానం.

ఇంతలో ఒక లేడీ ఆర్టిస్ట్ రాగానే టాపిక్ మారిపోయింది.

రెండురోజులు మళ్ళీ షూటింగ్ జరిగింది దాంతో సెట్ పూర్తయింది ఈ లోగాఅతని బుర్రలో కొన్ని కొత్త ప్రశ్నలుదయించాయి సినిమాగురించి. తెలుసుకోవాలని డైరెక్టర్ గారి ఇంటికెళ్ళాడు. శ్రీమతి డైరెక్టర్ కూర గాయలు తెచ్చిపెట్టమంది కాస్త బాధపడినా తప్పు లేదనుకున్నాడు.

ఆ రోజు ఆదివారం. 'ఉపహార్' అనే కొత్త హిందీపిక్చర్ వచ్చింది. ''తెలుగులో తీద్దాం పని కొస్తే చూద్దాం పద'' అన్నారు డెరెక్టర్‌గారు.

అంతా వెళ్లారు. సీనియర్ అసిస్టెంట్లు ఇద్దరు, కెమేరామన్‌గారు కూడా వచ్చారు.

వాల్‌పోస్టర్ మీద జయబాధురీ బొమ్మ చూసి అందరూ ఆగారు.

''మాస్టారూ పక్కన ఆ గడ్డం ఆయన కొత్త ఆర్టిస్టులా వున్నాడు కదండీ......?'' అన్నాడు కెమేరామన్‌గారు.

''ఎవరో అశోక్ కుమార్‌లా గున్నాడు కదండీ!'' డైరెక్టర్‌గారి స్టేట్‌మెంట్!

కాని అది రవీంద్రనాథ్ ఠాగూరు బొమ్మ అని, ఆ చిత్రం కాబూలీ కథ ఆయన సాహిత్యం నుంచి తీసుకోబడిందని వాళ్లకు తెలియదు

''టాగోర్‌దండి'' అన్నాడు సుందర్రావు

''కుర్రాయన భలేవాడండి షర్మిలా టాగూరు మొగవాడనుకుంటున్నాడు'' పక పకా నవ్వాడు కెమేరామన్‌గారు

''గీతాంజలి టాగూరండీ బాబు'' రోషంగా అన్నాడు, సుందర్రావు

ఈలోగా కాస్త లేటుగా అర్థమైనట్టుంది డైరెక్టర్‌గారికి ఆయన మొహం కందగడ్డలా ఎర్రబడింది

ఇంకేదో అనబోయాడు సుందర్రావు కాని సీనియర్ అసిస్టెంటు అతన్ని వెనక నుంచి లాగేశాడు

ఆరాత్రి తలనొప్పితో అతని బుర్ర బద్దలయ్యే సూచనలు కనిపించాయి ఉదయం తిన్నగా డైరెక్టర్‌గారి దగ్గరికెళ్లి ''సార్ నేను పని మానేస్తానండీ'' అన్నాడు.

కాసేపు దెబ్బతిన్న లేడిపిల్లలా చూశాడు ''అనుకుంటూ నేనే అందామనుకున్నా నిజంగా నువ్వు యింటిలిజెంట్ ఫెలోవోయ్'' అన్నారు డైరెక్టర్.

బయటికి వస్తుండగా వెంకటేశ్వర్రావు కనిపించాడు విషయం చెప్పాడు సుందర్రావు విని కాసేపు నిట్టూర్చి ''మీతో మాట్లాడాలి రండి'' అన్నాడు సీనియర్ హోదాతో.

గొప్పతనం అంటే?

ఇద్దరూ కాఫీ బార్‌లో కూర్చున్నారు. కాఫీ సిప్ చెయ్యకుండా అన్నాడు వెంకటేశ్వర్రావు ''సుందర్రావ్. నువ్వు గొప్పవాడివే, కాదనడంలేదు కాని ఇక్కడున్న వాళ్లంతా వెధవలనుకోవద్దు. మన డైరెక్టర్‌గారు, నేను ఇంకా చాలామంది చవటలం కాదు. ఒకప్పుడు మాకూ తెలివితేటలుండేవి. మేమూ సాహిత్యం చదివే వాళ్లం. కాని ఇక్కడున్న సమాజం మమ్మల్ని చవటలకింద మార్చేసింది.''

ఒక్క క్షణం గుక్క తిప్పుకున్నాడు వెంకటేశ్వర్రావు. సుందర్రావు నవ్వాపుకోలేక పోయాడు.

''నవ్వకు. ఇక్కడ ఈ యిండస్ట్రీలో ఇది నా సొంత ఐడియా అని చెబితే ఏ ఒక్కడూ ఖాతరు చెయ్యడు. కాపీ ఐడియా కావాలి. అంటే ఏ హిందీ సినిమా నుంచో, ఇంగ్లీషు సినిమా నుంచో కాపీ అని చెప్తే-అది నీ స్వంతం అయినా-వెంటనే తీసుకుంటారు. అదీ తరచుగా యిస్తుండాలి. నువ్వు తెలివిగల వాడివని నీ పక్కవాడు తెలుసుకున్నాడనుకో వెంటనే నీ గుండు గీకి, సున్నం రాసేస్తాడు. కాబట్టి నువ్వు వెధవలా, ఒక జోకర్‌లా నటిస్తే నువ్వు ప్రమాదం లేని మనిషివని చాకకుండా యింత గంజిపోస్తాడు నీ కొక సంగతి చెబుతాను. నేను ఎమ్. ఏ చదువు కున్నాను ఇరవై ఏళ్లనుంచే ''రాట్'' అవుతు న్నాను. ఇప్పటికొక చేతగాని వెధవలా మిగిలి పోయాను.''

''మరి పైకి రావటానికి ఏం చెయ్యాలి మాస్టారూ?''


''అది నాకు తెలుసు. ఆపని చెయ్యడం నావల్లకాదు. నీకూ చెప్పను.''

''చెప్పండి మాస్టారూ.'' ప్రాధేయ పడ్డాడు

''నానోట బూతులు రావుకాని చెబుతాను. నువ్వు యీ సినిమా ప్రపంచంలో గొప్ప వాడివి కావాలంటే నీకు ''అండ'' అయినా వుండాలి, లేదా ''ముండ'' అయినా వుండాలి''


పూర్తిగా అర్థంకాలేదు

''అయినవాళ్లు వుంటే ఏదో ఒకదారి



''నేనురా బాబూ! ధ్రకిగాణ్ణి!''
''సూటులో, మాక్స్ ఫాక్టర్ మేకప్‌లో, శివలాల్ సెంటుతో మనిషి 'మిస్టర్ చెక్స్‌లా' వుంటే గుర్తు పట్టలేకపోయా!''

సినిమా తీస్తాన్ జాగ్రత్త!



'చూడమ్మాయ్! నీ డ్రెస్ చూస్తే నా సెన్సార్‌బోర్డ్ సభ్యత్వం పోయేలాగుంది. కాస్త మారుస్తావూ!''

చూపిస్తారు. లేదా పైన చెప్పిన రెండోది వుంటే దాన్ని వాళ్లకూ ...''

అతని మొహం తెల్లగా పాలిపోయింది. లేచి వెళ్లిపోయాడు.

కాఫీతాగి బైటికొస్తుండగా వెనకనుంచి ''ఒరేయ్ సుందరం'' అనే గొంతు వినిపించింది. రక్కున ఆగిపోయాడు. అంత త్వరగా తన పేరు మద్రాసులో పాప్యులర్ అవుతుందనుకోలేదు.

పాప్యులర్ ఫ్రెండ్స్

ఆ గొంతు ఒక పాప్యులర్ ఫ్రెండ్‌గారిది. వాడు తనకి స్కూల్లో సీనియర్, కాలేజీలో జూనియర్. పేరు చక్రధరరావు. పేరుకు తగినట్టు పరీక్షల్లో చక్రాలే వస్తుండేవి.

''ఏరా ఎప్పుడొచ్చావ్... ఏదన్నా సినిమా తియ్యాలని ప్రయత్నమా?'' రాంబాణం లాంటి ప్రశ్న

సుందర్రావు తబ్బిబ్బయ్యాడు.

''మీ నాన్న పోయాడని విన్నాను''

నాన్నలు పోయినవాళ్లంతా సినిమా తీస్తారేమో అనుకున్నాడు.

''నిజం చెప్పరా సినిమా తీద్దామనే గా మద్రాసు వచ్చింది?''

''లేదురా...పురికే మద్రాసు చూసిపోదామని వచ్చాను నువ్వేం చేస్తున్నావ్?'' అన్నాడు నీరసంగా.

''అయిదారేళ్ళ నుంచి యిక్కడే వున్నా, సినిమా తీస్తూ.''

''ఎంత తగలెట్టావ్?''

సమాధానం చెప్పలేదు. ఇద్దరూ అలా నడుస్తూ చాలా దూరం వచ్చారు. నడకలోనే స్టడీ చేస్తున్నాడు సుందర్రావుని. పార్కు బెంచీ కనిపించగానే కూర్చున్నారు.

''సిగరెట్ యివ్వరా'' అన్నాడు చక్రధరరావు పరధ్యానంగా.

''ఎన్ని సిగరెట్లు కాదురా తగలెట్టింది, డబ్బెంత అంటున్నా?'' సుందర్రావు విసుక్కుంటూ సిగరెట్ యిచ్చాడు.

''లక్ష సంపాయించాన్రా. మొన్నే మా అత్తవారి వూళ్ళో ఇల్లు కొన్నా,'' అగిపెట్టె సుందర్రావు జేబునుంచి తనే తీసుకున్నాడు.

'అన్నీ కోతలే' అనుకున్నాడు సుందర్రావు.

''ఎంతవరకొచ్చిందిరా సినిమా మరి'' అనడిగాడు చక్రిగాడి నోట్లోంచి వస్తున్న చక్రాలు చూస్తూ.

''అయిదారురీళ్లు తీశాను...మూవీకాదు, స్టిల్సు. అది సరేకాని నాకు సరిగ్గా నీలాంటివాడే కావాలి. నీతో చాలా పనుంది పద నీ రూముకి'' అంటూ అతని హోటల్‌కి లాక్కొచ్చేశాడు.

''ఎంత డబ్బుందిరా?''

రెండు లక్షలంటే మింగేస్తాడని ''రెండు వేలేరా బాబూ'' అన్నాడు.

''తీసి చొక్కాజేబులో పెట్టుకో. నే నడిగినప్పుడల్లా వందరూపాయలు యిచ్చేస్తుండాలి. చిల్లరా గిల్లరా తిరిగి తీసుకోరాదు. కిళ్లీ కొన్నాసరే.'' ఆర్డర్ పారేశాడు.

అర్ధమయింది తన డబ్బు కర్పూరంలా వెలిగించేస్తాడన్న మాట. ''నే నేమన్నా బకరాగాణ్ణి అనుకున్నావట్రా''

''బక రాగా'డివి నువ్వు కాదురా. 'బకరా'లన్నీ యిక్కడే వున్నాయి... ఈ మద్రాసులోనే వున్నాయి. లక్ష సంపాయించినవాణ్ణిరా. నిన్నూ లక్షాధికారిని చేస్తా నిమిషాల మీద'' మరో సిగరెట్ అడక్కుండా తీసుకొని వెలిగించి ఆకాశంలోకి చూశాడు.

సుందరావు ముసుగుతన్ని పడుకున్నాడు. చక్రిగాడి కళ్లు ట్రంకుపెట్టె మీద నిలిచాయి

''ముందా ట్రంకుపెట్టె తీసి అవతల పారెయ్యి. యీ హోటల్‌కే అవమానం.''

''పోనీ బాత్‌రూంలో పెడ్తాలే.''

''ఛస్. బాత్‌రూం చిన్నబుచ్చుకుంటుంది.'' దాన్ని బయట పారెయ్యబోయాడు.

సుందర్రావు ప్రాణం లేచిపోయింది. రెండు లక్షలుపెట్టె అది. ''అరేయ్, నువ్వు ముందు బయటికిపోరా. నాకో సినిమా వద్దూ పాడూ వద్దూ.'' అన్నాడు మళ్లీ ముసుగుతన్ని.

''నీ కొద్దురా బాబు, నాకు కావాలి. ఈ సంవత్సరం మరో లక్ష సంపాయించుకోవాలి. నీ పెట్టుబడి నాకవసరంలేదు నాతో వుండు. అంతే! జీవితానుభవం సంపాయించు.''

చక్రిగాడు తుర్రుమని చెక్కేశాడు, సాయంత్రం వస్తానంటూ.

సాయంత్రం అతగాణ్ణి చూసి అదిరిపడి లేచాడు. ''ఎవరు కావాలండీ?''

''నేనురా బాబు చక్రిగాణ్ణి.'' సూటులో, మాక్స్ ఫాక్టర్ మేకప్‌లో, రెవలాన్ సెంటుతో మనిషి 'మిష్టర్ చెక్స్'లా వున్నాడు.

''నేను నీకు ద్రోహం చెయ్యనురా. నన్నొక వారం రోజులు నీతో వుండనీ. అన్నీ ప్లాను వేసుకొచ్చా...చెప్పానుగా నయాపైసా పెట్టుబడి వద్దు. జేబులో మాత్రం రెండు వేలు పెట్టుకో...అంతే...!''

అతనుడబ్బుతీసి జేబులో పెట్టేలోగా నాలుగయిదు ఫోన్లు కొట్టేశాడు. ఒకణ్ణి ఇంపాలా తీసుకు రమ్మన్నాడు హిందీలో. మరొకణ్ణి బ్లాక్ డాగ్ విస్కీ పంపించమన్నాడు అరవంలో. తరవాత డిన్నర్ పెద్ద పాష్ హోటల్‌లో ఎరేంజ్ చెయ్యమన్నాడు. డిన్నర్ కాగానే టూ లాక్స్ ఫైనాన్స్ రెడీ అన్నాడు...ఇంకొకణ్ణి తెలుగులో ప్రస్తుతం తీరుబడి లేదు వారంరోజులాగి కలుసుకుంటానన్నాడు. అంతా నిమిషాలమీద జరిగిపోయింది.

మరో పదినిమిషాలకి వల్లకుక్క విస్కీ వచ్చింది.

''తాగరా'' అన్నాడు, చక్రి.

''మా నాన్నగారి ఆత్మ'' నిజంగా అతని హృదయంనుంచే వచ్చింది ఆ మాట.

''మాట్లాడుతున్నప్పుడు నోట్లోంచి విస్కీ కంపు కొట్టకపోతే ఇక్కడ ఈ ఇండస్ట్రీలో వాల్యూ లేదురా; కానీ...'' అన్నాడు. అది మొదటి పాఠం లాగుంది.

(ఇంకా వుంది)



చేతిలో వేసిన చేయి కలకాలం
విడిపోకుండా నిలిపే పరిమళం
SPELL Forever PERFUME
ఫరెవ్వర్ పెర్ఫ్యూమ్
ఎంతో కాలం నిలిచే పరిమళాలకు
ఇప్పుడు సులభంగా దొరుకుతోంది
రాబోయే ఉత్తేజకరమైన సన్నివేశాలను గుర్తుచేసే పరిమళం. ఆ పరిమళంలో కలలు నిజమైన అనుభూతి. ఇంద్రజాలమనిపించే పరిమళం.
మనసు మైమరిపించే పరిమళానికి మరో పేరు ఫరెవ్వర్ పెర్ఫ్యూమ్
ఫరెవ్వర్ పెర్ఫ్యూమ్ కేవలం పెర్ఫ్యూమ్‌కు పేరు మాత్రమే కాదు మీకు ఇది నిజంగా అపూర్వమైన అనుభవాన్ని ఇస్తుంది ఇది మీలాగే ఎంతో సహజమైన ఆ జాదనాలు అందిస్తుంది.
ఫరెవ్వర్ పెర్ఫ్యూమ్ పరిమళ ద్రవ్యాలను తయారు చేయడంలో పేరెన్నికగన్న పారిస్ దేశపు విజ్ఞానంతో రూపొందించబడినది
మిమ్మల్ని ఎల్లప్పుడూ మనోహరంగా రంజింపచేసేందుకే!

వర్ధిల్లాలి వర్ధిల్లాలి!

గుడిసేవ సుందరరామయ్య

శరీరానికి వెచ్చని స్పర్శ తగిలేసరికి ఉలిక్కి పడి కళ్లు తెరిచింది సీతాలు వీపుమీదున్న చంటోడి చేతిని మెల్లగా తొలగించుకొని లేచి కూర్చుంది ఓరగా వేసున్న తడికెను లాగి రోడ్డుమీదికి చూసింది అప్పటికే వాకిట్లోకి నీడ వచ్చేసింది ఓ లబ్బో! 'ఆలెస్సమయి పోయింది!' అనుకొంటూ లేచి నిలబడింది అంతలోనే ఏదో గుర్తుకు వచ్చినట్లుయి నిద్ర పోతున్న చంటోడి వొంటిమీద చేయివేసి చూసింది ఒళ్లు కాలిపోతూంది 'పాడు జొరం! మూణ్ణాళ్ల నుండి తగ్గనేలేదు దీనికి తోడు ఊ యెధవ యీగలొకటి అనుకొంటూ చీరకొంగుతో చంటోడి ఒంటి మీద వాలుతున్న ఈగలను తోలింది కాస్సేపు చంటోడు పండుకొన్న చింకిచాపను మెల్లగా ఓ ప్రక్కకులాగి, దండెమ్మీద వ్రేలాడుతున్న చిరుగుల బనీన్ను చంటోడి వొంటిమీద కప్పింది

తడికె తలుపు తోసుకొని రోడ్డు మీదికివచ్చి 'అమ్మలూ! అమ్మలూ!' అని కూతుర్ని కేకేసింది రోడ్డుకు అవతలి ప్రక్కనవున్న కొళాయి దగ్గర కుండ పుచ్చుకొని నిల్చున్న కూతురు తల్లి ఎలుపు వినగానె



కుండను అక్కడే వదిలేసి గుడిసె దగ్గరకు వచ్చింది

"పెద్దోడు ఏడకు పోయేడే?"

"నాకేమి సెప్పలేదమ్మా! ఎవరో మా రాజు ఫాకటేరులో వుద్దోగం యిప్పిత్తానన్నా రని పొద్దున్న నీతో సెప్పాడుగా! ఒకేళ అరి దగ్గరకెళ్లాడేమో!" అంది కూతురు

"యెదవ సన్నాసి! నాకు సెప్పనేలేదే! ఎందేళదాకా అగితే ఆడి బాబుకూడా ఆడితో పాటు యెల్లి ఆ మా రాజుని వుద్దోగం అడిగోళ్లుగా! ఆ పెద్దోడికసలు తలకాయ లేదే!" అంటూ విసుక్కొంది సీతాలు

"ఆడు సేసిందాంట్లో తప్పేంలేదు అయ్య వొచ్చాక యెళ్లాలంటే అర్ధరేతిరి దాటుతాది ఈలోగా ఆ మా రాజు వుద్దోగం ఎవరికో యిచ్చేత్తాడు" అంటూ తల్లికి బోధచేసింది కూతురు

"సర్లే! ఆడిసంగతి తర్వాత సూద్దాం! ఈ సంటోడికి జొరం బాగా యెక్కువయిన ట్టున్నాది! ఆసారి గారి మందులేసి పని సేసినట్టు లేదు ఎట్టాగయినా సరే మసక పడ్డాక పెద్ద డాకటేరు దగ్గరికి తీసికెళ్లాలి! నేను పెందలకాడే సాకిరీ సేసుకొని వచ్చేత్తా కాని నువ్వు యీణ్ణి సూత్తుండు! అన్నట్టు సిన్నోడు, సిట్టి ఏడకు పోయారు?"

"ఎవరో పెద్దింటి మారాజు సచ్చిపోయి నాడని పైసలు యిసురుతున్నారంట! యీల్లిద్దరూ ఆ వూరేగింపు వెపేలగె త్తారు!" అంది కూతురు భయం భయంగా

"ఛీ! ఛీ! పాడుపిల్లలు! యీళ్లకు యెన్ని తడవులు సెప్పినా బుద్ధిరాదు ఎచ్చినోడి పైసలుకోసం కక్కుర్తి ఎదొవ్వంటేయిఁరు! ఆళ్లసలు నువ్వెందుకు యెళ్లనిచ్చావే?" అని పెద్దకూతుర్ని కేకలేసింది సీతాలు,

"బాజాలుమోత యినగానే లగెత్తారు, నేనేమో అక్కడ కొళాయికాడ కూకున్నా! నీళ్లు వొచ్చినట్టున్నాయి అడ సానామంది జనం వున్నారు నేయిబేగే యెళ్లకపోతే నీళ్లు దొరకవు!" అనేసి వెళ్లబోయింది అమ్మలు

"నాక్కూడా సానా పొద్దెక్కిపోయినాది! ఆ నీళ్లపని కాగానే సంటోడి దగ్గరే కూకో!" అనేసి సీతాలు లోపలికి వచ్చింది

తను కట్టుకున్న చీరవైపు ఒకసారిచూసు కొంది చీరనిండా రంగు రంగుల అతుకులు కన్పించాయి ఆ రోజు ఎందుకో ఆ చీరను కట్టుకు వెళ్లాలన్పించలేదు సీతాలుకు దండె మ్మీదికి దృష్టిమరల్చింది ప్రొద్దున్న ఎడిచిన చీర కన్పించింది చీరబాగా మురికిపట్టివుంది ఆ చీరను అందుకొని చేత్తో దులిపి చూసింది దరిద్రుని అంటిపెట్టుకొన్న దురదృష్టంలా ఆదుమ్ము ఏమాత్రం చీరను వదల్లేదు ఎంత సరిపెట్టుకొన్నా చీర నల్లగానే వున్నదన్న విషయాన్ని కాదనలేకపోయింది సీతాలు మనస్సు తలుపును మూసి కట్టుకొన్న చీరను విడిచి, మాసిన చీరనే రెండో వైపు కట్టు కొంది విరిగిపోయిన అద్దంముక్కలో ముఖం చూసుకొంటూ చేత్తోనే జుత్తును సవరించు కొని, ముడివేసుకొంది కుండలో వున్న నీళ్లను ఓ గ్లాసుడు గొంతులో పోసుకొంది, తడికె

తలుపును ఓరగా వేసి రోడ్డు మీదికివచ్చింది.

సూర్యుని ధాటి తగ్గినా యింకా వాతావరణంలో చల్లదనం రాలేదు. తారు రోడ్డు యింకా అట్లపెనంలా కాలుతూనే వుంది.

'ఈ రోడ్డుకేంపోయే కాలమొచ్చింది? సూరీడు సల్లబడినా యిదింకా కాళ్లను కాలుస్తూంది'అని విసుక్కొంటూ బాధగా అడుగులువేస్తూందసీతాలు 'గోరుచుట్టుమీద రోకటిపోటు' అన్నట్టుగా కిరాణాకొట్టు అరుగు మీదషావుకారు శేషావతారం కన్పించాడు ఆమెకు అతన్ని చూడగానే సీతాలుకు అరికాళ్ల మంట నెత్తికెక్కింది. గుండె గుభేలుమంది. తన వైపే చూస్తున్న శేషావతారాన్ని చూడగానే చీర కొంగును సరిచేసుకొని తల వంచుకొని ముందుకు వెళ్లిపోవటానికి ప్రయత్నించింది రోడ్డుమీద కాళ్ళు కాలటంచేత కల్గిన బాధ కంటె శేషావతారం కళ్లు తన శరీరాన్ని చూస్తూండటంచేత కలిగిన బాధే ఎక్కువైంది సీతాలుకు అతన్ని తప్పించుకొని పక్కకు వెళ్లాలనుకొంది కాని ఆమె ప్రయత్నం ఫలించలేదు

"సీతాలూ!" అని బొంగురు గొంతుకతో అరిచాడు షావుకారు సైరన్ కూతలా విన్పించిన ఆ అరుపుకు యింటి దగ్గర అలస్యంగా బయల్దేరిన కూలీలా వెదిరిపోయింది సీతాలు.

ఠక్కున ఆగిపోయింది.

"ఏమిటే! మొఖం తప్పించుకొని తిరుగుతున్నావ్! నా బాకీ సంగతి ఏం చేశావ్? నీ మొగుణ్ణి అడిగితే నిన్నడగమంటాడు నువ్వేమో మొఖం దాటేసి పోటానికి చూస్తున్నావ్! ఇట్టాగయితే మేం వ్యాపారం చేసుకోటం ఎట్లాగే అమ్మీ!" అన్నాడు షావుకారు తుపుక్కున నేలమీదికి వూస్తూ.

"రేపు జీతాలు రాగ్గానే యిచ్చేత్తానండి!" అంది సీతాలు తల వంచుకొనే

"జీతాలా?" అంటూ గారపళ్లు బయట పడేలా వికృతంగా నవ్వాడు షావుకారు

సీతాలుకు అసహ్యం కల్గింది అతని వైఖరి

"పెద్ద ఆఫీసరులా మాట్లాడుతున్నావే? కూలిపనిచేస్తూ కూడా జీతాలు రావాలి—అప్పు తీరుస్తాను అంటున్నావ్! బలే గడుగ్గాయివే!" అంటూ మళ్లీ నవ్వాడు.

"నా బాకీ తప్పకుండా తీర్చుకొంటాను. నాకు ఆలెస్యం యిపోతున్నాది" అంటూ గబగబ అడుగులు వేసింది సీతాలు

వర్ధిల్లాలి వర్ధిల్లాలి!

"ఇట్టాగయితే లాభంలేదు! ఇకన్నుంచి అరిచి చచ్చినా సరుకులు కట్టను, జాగ్రత్త!" అంటూ చుట్టను నోట్లో పెట్టుకొన్నాడు శేషావతారం.

ఆ మాటల్ని సీతాలు విన్పించుకోలేదు. ఆమె మనస్సంతా అంతకుముందు షావుకారుతో తనకు జరిగిన సంభాషణను గురించే ఆలోచిస్తూంది

'జీతాలు రాగానే బాకీ యిత్తానంటే ఆడలా నవ్వుతాడెందుకు?' అని మనస్సులోనే ప్రశ్నించుకొంది కూలిపనిచేసినా, గుమాస్తాపనిసేసినా

ముడుచుకున్న పుడమి

కన్నులేని లేగవోలె,
కదలి ఆడుచున్నది,
ఘన్నుతిన్న పాము వోలె
పుడమి ముడుచుకున్నది!
తాటితోపు నీడలలో
మంగాలుగులే వినిపించెను,
ఏటిలోని యిసుక పొరలు
వేడిమినే కలిగించెను!
తలలూచే రసాలముల
చిరుపూవులు ఇవాలెను,
కళ్లనైనా కరగిపోని
కన్నీరుల సుడిరేగెను!
కోరలతో గురివిందలు
గులాబీని కరచినవి,
వెన్నెలలను పీల్చుకున్న
వెర్రి తమసు లరచినవి!
ఏనాటికి జలనిధిలో
సుధారసము లుదయించును?
ఏనాటికి ఎదయెదలో
వసంతాలు చిగురించును?

— ఆకొండి వెంకటరత్నం.

తను మాత్రం జీతాన్ని సంపాదించుకోటం లేదా? జీతమంటే ఆడికెందుకంత ఎగతాళి? సదువు కొన్నోళ్లంతా ఆఫీసుల్లోకెళ్లి పంకాల కింద మంచి మంచి కుర్చీల్లో కూకుని పని చేసుకొంటారు తనేమో ఎండనక, వాననక రెక్కలు ముక్కలయ్యేటట్లు సాకిరీసేసి సంపాయించుకొంటూంది జీతాన్ని. అయ్యగారికి ఆపీసోళ్లు జీతం యెలాగిత్తున్నారో తనకూడా అయ్యగారలా జీతం యిత్తున్నారు. మరి ఆ షావుకారు జీతమంటే కోతిలానవ్వుతాడేంటి? పిచ్చినాయాల! అప్పు సేయటం మూలంగానే అడికి మరీ అలుసయిపోయాం!

'అసలు దీనికంతటికీ కారణం తనను మనువాడినోడు. బీడీలకి, సిల్లరఖర్చులకు షావుకారు దగ్గర అప్పుచేసిబాకీ పెంచేశాడు దానికితోడు వడ్డీకూడా వసూలు సేత్తాడు షావుకారు తనెంతగుట్టుగా సంసారాన్ని లాక్కొత్తున్నా ఏదో ఓ బాధ వత్తూనే వుంది

తన మొగుడు అయిసు ఫాక్టరీలో పని సేత్తున్నాడన్నమాటే కాని ఆడి సంపాదనలో నయాపైసా కూడా తన సేతికివ్వడు ఎప్పుడైనా బుద్ధి పుడితే కూర, నార తెచ్చుకొంటాడు రోజు రోజుకూధరలు పెరిగిపోతుంటే ఆడికి సీమకుట్టినట్టు కూడాలేదు ఇక తనదేమో ఎదుగూ బొదుగూ లేని సంపాదనైపోయింది. యిస్తరాకులు కుడితే రోజుకు ఓ రూపాయి డబ్బులుకంటె ఎక్కువ మిగలటం లేదు అయ్యగారింట్లోపని సేత్తున్నందుకు వచ్చేడబ్బు ఎటూ సాలటం లేదు. అయ్యగారింట్లో ఆరేళ్లనుంచీ తనుసాకిరీసేత్తూంది. పిల్లలు యిద్దరే అయినా ఆరింట్లో సాకిరీ ఎక్కువే! ఇల్లు వూడవటం కాణ్ణుంచీ, వంట సేయటంవరకు అన్నిపనులూ తనే సేయాలి! జీతం పెంచమని అమ్మగార్ని అడిగితే ఆలో సిద్దాంలే అంటుంది ఏదో బొక్కు సదువుకొంటూ. ఇక అయ్యగారితో మాట్లాడాలంటే తనకు సచ్చేంత భయం! ఆదేదో పెద్ద ఆఫీసులో పని సేత్తున్నారంట! జీతంకూడా ఏడొందలు పైగా వొత్తుందంట! మరి తనలాంటోళ్లకివ్వాలంటే యెనకాడతారెందుకు? ఏం మనుషులో? ఏమిటో? ఏమైనాసరే జీతం పెంచమని యియ్యాల అయ్యగార్ని అడగాల్సిందే! శనివారం మద్దాన్నం యింటికాడే వుంటారుకూడా! ఆరిచ్చే జీతంతో యిక ముందు తామంతా బతకటం సానా కట్టం! ఇవి యెనకటి రోజులు కాదు! పిల్లలు పెద్దోళ్లవుతున్న కొద్దీ ఖర్చులు కూడా పెరుగుతుండాయి, దానికితోడు ఎప్పుడూ ఎవరో ఒకళ్లకు రోగమే! అబ్బ! ఈ లోకంలో కూలిపని సేసి బతకటమే కష్టం! ఏ మహారాజుల యింట్లోనో పుట్టినోళ్లకే రోజులు!

లారీహారన్ 'బాయ్' మనగానే సీతాలు ఆలోచనలకు అంతరాయం కల్గింది.

'ఆలోచనలతోనే అయ్యగారింటికొచ్చేశాను' అనుకొంటూ గేటు తీసుకొని లోపలికి వెళ్లింది సీతాలు. అయ్యగారు వరండాలో కూర్చుని ఏదో రాసుకొంటున్నాడు, సీతాలు

వరండా ప్రక్కనుంచి వెళ్ళి వంటగది చేరు కొంది. గది తలుపులు తెరిచే వున్నాయి. సీతాలుకు ఆశ్చర్యం అనుమానం కల్గాయి. సాధారణంగా సీతాలు వెళ్ళేవరకు వంటగది తలుపులు మూసేవుండేవి. సీతాలు తలుపు తట్టితే కాని అమ్మగారు వచ్చి తలుపు తీసేది కాదు. అలాంటిది ఆ రోజు తను వెళ్ళేసరికే వంటగది తలుపులు తీసివుండటం ఆమెకు ఆశ్చర్యాన్ని కల్గించింది. ఒక రకంగా భయం కూడా కల్గింది. తను రావటం బాగా ఆలస్య మైనదేమో అనుకొంది మనసులో.

వంటగదిలోకి అడుగు పెడుతున్న సీతాలుకు పాలగిన్నెను తెస్తున్న అమ్మగారు ఎదురు పడింది

"ఏమే, సీతాలూ! యింత లేటుగా వచ్చావేమిటి?" వాచీ చూసుకొంటూ అడి గింది అమ్మగారు.

"మా సంటోడికి జొరం తగ్గలేదమ్మ గారూ! అందుకనే ఓ అడుగు ఆలెస్సమయి పోనాది?" అంది సీతాలు భయం భయంగా.

"మాకు అర్జంటు పనులున్నప్పుడే నువ్వు లేటుగా వస్తావు. ఊ.. సర్లే... త్వరగా యిల్లు వూడ్చి, స్టవ్ అంటించు! టీ పెట్టాలి! అయ్యగారి కివ్వాళ ఏదో పనుందట! బయటకు వెళ్తానన్నారు??" అంటూ పాలగిన్నెను సీతాలుకుఅందించిందిఅమ్మగారు.

సీతాలు పాలగిన్నెను అందుకొని టేబుల్ మీద పెట్టింది. అమ్మగారు ప్రక్కగదిలోకి వెళ్ళి డబుల్‌కాట్‌మీద వాలిపోయి సగం చదివిన నవలను చేత పుచ్చుకొంది. మరో పావుగంటకల్లా యిల్లు వూడ్చటం, అంట్లు కడగటం, బిందెల్లో నీళ్ళు పట్టడం లాంటి చిల్లర పనులన్నీ ముగించుకొని అమ్మ గారి గదిలోకి వెళ్ళింది సీతాలు.

నవలలో పూర్తిగా మునిగిపోయిన అమ్మ గారు సీతాలు రాకనే గమనించలేదు. రెండు మూడు క్షణాలపాటు తటపటాయించి సీతాలే "అమ్మగారూ!" అని పిల్చింది.

"ఏమిటే?" అని అడిగింది తలెత్తి చూడ కుండనే.

"టీ తయారయింది. అయ్యగారికి, తమరికి తెమ్మంటారా?" అనిఅడిగిందిసీతాలు.

"ముందు అయ్యగారికిచ్చిరా! నే నివ్వాళ టీ త్రాగను. బోర్న్‌వీటా కాస్త కలిపి పట్టా!" అంది అమ్మగారు యూ ఫోమ్ బెడ్ మీద ఒత్తిగిలి పండుకొంటూ.

ఏదోయాంత్రికంగా మాట్లాడుతున్నదన్న మాటేకాని అమ్మగారి ధ్యాసంతా నవల మీదే వుందన్న విషయాన్ని సీతాలు గ్రహించింది. అదే సరైన అదననుకొని "అమ్మగారూ!" అని మళ్ళీ పిల్చింది.

"ఊఁ..."

"అయ్యగార్ని నాజీతం విషయం అడగాలని వుంది. మరి అడగమంటారా?"

"ఊఁ" అంది అమ్మగారు పరధ్యానంగా.

ఆనందం కల్గింది సీతాలుకు. 'పూజారి వరం యిచ్చినట్టే. యిక దేవుడే వరం యివ్వాలి' అనుకొంటూ వంటగదిలోకివెళ్ళింది సీతాలు.

టీ కప్పు తీసికెళ్ళి అయ్యగారి ముందున్న టీ పాయ్‌మీద వుంచింది సీతాలు. అంతవరకు ఏకదీక్షతో ఏదో రాసుకొంటున్న అయ్యగారు పొగలు కక్కుతున్న టీని చూడగానే పెన్‌ను ప్రక్కనే పెట్టాడు

"అమ్మగారేం చేస్తున్నారు?" అని అడిగాడు టీ కప్పను అందుకొంటూ.

"ఏదో సదువుకొంటున్నారండీ!" అంది సీతాలు.

"ఓహో" అని టీ త్రాగటం మొదలెట్టారు అయ్యగారు. అక్కడే నిలబడిపోయిన సీతాలు మెల్లగా "అయ్యగారూ!" అనిపిల్చింది.

"ఊఁ..." అన్నారు అయ్యగారు టీని చప్పరిస్తూ.

"సానాకాలంనుంచి అడగాలనుకొంటున్నానండి!' అంది నీళ్ళు నములుతూ.

"ఏమిటి?" అన్నారు అయ్యగారు.

"మా యింట్లో కుటుంబం జరగటం కట్టమై పోతున్నాది! యింటాయన సంపాదన మరీ తక్కువై పోనాది! రోజుకు రెండు పూటలూ తిండి తిని రెండు నెలలైంది అయ్యగారూ!"


"అయితే ఏమంటావ్?" అన్నాడు కాళీ చేసిన కప్పను టీపాయ్‌మీద పెడూతూ.

"మరేంలేదండి! ఈనెల కాణ్నుంచి నాకిచ్చే జీతం కొంచెం పెంచమని యేడు కొంటున్నాను."

"మళ్ళీ జీతం పెంచాలంటావా? ఆ మధ్య యిలాగే అడిగితే పదిహేను రూపా యలు చేశాంకదా! యిప్పుడు మళ్ళీ నీ గొడ వేంటి? అడిగినప్పుడల్లా జీతాలు పెరుగు తాయనుకొన్నావా?" కొంచెం కోపంగా అన్నారు అయ్యగారు.

"నాకు జీతం పెంచి రెండేళ్ళయినాదండి! అప్పట్నుంచి నేను జీతం పెంచమని అడగనే లేదు. తప్పనిసరయి సంసారాన్ని ఈధలేక పోవటంచేత యిప్పుడు అడగాల్సొచ్చింది అయ్యగారూ! ఈ జీతం ఎవరికీ గిట్టుబాటు కాదయ్యా! మీ పక్కింటి లాయరుగారు పంకజానికి పాతిక రూపాయి లిస్తారంట! కావాలంటే కనుక్కోండి!" ధైర్యం తెచ్చు కొని పల్కింది సీతాలు.

"దానికీ నీకు పోలికేముంది? అదెంత చాకిరీ చేస్తుందో నీ కసలు తెలుసా? ఆ లాయర్‌గారికి అరడజను మంది పిల్లలు. వాళ్ల పనిమనిషితో కంపేర్ చేసుకుంటే ఎట్లా?" అంటూ గోల్డ్‌ఫ్లాక్ సిగరెట్‌ను



నోట్లో పెట్టుకొని లైటర్‌తో వెల్గించు కొన్నారు.

"ఏమోనయ్యగారూ! మీ రెలాగైనా మా మీద దయచూపాలి!" అంది సీతాలు.

"ఇప్పుడేం లాభంలేదు.! అసలే తిండి దొరక్క కుటుంబాలు సహితం ఆత్మహత్యలు చేసుకొంటున్న యీ రోజుల్లో వున్న జీతం తీసుకోక యీ గొడవేంటి? మా యింట్లో పని చేయటం యిష్టంలేకపోతే చెప్పు! ఆ పంకజం చెల్లెలు పని చేస్తానన్నదంట! దాన్నే పెట్టుకొంటాం!" అంటూ బెదిరించాడు.

సీతాలుకు కంగారు పుట్టింది. జీతం కోసం చూసుకొంటే వున్న నౌకరీయే పోయేటట్లు వుందన్న విషయాన్ని గ్రహించింది.

వెంటనే "అంతపని మాత్రం సేయకండి బాబూ! ఆ రేళ్లనుంచీ మీ యింటినే నమ్ముకొన్నాను. కష్టాలు అర్థం సేసుకొని జీతం డబ్బులు పెంచుతారనుకొన్నాను. పొన్లెండి అయ్యగారూ! ఎలాగో బాధపడి

వర్ధిల్లాలి వర్ధిల్లాలి!

పని చేసుకొంటాను. నన్ను పన్లోంచి మాత్రం తీసెయ్యకండి" అంది.

అంతలోనే గేటుతీసిన చప్పుడైంది. ఐదారుగురు వ్యక్తులు లోపలికి వస్తున్నారు. వాళ్లను చూడగానే అయ్యగారు లేచి నిలబడి నవ్వుతూ రమ్మని సైగ చేశారు.

ఖాళీ కప్పును పుచ్చుకొని నిలబడివున్న సీతాల్ని వుద్దేశించి "సీతాలూ! ఫ్రండ్స్ వస్తున్నారు. ఆరు కప్పుల టీ చేసి పట్రా!" అన్నాడు.

సీతాలు లోపలికి వెళ్లిపోయింది.

"గుడ్‌మార్నింగ్ మిస్టర్ రావ్!" అంటూ అర్సుగరూ వచ్చి సోఫాల్లో కూర్చున్నారు.

"రిజల్యూషన్ కంప్లీట్ చేశారా?" అని అడిగాడు లాల్చీ వేసుకొన్న వ్యక్తి.

"ఆల్ మోస్ట్ ఆల్ కంప్లీటెడ్"అంటూ తను వ్రాసిన కాగితాలను అందించాడు రావు.

"అయితే యివాళ్టి ప్రోగ్రాం సక్సెస్ అవుతుందంటారా?"

ఓ లావుపాటి వ్యక్తి అనుమానంగా అడిగాడు.

"డెఫినెట్లీ!" అన్నాడు రావు సగర్వంగా.

"అంతా బాగానే వుందికాని ఆ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫీసర్‌తోనే గొడవగా వుందిగురూ! వర్కింగ్ అవర్స్‌లో స్లోగన్స్ కొట్టినందుకు మండిపడుతున్నాడు. సెంట్రల్ ఆఫీసుకు రిపోర్టు చేస్తాడట!'

"ఏడిశాడులే! నిజంగా వాడి కసలు కామన్‌సెన్స్ లేదుగురూ! ఎంప్లాయీస్ మూవ్‌మెంట్‌ను సపోర్టు చేయాలనే జ్ఞానమే లేదు వాడికి. ఆఫీసర్స్ స్ట్రయిక్‌లో ఈ వ్యక్తి ఎంత ఆక్టివ్ పార్ట్ తీసుకొన్నాడో మీకు తెలుసుగా! ఎక్కౌంట్స్ ఆఫీసర్లు స్ట్రయిక్‌కు సుముఖంగా లేకపోయేసరికి వాళ్ల యిళ్లచుట్టూ తిరిగి వాళ్లిద్దరిచేత క్యాజువల్ లీవ్స్ పెట్టించి మొత్తానికి స్ట్రయిక్‌ను సక్సెస్ చేయించాడు. అలాంటిది క్లాసు త్రీమూవ్‌మెంట్‌ను సపోర్టు

చేయటంలేదు!'' అన్నాడు రావు పుద్రేకంగా

"అసలు వాళ్ళు రిపోర్టు యివ్వటమే మంచిదిలే గురూ! మన ఏజిటేషన్ హయ్యర్ లెవెల్స్‌కు వెళ్ళకపోతే మన కోర్కెలు ఎలా తీరుతాయి ?'' అన్నాడు ఓ ఎట్టతిల వ్యక్తి

అంతలో సీతాలు ఒక ట్రేలో టీ కప్పులను తెచ్చి టీపాయ్‌మీద పెట్టి లోపలికి వెళ్ళిపోయింది

మరో పదినిమిషాల్లో టీ కప్పులను, సిగరెట్ పాకెట్‌ను ఖాళీచేసి కార్మిక నాయకులంతా యింటి యజమాని రావుగారితో సహా బయటకు వెళ్ళిపోయారు

సీతాలు పనులన్నీ ముగించుకొనేసరికి దాదాపు సాయంత్రం అరయింది అమ్మగారి దగ్గర సెలవు పుచ్చుకొని రోడ్డుమీదికి వచ్చింది సీతాలు మనస్సంతా వికలమై పోయింది జీతం పెంచుతారని ఎంతో ఆశ పెట్టుకు వచ్చింది కాని నిరాశతో యింటి దారి పట్టాల్సివచ్చింది అంతవరకు వున్న ఆత్మధైర్యం ఆవిరిలో సన్నగిల్ల సాగింది ఆమె కళ్ళ ముందు కేపావతారం బాకీ, చంటోడి జ్వరం, పైసలు తెచ్చుకోటానికి వెళ్ళిన దీనముఖాలు, ఖాళీ కుండలు గిర్రున తిరుగ సాగాయి. తాగుబోతు మొగుణ్ణి యిచ్చినందుకు దేవుణ్ణి తిట్టింది అప్పుక్రింద ఎరుకలిచ్చి అంతులేని వడ్డీని వసూలు చేస్తున్న సాపుకారును తిట్టింది మూడ్రోజుల నుంచి చంటోడికి మంచి మందు యివ్వలేకపోతున్న ఆచారిగార్ని తిట్టింది బతకటానికి వీల్లేకుండా తయారైన ఈ లోకాన్ని తిట్టింది గవర్నమెంటోళ్ళు సంతానాన్ని తగ్గించుకోమని చెప్తున్నా విన్పించుకోకుండా అయిదుగురు పిల్లల్ని కన్నందుకు తనను తనే కసిగా తిట్టుకుంది మనసులో ఎంతమందిని ఎన్నివిధాల తిట్టుకొన్నప్పటికీ ఎప్పుడూ నవల చదువుకొంటూ కూర్చునే తన యజమానురాలుని గాని, జీతం పెంచనన్న యజమానిని గాని తిట్టలేకపోయింది అందుక్కారణం ఆ యింటితో ఆమెకున్న ఆరేళ్ళ అనుబంధం కావచ్చు !

ఆలోచిస్తూ నడుస్తున్న సీతాలు నాల్గు రోడ్ల సెంటర్లో తక్కున ఆగిపోయింది దూరంగా తనవైపే ఏదో వూరేగింపు వస్తున్నట్టు గ్రహించింది, జనమంతా ఎక్కడివారక్కడ ఆగిపోయారు ట్రాఫిక్ పోలీసు హడావుడిగా వున్నాడు, సీతాలు ఓ ప్రక్కగా వెళ్ళి నిలబడింది.

"ఆ వచ్చే వూరేగింపేమిటి బాబూ ? ఎవరైనా మంత్రిగారొస్తున్నారా ?'' అని అడిగింది సీతాలు పక్కనున్న ముసలాయన్ని

"కాదులే! ఆఫీసరో వుద్యోగాలు సేసే వోళ్ళు సమ్మె సేత్తున్నారు! జీతాలు పెంచాలంట అళ్ళకు'' అన్నాడు "అయ్యో! ఆళ్ళందరికీ జీతాలు పెంచాల్సిందేనా ?'' అంటూ ఆశ్చర్యపోయింది సీతాలు

పెద్ద పెద్ద బ్యానర్లను, స్లోగన్స్ వ్రాసిన అట్టలను పుచ్చుకొని నినాదాలు చేసుకొంటూ వూరేగింపుముందుకు వస్తూంది ఆహారం కోసం వెళ్తున్న చీమల బారులా మనుష్యులంతా ఒకరి వెనుక మరొకరు నడుస్తూ అరుస్తున్నారు

'కార్మిక ఐక్యత వర్ధిల్లాలి !'

'బోనసు రేటు పెంచాలి !'

'కార్మికుల కోర్కెలు పరిశీలించాలి !'

'ప్రభుత్వ వైఖరి మారాలి !'

— అంటూ నినాదాలు చేసుకొంటూ వూరేగింపు వస్తూంది వాళ్ళందర్నీ చూసేసరికి సీతాలుకు ఓ రకమైన ఆత్మ ధైర్యం కల్గింది 'జీతాలు చాలక బాధపడేవాళ్ళు సానామంది వున్నారన్న మాట !' అనుకొంది మనస్సులో ఆమె మనస్సు తేలికపడింది. ఉత్సాహంగా రోడ్డుమీదికి వచ్చి వూరేగింపులోని వ్యక్తులవైపు చూసింది ఆమె దృష్టి హఠాత్తుగా ఓ పెద్ద బ్యానర్‌ముందు ఠీవిగా నడుస్తూ రేకు గొట్టంలో 'కార్మిక ఐక్యత వర్ధిల్లాలి' అంటూ అరుస్తున్న వ్యక్తి వైపు మళ్ళింది అతన్ని 'అయ్యగారని' గుర్తు పట్టడానికి సీతాలుకు ఎంతో సేపు పట్టలేదు. అయితే 'కార్మిక ఐక్యత వర్ధిల్లాలి !' అన్న పదానికి అర్థం ఏమిటో ఈనాటి వరకు తెల్సుకోలేక పోయింది పాపం సీతాలు !

ధర్మపథం భర్తను మించిన భార్య

— బులుసు వేంకటరమణయ్య

లౌకిక విషయాలపై అణుమాత్రమూ ఆసక్తి లేని భార్యా భర్తలు ఒక ఊరిలో ఉండేవారు కొన్నాళ్లకు వారికి పూర్తి వైరాగ్యం కలిగింది ఒక చోటిని అంటి పెట్టుకుని వుండడం కూడా వారికి నచ్చలేదు అందువల్ల పుణ్యస్థలాలకు పోతూ, ఆ యా దేవళలను దర్శిస్తూ, ఎక్కడనో ఒకచోట జీవయాత్రను చాలించాలని సంకల్పించి బయలుదేరారు

స్త్రీకి పురుషునికంటే గమనశక్తి కొంత తక్కువగనే ఉంటుంది కదా! భర్త కొంత ముందుగా పోవడమూ, భార్య వెనకబడడమూ తరచుగా జరుగుతూ ఉండేది అంచేత ముందుగా కొంత దూరం నడచివెళ్ళిన భర్త భార్య వచ్చేవరకూ ఆగి, తర్వాత యిద్దరూ కలసివెళ్లడం తటస్థించేది

ఒకసారి భర్త చాలా ముందుకు పోయాడు అక్కడ మట్టిలో అతనికి విలువైన మాణిక్యం ఒకటి కానవచ్చింది దాన్ని చూడగానే అతనికి ఇలా తోచింది 'ఎంత వైరాగ్యమున్నా, స్త్రీలకు నగలపైనీ, ధనంపైనీ, ఇట్టి విలువైన పదార్థాలపైనీ ఆశ పూర్తిగా నశించదు దీన్ని నా భార్య చూస్తే ఆమె మనస్సు చలించిపోవచ్చు అలా జరగకుండా ఉండాలంటే దీనిని చిన్నగుంట చేసి అందులో కప్పివెయ్యడమే మేలైన పని' అని— ఇలా అనుకుని, అతడు చేతితో చిన్న గుంటను చేసి, అందులో ఆ రత్నాన్ని కప్పివేశాడు

అతని భార్య కనుచూపుమేర దూరంలోనే వుండినది తన భర్త నేలపై కూర్చుని ఏదో పని చెయ్యడం ఆమె గమనించింది ఆమె భర్తదగ్గరకు వచ్చి, 'విషయం ఏమిటి?' అని అడిగింది భర్త తాను చేసిన పనిని కప్పిపుచ్చడానికి ఏదో పొందీ, పొసగని సమాధానం చెప్పాడు కాని, అది ఆమెకు తృప్తిని కలిగించలేదు

ఆమె అక్కడి మట్టిని కొంచెం తియ్యగా— ఆ మాణిక్యం కానవచ్చింది తన భర్త దాన్ని కప్పివేశాడనీ, అలా కప్పివెయ్యడానికి కారణాన్నీ ఆమె గ్రహించింది తనకు వ్యామోహం కలుగవచ్చుననే సందేహం అతనికి ఉన్నట్టు తెలుసుకుని "మీరు మట్టికీ, ఈ మాణిక్యానికీ భేదం వున్నట్టు భ్రాంతి పడుతున్నారు. అట్టి భేదం మీకు తోస్తే యిల్లూ వాకిలీ విడిచిపెట్టి వైరాగ్యంతో యిలా రావడమే అనవసరం'' అని అన్నది

ఆయన ఆ మాటను విని సిగ్గుతో తల వంచుకున్నాడు తనకంటె తన భార్యకే ఎక్కువ వైరాగ్యం ఉన్నట్టు ఆ భర్త గ్రహించాడు తలయెత్తి చూసిన ఆయన కనుల నుండి రెండు ఆనందబాష్పాలు రాలడం ఆమె చూసింది

హైదరాబాద్ నోట్ బుక్ —తిరుమల రామచంద్ర

ఆంధ్రపత్రిక హైదరాబాద్ ఎడిషన్

ఆంధ్రపత్రిక హోలీ పండుగవంటి ఆనంద దాయకమైన శుభ సమయంనుంచి హైదరాబాద్ ఎడిషన్ వెలువడడంతో జంటనగరాల పత్రికా చరిత్రలో నూతనయుగం ప్రారంభమయింది ఆంధ్రపత్రిక మొదటినుంచి ధైర్య సాహసాలతో అన్యాయాన్ని ఎదిరిస్తూ, ప్రజాహితానికి పాటుపడుతూ, నాలుగు కోట్ల తెలుగువారి ఆదరాభిమానాలు చూరగొన్న దినపత్రిక, మరొక ఎడిషన్ ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన రాజధాని నుంచి వెలువడడం ప్రజలకు చాల ఆనందం కలిగించింది ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన కేంద్ర, దేశీయాంగ శాఖా మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రారంభోత్సవం జరిపిన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, హైదరాబాద్ ఎడిషన్ తొలి సంచికను అందుకొన్న సమాచార, ఆర్థిక శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, మంత్రులు కోదాటి రాజమల్లు, శ్రీ జి రాజారాం ప్రముఖ ఉరుదూ పత్రిక సంపాదకుడు శ్రీ మందుముల నరసింగరావు ఆంధ్రపత్రిక చేసిన సేవను, కీర్తిశేషులు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు, శ్రీ శివలెంక శంభుప్రసాదుగార్లు ఎంతో సాహసంతో పత్రికను నిర్వహించిన తీరును ప్రశంసించి, వారి వారసులు, ఇప్పటి నిర్వాహకులు అయిన శ్రీ శివలెంక రాధాకృష్ణ, శ్రీ శివలెంక నాగేశ్వరరావు వారి వరవడిలోనే పత్రికను నిర్వహిస్తారని ఆశాభావం ప్రకటించి, పత్రిక విజయానికి శుభాశంసన చేశారు ప్రారంభంలో సంపాదకుడు శ్రీ శివలెంకరాధాకృష్ణ స్వాగతం చెప్పారు ఛీఫ్ రిపోర్టరు శ్రీ పి వి ఆర్ శర్మ వందన సమర్పణతో ఉత్సవం సమాప్తమైంది ఉత్సవానికి జంటనగరాలలోని ప్రముఖులు, శాసన సభ్యులు, మంత్రులు, పత్రికా రచయితలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మొదలయిన ఉన్నతాధికారులు మున్నగువారు రావడం ఆంధ్రపత్రిక పట్ల ప్రజలకుగల ఆదరం మరొక మారు విస్పష్టమయింది

> డాక్టర్ సలహాలకు ప్రశ్నలు పంపే వారు వారి సందేహం లోగడ సంచికలలో తీరిపోయిందేమో ఒకసారి పాతసంచికలు తిరగవేసి చూసి, మరీ తమ ప్రశ్నలు పంపటం మంచిది —సం

శ్రీ కహాళేకర్

ఆంధ్రప్రదేశ్‌లోని మహారాష్ట్రభాషా విశారదులలో అగ్రగణ్యులు శ్రీ బాలచంద్ర శంకర కహాళేకర్ ఆయన మూర్తి చిన్నదైనా సద్యస్ఫూర్తి, గొప్పది ఇతరుల ఆర్ద్రని చూడని మూర్తీభవించిన ఓరగారసం ఆయన సంభాషణ చతురుడు ఏ విషయంలోనైనా, ఒప్పించే వాదపటిమ ఆయ పూర్వపు హైదరాబాద్ ప్రాంతమైన పర్భణిజిల్లా వర్ధాడ్‌లో 1918 లో జన్మించారు చిన్ననాడు విద్యాభ్యాసం ఔరంగాబాద్‌లో జరిగింది ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి ఎ తరగతిలో వుండగా వందేమాతరం ఆందోళన చెలరేగింది చదువు వదలి వెళ్ళారు తర్వాత బి ఎ ఎల్ ఎల్ బి, ఎం ఎ చేశారు ఉస్మానియా విశ్వవిద్యాలయం మొదటి ఎం ఎ జట్టువారిలో ఒకరు ప్రస్తుతం నిజాం కళాశాలలో మరాటీ ఆచార్యులు పర్తుడ్‌లో 1937 లో జరిగిన ప్రథమమహారాష్ట్ర సాహిత్య పరిషత్ సభలలో 1939 లో హైదరాబాద్ నగరములో జరిగిన నిజాం ప్రాంతీయ సాహిత్య సమ్మేళన్‌లోను, 1944 లో జరిగిన నాందేడ్‌లో జరిగిన సాహిత్య పరిషద్‌లోను కార్యవర సభ్యులుగ ప్రముఖపాత్ర వహించారు ప్రస్తుతం ఆంధ్ర మరాటీ సాహిత్య పరిషత్తులో ప్రముఖులు

పోలీసు చర్యలకు ముందు ఒక సంవత్సరం వకాలత్ చేశారు కొంతకాలానికి విశ్వవిద్యాలయంలో ఆచార్యులయ్యారు చాలచోట్ల వేలాదిశిష్య సంతతి విరాజిల్లింది గోల్కొండ కేహారే, మొదలైన ఉరుదు గ్రంథాలను మరాటిలోకి అనువదించారు 16 వ శతాబ్ది వాడయిన మరాటీ కవి ముక్తేశ్వర్ రచించిన హరిశ్చంద్ర ఆఖ్యాన్‌ను పరిష్కరించి ప్రకటించారు దీనినీ భారతంలోని కథను తులనాత్మకంగా పరిశీలించారు ముక్తేశ్వర నికి మూలం ఒక్క కుంభకోణం భారత ప్రతిలోనే కనిపించిందని ఆయన పరిశీలనలో తెలుసుకొన్నారు "మరాటీ తీల శబ్ద యోగ అవ్యయ" (మరాటీలో శబ్దాలను కలిపే అవ్యయాలు) అనే విమర్శనాత్మక వ్యాసం ద్వారా మరాటీ వ్యాకరణాన్ని మార్చాలనే ఆందోళనను బల పరచారు. చిన్ననాడు బాగా వ్యాయామం చేసినవార ఆయన సాహిత్యమే సర్వస్వమైన కహాళేకర్ విద్యార్థులే సంతతిఅయిన కహాళేకర్ మరాటీ సారస్వత నవనీతాన్ని తెలుగు వారికి అందిస్తూ, విద్యా సంతతిని తామర తంపరగా అల్లిస్తూ, వాద వివాదాలతో సత్య సంస్థాపన చేస్తూ నూరేళ్లూ వుండాలని నా హృదయ పూర్వక వాంఛ ఆయన విజ్ఞానాన్ని ఆంధ్రులు చూరగొనాలని నా సూచన

ఉపశ్రుతి.

"నేను టోపీ తిప్పటం మానివేశాను, అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు చూచారా, ఆంధ్రపత్రిక హైదరాబాదీ ఎడిషన్ ప్రారంభోత్సవంలో" అన్నాను ఒక రాజకీయవాదితో "స్వామీ, రచయితలు, రాజకీయవాదులూ అవునంటే కాదు, కాదంటే అవును అని గ్రహించమన్నారు మా గురువుగారు పట్టాభి" అన్నారు ఆయన.



లాక్మే
ఎక్సోటికా
టాల్క్
ప్రశస్తమైన ఆ పరిమళం ఘుమ ఘుమ
ఘుమ చిరకాలమూ ఘుమ ఘుమా ఘుమ ఘుమా ఘుమ
ఘుమా ఘుమ ఘుమా ఘుమ ఘుమా ఘుమ
లాక్మే
dCP/LE/4f Tel

కాన్ఫరెన్సులు అనబడే తిరునాళ్ళ కథలు

కవన శర్మ

[గత సంచిక తరువాయి]

దండుకున్న అమ్మకి పది కూరలు కథ

పన్నెండైంది. అధ్యక్షుడైన ప్రొఫెసర్ చోర్ అధ్యక్షోపన్యాసం మొదలుపెట్టాడు. అతగాడు ఈ దేశంలో గత పదిసంవత్సరాలుగా ఆ శాస్త్రంలో వేరు వేరు శాఖల్లో జరిగిన పరిశోధనల సారం వివరిస్తూ, తన పాండిత్యం ప్రదర్శిస్తూ నలభై నిముషాలు మాట్లాడాడు.

గోపాల్రావ్, ప్రొ. చోర్ తాలూకు సర్వతోముఖమైన పాండిత్యం చూసి ఆశ్చర్యపోయాడు. గోపాల్రావ్‌కి తన ప్రత్యేకమైన శాస్త్రంలోకూడా అంత అపారమైన పాండిత్యం లేదు. అందుకని ఆపకుండా చప్పట్లు కొట్టాడు. అది చూసి "మన గురుడివ్వాళ చాలామందిని ఇంప్రెస్ చేసి పారేసినట్లున్నాడు." అన్నాడు వెనకాతల వాళ్ళలో ఒకడు.

"మస్కా కొట్టడంలో మనవాడిని మించినవాడు లేడు" అన్నాడు రెండోవాడు.

గోపాల్రావ్ వెనక్కు తిరిగి వాళ్ళతో పరిచయం చేసుకుని మాటలు కలిపాడు. ఆ పైన మీరెవరని అడిగాడు.

"మేం ప్రొఫెసర్ చోర్ దగ్గర పూర్వం పన్చేసి నెగ్గుకొచ్చిన శిష్యులం" అన్నారు వాళ్ళు.

"మీరిందాక మస్కా కొట్టడం అంటున్నారేమిటి?" అని అడిగాడు గోపాల్రావ్.

"పూర్వం నవనీత చోరుడు తను నవనీతం దొంగలించి, తను తిని అరిగించుకొని, అందరి మూతులకి, తను సంపాదించిన, వెన్న పులిమి మురిపించాడు. ఈయన అందరు చదివి అర్థం చేసుకున్న విజ్ఞానాన్ని కాయితాల మీద రాసుకొచ్చి చదివి మురిపిస్తున్నాడు. ఈ మాట మేం అన్నట్లు మీ రెవరితోను అనకండి" అన్నారు వాళ్ళు.

"అసలు కథ చెప్పండి" అనడిగాడు గోపాల్రావ్. వాళ్ళు బతిమాలించుకుని ఆ పైన చెప్పారు. దాని సారాంశం.

ప్రొ. చోర్‌కి వెన్నంటే ఇష్టంలేదు. అందుకని పేర్లో ఆ భాగం కుదించేశాడు. కాని ఈ వెన్నంటే ఇష్టంలేని పెద్దమనిషికి కీర్తంటే విపరీతంగా ఇష్టంఉంది. అందుకని "కీర్తి కడ్డదారులారు" అంటూ పరిశోధన చేసాడు. ధైర్యంగా అందరి పరిశోధనలను సంగ్రహించి పేపర్స్ వ్రాస్తూ ఉంటాడు. తెలిసినవాళ్ళు నవ్వుకుంటారు తెలియని వాళ్ళు అతన్ని మహాజ్ఞాని అనుకుంటారు పండుకున్నఅమ్మకి ఒకటేకూర దండుకున్నఅమ్మకి పదికూరలుకదా! అందుకని ప్రొ. చోర్‌కి పదిశాఖల్లోను పాండిత్యం ఉన్నట్టే లెక్క. ప్రపంచంలో ఈ విషయం తెలియని అమాయకులే ఎక్కువ. అందుకని వాళ్ళంతాజేరి ప్రొ. చోర్‌ని ఈ కాన్ఫరెన్స్‌కి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

ప్రొ. చోర్‌కి మొదట కొంచెం భయవేసింది, ఉపన్యాసం సరిగా ఉండదేమోనని. ఆ పైన అల్లాంటి కష్టమైనపని గొప్పగాచేసి కీర్తి సంపాదించాలన్న వల్లమాలిన కోరిక కలిగింది. అందుకని ఆయనకింద ప్రస్తుతం పన్చేస్తున్న శిష్యులకి పూర్వాశ్రమంలో



దేశంలో పోగుపడ్డ విజ్ఞానం మీద వ్యాసాలు వ్రాసి పంపమన్నాడు. మన పవిత్ర భారతదేశంలో గురువు ఎల్లాంటివాడైనా గురు భక్తికి లోటు లేదు. నాకిది కావాలని గురు వడిగితే అయిష్టంతోనైనా ఆ పనేస్తాం కాని మానెయ్యం కదా! అందుకని ఓ పదిమంది-పది శాఖల్లో విషయాల గురించి వ్యాసాలు వ్రాసి పంపించారు. అవన్నీ కలిపి ప్రొ. చోర్ ఎడిట్ చేసుకున్నాడు. కాని ఆ విషయం అందరికి తెలియటం ఇష్టంలేక ఎవరికి అందులో కృతజ్ఞతలు చెప్పకోలేదు.

అది విన్న గోపాలరావ్ "ఇదంతా నిజమేనా ?" అని అడిగాడు.

"మీర్నమ్మరా ? అయిదో పేజీలో ఆరో పేరా చూడండి. అది నిజానికి మీ పేపర్లోది. అది నేను రాస్తూ "ఈ విషయంలో డాక్టర్ గోపాలరావ్ అభిప్రాయం ఇది" అంటూ రాసాను. అంటే నేను ఒరిజినల్ డ్రాఫ్టులో మీకు క్రెడిట్ ఇచ్చాను. కాని ప్రొ. చోర్ అదీ సిపారేసి అవన్నీ తన స్వంతం అభిప్రాయం కింద రాసాడు. నిజానికీ శాఖలో అతనికి ఓ అంటే ఠం రాదు. అంత వ్యాఖ్యానం చేసే శక్తేది."

గోపాలరావ్ అప్పుడా పేపరు శ్రద్ధగా చదివాడు. ప్రొ. చోర్‌కి తన అధ్యక్షోపన్యాసం ఎక్కడో ఒకరో అరో తప్పించి స్థన శల్య పరీక్ష చేస్తూ చదవరన్న విషయం తెలిసుండాలి.

"పదండి ఆలస్యం అయితే లంచ్‌లో ఏం మిగలదు." అంటూ శిష్యులు దారితీసారు. డాక్టర్ గోపాలరావ్, మణితో సహా అనుసరించాడు.

తిండి తిప్పలు

అక్కడ్నుంచి అందరు భోజనాల ఆవరణలోకి నడిచారు. అక్కడ శాకాహారులకి, మాంసాహారులకి వేరు వేరుగ ఏర్పాటు చేశారు. ఆడ, మగా, పిల్లా మేకా అంతా కలిసి అయిదారు వందలమంది జనం ఉన్నారు. తిండి నాలుగైదు బల్లలమీద పెట్టి ఎవరి తిప్పలు వాళ్ళను పడమన్నారు. పెద్ద పెద్ద శాస్త్రజ్ఞులంతా ఒక క్రమంపాటు లేకుండా భోజనాల మీదకు ఎగబడుతున్నారు. కొంచెం పెట్టుకుని "మళ్ళీ తీసుకోవచ్చులే అవసరం అయితే" అన్న ధోరణిలో కాక "మళ్ళీ ఇంత శ్రమ ఎవడు పడ్తాడు ?" అన్న ధోరణిలో పళ్ళాల్నింపుకుంటున్నారు. సిద్ధయ్య, గాలం, చోర్ వాళ్ళ గుంపులో లోపలికి వచ్చారు. బాడ్జీ బాబులు సిద్ధయ్యకి అన్నీ ప్రత్యేకంగా తెచ్చి అందించారు. గోపన్న, మణి దొమ్మిలోకి వెళ్ళక బయటే ఉండిపోయారు.

పావు గంటయ్యేసరికి జనం పల్చబడ్డారు. బట్లర్లు మళ్ళీ గిన్నెల్నింపుకువచ్చి బల్లలమీద పెట్టారు. తినడానికి ఒకళిద్దరు తప్పించి లేరు. గోపన్నా, మణి నింపాదిగా తినటం మొదలుపెట్టారు.

ఇంతలో ఎవరో "అదిగో! అక్కడ! అయిస్ క్రీమ్ ఇస్తున్నారు" అన్నారు. అంతా అటు పరిగెత్తారు. యథాశక్తి, రెండు మూడు తీసుకుని, తాము తమ కుటుంబం తృప్తిగా తిన్నారు. ఆలస్యం అయినవాళ్ళకి అయిస్‌క్రీమ్ మిగల్లేదు.

"గోపన్నా ఇట్రా ప్రొఫెసర్ గార్ని నువ్వు జూస్తార్ట" అంటూ సిద్ధయ్య కేక పెట్టాడు.

గోపన్న, మణి అటుకేసి వెళ్ళారు. డాక్టర్ గాలం వాళ్ళని ప్రొఫెసర్ చోర్‌కి పరిచయం చేసాడు. బాడ్జీలవాళ్ళు ఎక్కడ్నుంచో అయిస్‌క్రీమ్ తెచ్చిచ్చారు.

ఆ గుంపులో గాలం, సత్తనారాయణరాజుని ఊరికే మొహమాట పెట్టేస్తున్నాడు. మూర్తేశ్వర్, యూ. ఎన్. లో పలుకుబడి కల పెద్దమనిషి జోకులకి కితకితలు పెట్టుకుని మరీ నవ్వుతున్నాడు. ప్రొఫెసర్, మిగిలిన జనాన్ని చుట్టూ వేసుకుని వాళ్ళకి తెలియని విషయాలేవో అడిగి తెల్సుకుని, ఆ విషయాల గురించి కోసేస్తున్నాడు. అదే తెలివైన వాడికి, తెలివి తక్కువవాడికి తేడా. తెలివి తక్కువ వాడు అందరికి తెలిసిన విషయాల్లో డబాయిస్తాడు. తెలివైనవాడు, అందరికి తెలియని విషయాల్లో డబాయిస్తాడు.

పెళ్ళికాని అమ్మాయిల చుట్టూ యువక శాస్త్రజ్ఞులు, కొండకచో పెళ్ళయిన అందమైన ఆడవాళ్ళ చుట్టూ మారిస్ షివాలియర్స్ రంగుల రాట్నం తిరుగుతున్నారు. కాన్ఫరెన్స్ తిరునాళ్ళంత హడావిడిగాను ఉత్సాహంగాను ఉంది.

మొదటి రోజు శాస్త్రజ్ఞుల సదస్సు

భోజనాలయ్యాక కాన్ఫరెన్సు మొదలైంది. మణి, సిద్ధయ్య అలా కనాట్ ప్లేసులో తిరిగి పొయింత్రానికి వస్తామంటూ గోపన్నని వదిలేసి వెళ్లి పోయారు. ఓ జాతీయ సంస్థలో పెద్ద తలకాయ అయిన డాక్టర్ మేఘనాధ్ మొదటి భాగానికి అధ్యక్షుడు.

"పొద్దున్న అనుకోని పరిస్థితుల వల్ల కార్యక్రమం ఆలస్యం అయింది అందుకని పొద్దున్న భాగం కూడా మధ్యాహ్నపు కార్యక్రమంతోపాటు నడపాల్సొస్తోంది. కనుక మిత్రులు శక్తికొద్ది మితభాషులవుతారని ఆశిస్తున్నాను." అంటూ కార్యక్రమం మొదలుపెట్టాడు.


మొదటి పేపర్ బృహస్పతిది. బృహస్పతి రామాయణ కాలం నుంచి ఆ విషయం ఎంతో ప్రాముఖ్యతని సంతరించుకుందని, అదని ఇదని, అసలు పేపర్లో ఏముందో చెప్పకుండా ఓ అరగంట లాగించేసాడు. ఆపైన "కాలం పరిమిత మవడంవల్ల అసలు విషయం గురించి విపులంగా చెప్పటానికి వీల్లేకపోయింది." అంటూ ముగించాడు.

ఆ పేపరును విమర్శించడానికి వేదికమీదకు వచ్చిన మేధావి ఆ సమస్య అంతకుముందే ఉగాండాలో పరిష్కరింపబడిందని, తను నాలుగేళ్ళ క్రితం అచ్చేసిన పేపర్లో ఆ విషయం స్పష్టంగా వ్రాసానని అన్నాడు. ఆపైన వ్యక్తిగతమైన విమర్శకు దిగాడు. మొత్తం పావుగంట తినేసాడు.

బృహస్పతి గుంపునుంచి ఇంద్ర అన్నవాడు లేచి బృహస్పతి తన పేపర్లో చెప్పదల్చుకున్న విషయాన్ని మేధావి సరిగ్గా అర్థం చేసుకోలేదంటూ మొదలుపెట్టాడు. మేఘనాథ్, సమర్థించుకునే పని బృహస్పతికే వదిలిపెట్టమన్నాడు. అందుకని ఇంద్ర బృహస్పతిని పొగుడుతూ ఓ పావుగంట మొదలుపెట్టాడు. అసలు విషయం వదిలేసి అందరు అప్రస్తుత ప్రసంగం చేస్తుంటే ఇదేమన్నా అష్టావధానమా అని ఆశ్చర్యపోయాడు గోపన్న. పేపర్లోని కొత్త విషయాన్ని, అవధుల్ని బయటకు తెచ్చే చర్చ అసలు జరగనేలేదు. మనం అమెరికావాళ్ళ దగ్గర అన్ని నేర్చుకున్నాం కదా! ఇదెప్పుడు నేర్చుకుంటామో కదా! అని బాధపడ్డాడు గోపాలరావ్. అప్పుడే గంటైంది.

ఇంకో రెండు గంటల సమయం ఉంది. పది

యువతరం



ఇంచుమించు విడుదలయిన ప్రతి సినిమా చూసే అలవాటున్న ఎం. రామకృష్ణారావు కాలేజీలో వున్న చిన్న లైబ్రరీకి అప్పుడప్పుడు వెళ్తాడు. డిటెక్టివ్ నవలలు చాలా యిష్టం. 'చక్రధర్' అంటే మిక్కిలి యిష్టం. ఫైనల్‌యియర్ బికామ్ చదువుకుంటున్నాడు. పరీక్షలు వాయిదా పడటంవల్ల విద్యార్థులకు నష్టమే ఎక్కువ. పైగా మిట్టమధ్యాహ్నం ఎండల్లోపోయి పరీక్షలు రాయాలి అన్నాడు. రాజకీయాలను ప్రస్తావిస్తే కాలేజీ రాజకీయాల్లో తిరుగుతుంటానన్నాడు. అంటే "కాలేజీ రాజకీయాలు" కూడా యీ దేశంలో తతిమ్మారకాల రాజకీయాలకుమల్లే వాడుకలోకి వచ్చేయన్నమాటేగా ... సినిమా తారలని చూడాలనుండదుకాని కనపడితే చూస్తాడు...విజయవాడలో వుంటున్నాడు. తెలుగు మహాసభలకి సినిమా తారలు యిచ్చిన ప్రదర్శనలను చూశాడు. మరి సినిమా తారలు కనపడకుండా ఎలా తప్పించుకుంటారు ? ... రామకృష్ణ స్కూటర్ లేదా సైకిల్ లాంటి రెండు చక్రాల మీదనే తిరుగుతానని చెప్పాడు.

అమ్మాయిలను అంటే తోటి విద్యార్థినులను ఎప్పుడోకాని ఏడిపించడుట! అంచేత వాళ్ల చేతుల్లో తనకు పరాభవం జరగ లేదు — మరేనండి "చెడ్డ అలవాట్లు" లేవు అంటూ పోజుకొట్టడం రామకృష్ణకి ఇష్టం లేదు ... కిర్లీ వేసుకుంటాడు ... ఎప్పుడేనా చతుర్ముఖ పారాయణం కూడాచేస్తాడు. ధరలు పెరిగిపోతున్నాయంటే — దానిక్కారణం అవినీతిని పెంచుతున్న ప్రజలు కారణం అంటున్నాడు రామకృష్ణ. చదువు పూర్తి అయ్యాకా వుద్యోగం చేద్దామని ఉబలాటపడే ఈ యువకుడు— "బాడ్‌మింటన్" ఆడతాడు. దానిక్కారణం ఉంది. వాళ్ల కాలేజీలో వున్న ఆటల మైదానం చిన్నది! చురుకైన రామకృష్ణ లాంటి యువకులు పూనిక వహించినప్పుడు కొండంత పనులను కూడా సులువుగా చేయగ్గలు ... వీళ్ల చురుకుతనాన్ని పెద్దవాళ్ళు సద్వినియోగం చేసుకోడంలోనే వుంది దేశం రేపటి చరిత్ర!

[కృష్ణానంద్]

పేవర్లు చర్చించాల్సి ఉంది. "అందుకని కాన్ఫరెన్స్‌కి రాని రచయితల పేపర్లు అసింటా పెడ్తాము" అని మేఘనాథ్ చెప్పి "చర్చించదల్చుకున్నవాళ్ళు కాయి తాల మీద రాసిస్తే రచయితలకి పంపి జవాబు తెప్పిస్తాం" అన్నాడు.

"మొదటి పేపరైన బృహస్పతి పేపరుమీద జరిగిన చర్చ ప్రొసీడింగ్స్‌లో వేస్తాం. కనుక చర్చిం చినవాళ్ళు, వాళ్ళిక్కడ అన్నదే కాయితంమీద రాసిస్తే సంతోషిస్తాం" అన్నాడు.

"మేం చెప్పదల్చుకున్నదేదో చెప్పాం. సదస్యులకి తెల్సింది. రాసివ్వడానికంటూ ప్రత్యేకంగా ఏముంది" అంటూ చర్చకులు తప్పించుకున్నారు.

కృతజ్ఞతా ప్రతం కథ

మిగిలిన రెండు గంటల కాలాన్ని మేఘనాథ్ అయిదు పేపర్లకి పంచాడు. వాటి రచయితలు మాత్రమే కాన్ఫరెన్స్‌కి వచ్చారు. పేపరుకి ఇరువై నాలుగు నిముషాలు. అంటే ప్రెజెంటేషన్‌కి పన్నెండు నిముషాలు, డిస్కషన్‌కి పన్నెండు నిముషాలు అంటూ మేఘనాథ్ కేటాయించాడు. మిగిలిన అయిదు పేపర్లలోను, మూడో పేపరు మేఘనాథ్‌ది అది కృత్రిమ మేఘాలను తయారుచెయ్యటం గురించి అందులో డాక్టర్ మేఘనాథ్ నిపుణుడు. తనకి, అధ్యక్షుడుగా తను కేటాయించిన కాలం పన్నెండు నిముషాలేనన్న విషయం మర్చిపోయి అరగంటసేపు అనర్గళంగా ఉపన్యసించారు. గోపాల్రావ్ మంత్ర ముగ్ధుడిలావిన్నాడు.ఉత్సాహంతో చప్పట్లుకొట్టాడు.

"మీరు నన్ను గుర్తుపట్టినట్టులేదు" అన్నాడు గోపాల్రావ్ పక్కన కూర్చున్న తను.

"మీరు..."

"నేను గజనీని. పూర్వం మేఘనాథ్ దగ్గర పి. హెచ్. డి. కి పన్చేసినవాడిని. మీకింకా గుర్తు రాలేదా? మీరు, మీ మావయ్య, దేశాటనంమీద బయల్దేరారు. మీరేమో ఇండియాలోనే పి. హెచ్. డి. చేస్తాననివద్దని ఆ ముసలాయనాను. అన్నట్టు ముసా లయనంటే ఆయనక్కోపంవస్తుందికూడాను.ఆయనే నెగ్గాడని మీరమెరికా వెళ్లారని తరవాత తెల్సింది."

"అవును గుర్తుకు వచ్చింది."

"మీకు మేఘనాథ్ చేసిన రిసెర్చి, ఇచ్చిన ఉపన్యాసం చాలా నచ్చినట్టుంది?"

"అవును చాలా బాగా నచ్చింది. ఆ ఫీల్డులో ఆయన అథార్టీ!"

"అద్సరేగానిమీరుఆయనతనపేపరుచివర్న రాసిన ఎక్నాలెడ్జిమెంటుచదివారా?" అంటూగజనీఅడిగాడు.

"లేదండీ!" అంటూ గోపాల్రావ్ అప్పుడు చదవటం మొదలుపెట్టాడు.

"ఎల్లాఉంది?"గజనీ కుతూహలంగా అడిగాడు.

"ఏం అల్లా అడుగుతున్నారు?" ఈ ప్రశ్న గోపాల్రావ్ అడిగాడు.

"మీకర్థంకాలేదన్నమాట.మీరోసారిఅదిబిగ్గరగా చదవండి." అని గజనీ కోరాడు. గోపాల్రావ్‌చదివాడు.

"ఈ విషయంపై పరిశోధన చెయ్యమని కోరిన ప్రభుత్వానికి రచయిత కృతజ్ఞుడు. అభివృద్ధి చెందుతున్న దేశాలకి సహాయం చేసే సంస్థ ఈ పరి శోధన చెయ్యటానికి కావలసిన విరాళం ఇచ్చింది. ఆ సంస్థకు రచయిత మిక్కిలి కృతజ్ఞుడు. ఈ పరి

కాన్ఫరెన్సుల తిరునాళ్ళ

శోధనలో ముఖ్య భాగమైన సిద్ధాంత రూపకల్పన చేసిన నా సహాయకుడు డాక్టర్ రామనాథానికి నా కృతజ్ఞత. ప్రయోగాల విషయంలో నాకు విపరీ తంగా సహాయం చేసిన డాక్టర్ ఖాన్‌కి నేను ఋణ పడి ఉన్నాను. సిద్ధాంతాన్ని, ప్రయోగాన్ని, సమ న్వయం చెయ్యటంలో సహాయం చేసిన డాక్టర్ అబ్రహాంకి నా కృతజ్ఞత వ్యక్తపరుస్తున్నాను."

గోపాల్రావు చదవటం పూర్తయ్యాక గజనీ గోపాల్రావు చెయ్యిచ్చుకుని బయటకు లాక్కు

వ్యత్యాసం

ఎండిపోయిన గుండెతో — మండిపోయే ఎండలో,
కండలను కరగించుకుంటున్నాడు,
కడుపు మాడ్చుకుంటున్నాడు — ఒకడు.
ఎండంటే ఏంటో తెలియకుండ,
ఎయిర్ కండిషన్డ్ బిల్డింగులో,
ఎలనాగల కలకలా రావాల మధ్య,
నిషాలో ఖుషీ చేస్తున్నాడు — వేరొకడు.
కన్ను మూసినా, తెరచినా—కనిపించని అంధకారంలో,
కడుపు చేతబట్టుకుని పోతున్నాడొకడు —
క్షణికమైన తన జీవితాన్ని — మరో క్షణం
పొడిగించుకోటానికి.
పాడుబడిన దేవాలయంలా వున్న, ఎండు దేహాన్ని
ఈడ్చుకుంటూ,
'అమ్మా! ఒక ముద్ద' అంటున్నాడు,
ఆదుకోటానికూడా శక్తిలేని అనాథుడు —
ఆ నారాయణుడు సృష్టించిన దరిద్రనారాయణుడు.
పీపా కడుపుతో, మేరువులాంటి శరీరంతో,
డన్‌లప్ మెత్తలమీద కదలలేక,
దొర్లుతున్నాడు — పొర్లుతున్నాడు.
ఆల్సేషియన్లకు ఆహారాన్నందిస్తున్నాడు,
ఆనందిస్తున్నాడు;
అతడు నాయకుడు — నాయకులు సృష్టించిన
వినాయకుడు.
కరుణ లేకుంటేనేమి, కాగితపు నోట్లున్న
మహారాజతడు
కలిమిరాణికి ముద్దుల ప్రియుడు.
అంతా మనుషులే — కాని మనుషుల్లా బ్రతకటంలేదు,
రకరకాల తెగలు — రంగు రంగుల వలలు,
ఇదో వింత సృష్టి — విచిత్రమైన సృష్టి,
ఇది ఇలాగే సాగుతుందా? — ఇలాగే సాగాలా?

— ఆదిరాజు రామారావు

పోయాడు. అక్కడ ముగ్గురు వ్యక్తులు గోడకేసి తలలు బాదుకుంటున్నారు. వాళ్ళని చూపిస్తూ "వాళ్లేరామనాథం,ఖాన్,అబ్రహాంలు" అన్నాడుగజనీ.

"ఎందుకల్లా తలలు గోడకేసి కొట్టుకుంటు న్నారు? వాళ్ల బాస్ అంత చక్కగా లోపల ప్రెజెంట్ చేస్తుంటే?" అని అడిగాడు గోపాల్రావు.

గజనీ చెప్పటం మొదలుపెట్టాడు... దేశంలో ఈ మధ్య కరువూ కాటకాలు ప్రేటేగిపోయాయి కదా! అది చూస్తుంటే గవర్నమెంటుకు మతి పోయింది. "ఇంద్రయాగం చేస్తేనో" అన్నారు కొందరు. గుల్జారీలాల్‌నందా కాబినెట్‌లో లేడుకదా! ఎవడూ వినిపించుకోలేదు. వానలు కురిపించాలంటే ఏం చెయ్యాలా అని బుర్రలు బద్దలుకొట్టుకున్నారు. అల్లా బుర్రలు షేక్ చెయ్యగా చెయ్యగా ఒకడికి "వానలు కావాలంటే ఇంద్రుడే కావాలేమిటి? మన మేఘనాథ్ లేడూ అతన్నేత కురిపిస్తే పోలా వానలు" అన్న బ్రెయిన్‌వేవ్ వచ్చింది. అదే బయటకి అన్నాడు. గవర్నమెంటు మేఘనాథ్‌కి కృత్రిమ మేఘాలు తయారు చెయ్యమని ఆదేశం పంపింది.

ఆయన ఆ పని ఈ ముగ్గురికి అప్పజెప్పాడు. వీళ్లు ఆ పని జేసారు. అయితే వీళ్లు సూచించిన పద్ధతి లాబొరేటరీలకే పనికొస్తుంది. అంతేగాని లార్జ్ స్కేలులో వానలు కురిపించడానికి పనికిరాదు. వీళ్ల పరిశోధన మరోదానికూడా పనికొస్తుందని వాళ్లకి తెల్సు. అది కాన్ఫరెన్సులకి పేపర్లు రాయ టానికన్నమాట.

అందుకని వీళ్లు ముగ్గురు మేఘనాథ్ దగ్గర కెళ్లి పేపర్ రాస్తామన్నారు. "ఆ కాయితా లిటే యండి. నే జూస్తా" అంటూ మేఘనాథ్ వాళ్ల దగ్గర అవి తీసుకున్నాడు. అవన్నీ తీసుకునిమేఘ నాథ్ పేపర్‌రాసాడు.ఆ పేపర్ కాన్ఫరెన్సుకిపంపాడు. పైగా వీళ్లతో "మీ అందరి పేర్లూపెట్టాను." అని చెప్పాడుట. దానికే వీళ్లు సంతోషించారు.

ఈ మధ్య తెలుగు సినిమాల్చూస్తున్నారా? అందులో మొగుడిలా ఉన్న మంచివాడు, ఇతడే తన మొగుడని నమ్ముతున్న పతివ్రత దగ్గర, అవునని కాదని చెప్పకుండా తెలివిగా మసలుకుంటూ ఉంటాడు. "ఏమండి నన్నన్యాయం చెయ్యకండి" అంటుంది. అప్పుడు "నీ భర్త నిన్ను అన్యాయం ఎప్పుడూ చెయ్యడు" అంటాడితడు. అల్లాగా నిజం చెప్పకుండా, అబద్ధం ఆడకుండా మేఘనాథ్ "పేపరుమీద మీ పేర్లున్నాయి" అన్నాడు. అవెక్కడో చెప్పలేదు. వీళ్ళు రచయితల స్థానంలో అనుకున్నారు. ఇవాళ ప్రొసీడింగ్స్ యిచ్చినప్పుడు వీళ్లిదేమని అడిగితే "నేను సరిగ్గానే చెప్పాను. మీరే నన్ను సరిగ్గా అర్థంచేసుకోలేదు. నేనన్న మాటకి మీగ్గావాల్సిన అర్థం చెప్పుకున్నారు" అన్నాడు మేఘనాథ్.

అందుకని ఏమనాలో తోచక పొద్దున్నుంచి వీళ్లిల్లా తల బాదుకుంటున్నారు.

అంటూ గజనీ కథ ముగించాడు.

అంత బాధపడేబదులు, వెళ్లి దెబ్బలాడటమో లేక యిప్పుడు చర్చా సమయంకదా! వెళ్లి అసలు విషయం బయటపెట్టడమో చేస్తే నయంకదా!" అన్నాడు గోపాల్రావ్.

"ఉన్న ఉద్యోగాలూడిపోడానికా! పేదవాడి కోపం పెదవికిచేటు! పెద్దవాళ్లు ఏంచేసినా చిన్నవాళ్ళు భరించటం నేర్చుకోవాలి. మరీ బాధ ఎక్కువై నప్పుడు బాస్ దగ్గర కోపం వెళ్లగక్కినా మరునాటి రోజు మంచి ఏమీ జరగనట్టు ప్రవర్తించకపోతే అన్యాయం చేసిన బాస్‌కి కోపం వస్తుంది. మరింత అన్యాయం చేస్తాడు.

అట్నొదండి. అప్పుడే వాళ్ళు మొహాలమీదనవ్వు పులుముకుని లోపలికి వెళ్తున్నారు" అన్నాడు గజనీ.

మేఘనాథ్ పేపర్‌మీద చర్చ ముగిసేసరికి, లోప లికి వెళ్లిన ముగ్గురు మిగిలిన వాళ్లందరితోపాటు చప్పట్లు కొట్టారు. గోపాల్రావ్‌కదో కొత్త అనుభూతి!

(ఇంకా వుంది)


నువ్వు నాచెంతన గనక ఉంటే
మత్తెక్కించే సుగంధం చెలరేగుతుంది గాలిలో
కొత్త పెటల్ షవర్—
నూతన వసంత శోభలో
పరిమళం చిందే పువ్వుల
మెత్తదనంగల టాల్క్
COLGATE
Petal Shower
FRAGRANCE OF FRESH SPRING FLOWERS
IN A PETAL SOFT TALC
ఒక్క
పెటల్ షవర్
మాత్రమే అందజేస్తుంది
కుసుమ కోమల సౌరభం
ఇంత తక్కువలో!

సీరియల్

శమంత - హేమంత

పి.వి.ఆర్.శివకుమార్

(గత సంచిక తరువాయి)

కన్నెవయసు...కలల మనసు ... సావిత్రిది. తనని మనసారా ప్రేమించి 'బ్రతుకులు పంచుకుందాం. నాకొచ్చే మూడొందలలోనే స్వర్గాన్ని చవిచూద్దాం రా సావిత్రీ! రమ్మ'ని పిలుపు నందిస్తున్న బావనీ, అతడితోటి సౌఖ్యాన్నీ కాదని, తను ఆశగా ఇక్కడికి వచ్చింది ఎందుకు ?

దేవదాసు పార్వతి లా యీ ముదివగ్గునీ, అతడి పసిగ్రుడ్డునీ తల్లిలా ఆదరిస్తూ సేవలు చేయటానికా ? నిండు యవ్వనపు పొంగుల్ని చల్లార్చుకుంటూ, కూడులేకపోయినా పస్తులుంటూ, వాళ్లకింత గంజి కాచిపోస్తూ జీవితం వెళ్లమార్చుకోవటానికా ?

ఏ వైభోగాన్ని తను కోరివచ్చింది ? ఏం పొందగలిగింది ?

దేవుడెందుకింత పగబట్టి ప్రవర్తిస్తున్నాడు తనమీద ?

తన కసిని ఎలా తీర్చుకోవాలో,ఎవరిమీద తీర్చుకోవాలో తెలియని సావిత్రి, ఆ పరిస్థితికి కారకుడుగా కన్పించిన బలరామయ్యనూ, 'శమంత'నూ వాటికి ఆలంబన చేసుకుంది !

నిజానికి బలరామయ్యకు ఆస్తి పోయినా, స్వార్జితం — కడుపునిండా తినటానికి చాలినంత — లేకపోలేదు. అతడి వయసు కూడా నాలుగు పదులు దాటనిదే !

అయినా యింకెంతో ఆశించివచ్చిన సావిత్రికి అంతమాత్రపు బ్రతుకు తృప్తిని కల్గించలేకపోవటంలో ఆశ్చర్యం లేదు.

తీవ్రమైన ఆశాభంగానికి గురైన ఆ అమాయకురాలు, నిశిరాత్రులు వంటరిగా కూర్చుని గుబులు, గుబులుగా రోదిస్తుండేది.

రెండు మూడుసార్లు అది గమనించిన బలరామయ్య, ఆమెను ఓదార్చటానికి తనకు చేతనైనంతగా ప్రయత్నించేవాడు.

"పిచ్చిదానా, ఎందుకు ఏడుస్తావు ? ఆ పాడు ఆస్తికోసమా ? అది లేకపోతే మాత్రమేం ? నా ఉద్యోగం లేదూ ? నీకు కావల్సినంత సౌఖ్యాన్ని సమకూరుస్తాను. ఇలా బాధపడి క్రుంగిపోకు. మనకు తిండికీ, బట్టకీ ఏనాడూ లోటురాదు" అంటూ ఎన్నో చెప్పి, కౌగిలిలోకి తీసుకునేవాడు.

అతడిలో వొదిగిపోవటానికి ఆమె మనసు చచ్చినా అంగీకరించేదికాదు. ఆ క్షణాలన్నిటా ఆమెకు తన బావే గుర్తువచ్చేవాడు. అతడి బలమైన జబ్బలూ, బాహుబంధమూ, అతడికి తను చేసిన ద్రోహమూ గుర్తువచ్చేవి. భర్తని తోసేసి లేచిపోవాలనిపించేది.

కానీ, కోరికలు కాలుస్తున్న శరీరమూ, బలవంతంగా, అధికారికంగా చుట్టుకుపోతున్న భర్తా ఆమెలోని మనసుని నలిపేసి, దాని నోరు నొక్కేసేవారు.

అయిష్టంగానే మొదటి బిడ్డను కన్న సావిత్రి, ఏళ్లు గడుస్తున్నకొద్దీ ఆ జీవితానికే అలవాటు పడిపోక తప్పలేదు. క్రమంగా మరో యిద్దరూ కొడుకులకీ తల్లి అయింది.

మొదటినుంచీ తన ఆనందానికీ, తన బిడ్డల భవిష్యత్తుకీ శమంత శత్రువన్న భావం మరింత బలపడిందామెకు.

5

భార్యలోని బలహీనత బలరామయ్యకు తెలుసు. ఆమెను సంతృప్తి పరచగలంత వైభోగాన్ని తను సమకూర్చలేడనీ తెలుసు. ఆమె మనసు తెలుసుకోకుండా తొందరపడి ఆమెని జీవితంలోకి ఆహ్వానించటమే తను చేసుకున్న మొదటి పొరబాటని అతడు ఏనాడో గుర్తించాడు. అందుకే అతడూ వీలయినంత వరకూ భార్యతో సర్దుకుపోవటానికే ప్రయత్నించేవాడు.

'ఏ తల్లి ప్రేమని శమంతకు అందించే దృష్టితో తను వివాహం తలపెట్టాడో, ఆ మూల ధ్యేయమే సమూలంగా నాశనమైందని' గుర్తించినా అతడు భార్యనేమీ అన్లేదు. తండ్రి ప్రేమతోపాటు తల్లి ప్రేమనిగూడా తనే అందించే ప్రయత్నాలు ప్రారంభించాడు.

ఏళ్లు గడిచి, మరో నలుగురు బిడ్డలకి తండ్రి అయినా, అతడు తనకు శమంతపై నున్న ప్రేమని మరో నాలుగు భాగాలు చేయలేకపోయాడు. పైగా, సావిత్రి తన పిల్లలమీది ప్రేమలో నూరోవంతు గూడా శమంత మీద చూపకపోవటం అతడికి శమంత మీదున్న జాలిని ఎక్కువ చేసింది.

ఐనా అతడు తన ప్రేమని మాటల్లోనేతప్ప చేతల్లో ప్రదర్శించే అవకాశం వుండేదికాదు. పొరబాటున ఏ రోజైనా ఆమె కోసం ఏదైనా కొని తెచ్చినా, సావిత్రి నానా అల్లరీ పెట్టి, తన పిల్లల్ని నాలుగు బాది, 'మీ మొహాలకి ముద్దూ, ముచ్చటా గూడా ఎక్కడుందిరా' అంటూ ఏడ్చి, రాగాలు తీసేది. దాంతో విసిగిపోయిన బలరామయ్య మనసులోనే ఏడ్చుకుని అటువంటి ప్రయత్నాలు తిరిగి చేయటమే మానుకున్నాడు.

మిగతా పిల్లలందరితోపాటు శమంతకి బట్టలు కొన్నా, సావిత్రి మండిపడేది.

'బయటకు వెళ్లి, చదువుకొంటున్న పిల్ల. కాస్త మంచి గుడ్డలు గూడా లేకుండా ఎలాగే ?' అని బలరామయ్య అనునయించబోయినా,

"మహా చదివేస్తోందిలెండి. అయినా, అసలా చదువే వద్దన్నాను నేను. మీరు వినిపించుకోరు. వున్న నాలుగు రాళ్లూ దానికే పెట్టి బియ్యేలూ, ఎమ్మేలూ చదివించండి. నా కొడుకులు ముగ్గురూ మూడూళ్లకి చిప్పలు పుచ్చుకు బయల్దేరతారు" — అంటూ కేకలు పెట్టేది.

ఎన్నింటికి ఆమె అభ్యంతరపెట్టినా వూరుకున్నాడుగానీ, కూతురి చదువు విషయంలో మాత్రం అతడు పట్టిన పట్టుమీదే నిలిచాడు. చురుగ్గా చదువుతూ, ఉత్సాహం చూపుతున్న శమంతని చదువుకూడా ఆపించటం అమానుషంగా తోచిందతడికి.

* * *

క్రమంగా ఏళ్లు గడిచాయి. బలరామయ్య రిటైరైపోయాడు. పిల్లలందరూ పెరిగి చదువులకి తయారయ్యారు. ఖర్చులు పెరిగాయి. రాబడి తగ్గింది. ఆయన పరిస్థితి కాస్తా గతుకుల బాటలో పడక తప్పలేదు. వీటన్నిటికి తోడు, అదివరకే అంకురార్పణ చేసుకున్న గుండెనొప్పి, వయసుతోపాటు పెరిగి యీమధ్య చాలా తరుచు వస్తోంది.

రిటైరయిన తర్వాత మరో ప్రైవేటు షాప్‌లో పనికి చేరినా, తరుచు చెడుతున్న ఆరోగ్యం వల్లా, ఓపికని హరించిన ముదిమివల్లా, అక్కడా చెయ్యలేక మానుకోవలసి వచ్చింది.

అప్పటికే బి. యే. పూర్తిచేసిన శమంతనైనా ఓ యింటిదాన్ని చేసి పంపేస్తే, కొంత బాధ్యత వదిలిపోతుందని ఆలోచించసాగాడు ఆయన.

అయితే శమంతకు అప్పుడే పెళ్లి చేసుకు, తండ్రిని ఆ కూపంలో వదిలి దూరంగా వెళ్లిపోవాలనిపించలేదు.

బుద్ధి తెలిసి, యుక్తాయుక్త విచక్షణా జ్ఞానమున్న యువతిగా ఆమె అంత స్వార్థపూరితంగా ప్రవర్తించలేకపోయింది.

ముగ్గురు ఎదిగిరాని పిల్లలూ, భార్యతో—ఉద్యోగమూ, ఆస్తీకూడా లేని తండ్రి ముందు రోజులు ఎలా యీడ్చగలడో ఆమెకి అర్థం కాలేదు.

అందుకే, తను వ్రాసిన టైప్‌రైటింగ్ పరీక్ష ఫలితాలు తెల్సిన రోజునే ఆమె, తాను ఉద్యోగంలో చేరి, కుటుంబానికి ఆసరా కాదల్చుకొన్న సంగతిని వెల్లడించింది.

> ***జరిగిన కథ 1 :*** **ధ**నలక్ష్మి కొడుకు ఆదిత్య డాక్టరు. శమంత తండ్రి బలరామయ్య గారికి గుండె జబ్బు. ఆదిత్య వైద్యం ప్రారంభిస్తాడు.

ఆ మాట వినటంతొనే బలరామయ్య షాక్ తిన్నట్లు ఫీలయ్యాడు. "ఇంత బ్రతుకు బ్రతికి, చివరికి నిన్ను పెళ్లి చెయ్యాల్సిన వయసులో, ఉద్యోగానికి పంపి — నీ సంపాదన తింటూ రోజులు వెళ్లబుచ్చుతుంటానా అమ్మా ?" అన్నాడు అతికష్టంగా.

"అదేం మాట నాన్నా! ఇన్నాళ్లూ నీ రెక్కలు ఆధారంగా బ్రతికి, యీనాడు నాకు వచ్చిన రెక్కలతో మీకు సహాయం చేయతగనా ? ఇదే కొడుకునైవుంటే, నన్ను దూరం చేసుకునే ఆలోచనైనా నీకు కలిగేదా ? కూతురినైనంత మాత్రాన కాకుండా పోయానా ?

ఇప్పుడు నేను నా సుఖంచూసుకు వెళ్లిపోతే, పిన్నికీ, తమ్ముళ్ళకీ ఎవరు దిక్కు ? యీ ముసలితనంలో మిమ్మల్ని కనిపెట్టుకు ఎవరు చేస్తారు?"

"పిన్ని ! ... తమ్ముళ్ళు ! ... వాళ్లు చాలా ప్రేమగా చూస్తున్నారు తల్లీ నిన్ను ! నీమీద వాళ్ల భారం మోపటంలో అసందర్భమేముంది మరి ?

పాపిష్టివాణ్ని ! నీ అమ్మ పోయాక, మళ్లీ పెళ్లి చేసుకోకున్నా పోయేది. నా ఒక్క ప్రాణం నాకు భారంగా వుండేదికాదు. తల్లి ప్రేమ రుచి చూస్తావని భ్రమపడి, యీ నరకమంతా ప్రోగు చేశాను..."

"నాన్నా ! అటువంటి మాటలనకండి. మా అమ్మకే మరో ముగ్గురు కొడుకులు పుడితే పరిస్థితులిలా వుండేవి కాదా ?"

"కానీ అప్పుడు నీ కష్టాల్ని పంచుకోటానికి కనీసం మరో నాలుగు ప్రాణాలైనా వుండేవి..."

"ఇప్పుడు మాత్రం లేవనెందుకనుకోవాలి ? రోజులు గడిచినకొద్దీ పిన్ని మారుతుందన్న ఆశ నాకుంది. మీరు మాత్రం తొందరపాటు మాటలతో ఆమెని బాధపెట్టకండి."

బలరామయ్యకు యిష్టంలేకపోయినా శమంత ఉద్యోగంలో చేరక తప్పలేదు.

మొట్టమొదట వద్దన్నా, సంసారమంతా ఆమె రెక్కలమీదనే నడవాలని గుర్తించిన బలరామయ్య, ఆ సంపాదనని అంగీకరించక తప్పలేదు.

6

బుద్దెరిగిననాటినించీ తల్లి ప్రేమ ఎఱుగకుండానే పెరిగింది శమంత. తను చేసిన ఏ పనీ తల్లికి ఎందుకు నచ్చదో ఆ చిన్నిబుర్రకు అర్థమయ్యేదికాదు. తనకి నాన్నతప్ప మరో ఆత్మబంధువు లేడనిపించేది ఆ పసిహృదయానికి.

ఎప్పుడూ బయటే వుంటూ, ఎప్పుడోతప్ప యిల్లు చేరని బలరామయ్యకి సావిత్రి కూతుర్ని పెట్టే బాధలు తెలిసేవికావు — అంతగా. చెప్పుకునే మనస్తత్వమూ శమంతకి అలవడలేదు.

తండ్రి ఏనాడైనా తనమీద హద్దులుమీరిన ప్రేమను ప్రదర్శించాడా, ఆరోజు యింట్లో పినతల్లివల్ల జరిగే రభసకి అంతు వుండేదికాదు.

'దేవుడా ! మా నాన్నకి నామీద ప్రేముంటే వుండుగాక ! అది యింతగా ప్రదర్శితంకాకుండా నన్నా చెయ్యరాదా ?' అని ప్రార్థించుకునేది మనసులోనే.

తమ్ముళ్లు కూడా ఆమెతో ఆటలకు వచ్చేవారు కాదు. ఆమె వారింట ఓ పనిమనిషిలా కనిపించేది వాళ్లకి. చిన్నవాటినుంచీ తల్లి పెంపకం ప్రభావం అది !

వాళ్లేలా చూసినా, ఏం చేసినా ముద్దులొలికే ఆ ముఖాలు చూస్తే, మాటలు వింటుంటే, ఆమెకి వాళ్లతో వైరం సాధించాలనో, కసి పెంచుకోవాలనో తోచేదికాదు. వాళ్లేం చేసినా 'చిన్నతనపు చిలిపిచేష్ట'ల్లాగే తోచేవి.

అలాటి పరిస్థితుల్లోనే బాల్యాన్ని గడిపి, యౌవనంలోకి అడుగిడింది శమంత. ఆమె కాలేజీలో వుండగానే తండ్రి రిటైరయ్యాడు. ఇంట్లోని ఆర్థిక పరిస్థితులు నానాటికీ దిగజారటం గ్రహించాక, తండ్రి చేస్తున్న ప్రయత్నాలు ఆమెకి అర్థరహితంగా కన్పించాయి. ఉన్నపాటున ఆయనచేత వున్న కాస్త పొలమో, యిల్లో తాకట్టు పెట్టించి, పెళ్లి చేసుకు తనదారి తను చూసుకోవటం అమానుషంగా తోచింది.

తండ్రిని బలవంతాన ఒప్పించి, దొరికిన ఉద్యోగంలో చేరిపోయింది. శమంత ఉద్యోగంలో చేరినప్పట్నుంచీ, ఆర్థిక పరిస్థితులు కొంత మెరుగుపడి, ఆమెకు కాస్త మానసిక స్వాంతన కలిగించాయి.

అప్పుడప్పుడు తండ్రి తన వివాహం గురించి గొడవ చేయటమూ, ఆమె మాట తప్పించి లేచిపోవటమూ మామూలైపోయింది.

సావిత్రికి మాత్రం శమంత యిలా ఉద్యోగం చేస్తూ, వుండిపోవటమే సంతోషంగా వుంది. ఆమె వివాహం చేసుకు వెళ్లిపోతే, తమకి ఆర్థిక సహాయమూ పోతుంది — తనకి చేయి ఆసరా దూరమౌతుంది.

ఆట్టే చీకూ, చింతా లేకుండా రోజులు గడిచిపోతున్నాయి. కానీ, పెద్దతమ్ముడే ఆమెకు కాస్తో, కూస్తో విచారాన్ని కలగచేస్తున్నాడు. ఏళ్లు మీదపడుతున్నా అతడికి చదువుమీద శ్రద్ధ

(30 వ పేజీ చూడండి)





''సిసో జాలీ''లో మోహన్, లక్ష్మి

క్లయిమాక్స్‌కు లక్ష !

ప్రముఖ వ్యాపారస్తుడు సీజర్ సమర్పించు మారుతీ ప్రొడక్షన్స్ వారి ''బాబు'' వర్ణ చిత్రం గూర్చి వ్రాయాలంటె, ఒక ప్రత్యేక వ్యాసం రాయొచ్చు. ఎన్నో ప్రత్యేకతలు వున్న చిత్రంగా ''బాబు''ను పేర్కొనవచ్చు.

క్లయిమాక్స్ చిత్రీకరణకు మాత్రం లక్ష ఖర్చయింది. ఇదివరకు చూడనివిధంగా పతాక సన్నివేశం వున్నది. ఒళ్ళు జలదరించే విధంగా, గగుర్పాటు కలిగించే విధంగా క్లయిమాక్స్ తీయబడింది.

''బాబు'' చిత్రాన్ని చూచిన ప్రతి ప్రేక్షకుడు విదేశీ చిత్రమా అనక మానడు. ఈ చిత్రం కలిగించే రుచి ఎటాటిదంటె ... నలభీమపాకం బోలినది.

ఈ చిత్రానికి మొదటి హీరో దర్శకత్వం నెరపిన రాఘవేంద్రరావు. అడుగడుగునా ఆయన ప్రతిభ కనిపిస్తుంది. మాట, పాటలను రాసినది ఆత్రేయ అవడంచేత, ఆ రెండూ గొప్పగా వుంటాయని రాయ పనిలేదు. సంగీతం సుమధురంగా వుండేట్టు, చక్రవర్తి శ్రద్ధ తీసుకొన్నారు. ఛాయాగ్రహణాన్ని విన్సెంట్ నిర్వహించారు.

నటీనటు లందరూ మేటివాళ్లే అయినా, శోభన్, వాణిశ్రీ, లక్ష్మిగార్ల నటన 'ఏ' వన్ అని చెప్పాలి. ఈ చిత్రానికి ఎ. ఎల్. కుమార్ నిర్మాత. లక్ష్మి రిలీజ్.

★ సినిమా విశేషాలు ★

పుట్టినరోజు కానుక !

ఆంధ్రుల అభిమాన కథానాయకుడు, పురాణ పాత్రలకు ప్రసిద్ధుడు, సాంఘిక సేవా పరాయణుడు అగు నందమూరి తారకరామారావు మే 28 న పుట్టారు. ఆయన మెట్టినింటికి వచ్చి యిరవై ఎనిమిది ఏండ్లు అయింది.

''నటరత్న'' యిన్ని సంవత్సరాలలో ఎన్నో వైవిధ్యం వున్న పాత్రలను పోషించి, అన్నిటా తన విశిష్టతను చూపెట్టారు.

ఈ ఏడు రామారావుగారి పుట్టినరోజు కానుకగా అనిల్ కంబైన్స్ వారి ''సంసారం'' వర్ణ చిత్రం విడుదలవుతుంది. ఇది ''ఫక్తు'' ఫామిలీస్ చూడదగిన చిత్రం.

అఖిల భారతంలో గట్టి దర్శకుడు అని పేరు గాంచిన తాతినేని ప్రకాశరావు కథ రాసి, దర్శకత్వం వహించి, నిర్మించిన ''సంసారం'' చిత్రం ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రతి కుటుంబ సభ్యుడు చూడదగిన కథను గొనియున్నది. ఈ చిత్రంలో ''నటరత్న'' నటన ''ఏ'' వన్. మిగతా పాత్రలను జమున, జగ్గయ్య, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, రోజారమణి, జయసుధ, శేఖర్ పోషించారు. ఎస్. వెంకటరత్నం, చంపతిరావు, కృష్ణారావు, శంకర్, భమిడిపాటిలాంటి వుద్దండులు సాంకేతిక శాఖలను నిర్వహించారు. ఈ చిత్రానికి టి. ఎల్. బాబు నిర్వాహకుడు; పాణి సహాయ దర్శకుడు.

ఆదిత్య చిత్రలో నూతన గాయకుడు

ఆర్టు డైరెక్టరు రాజేంద్రకుమార్ సమర్పించు ఆదిత్య చిత్ర వారి ''బంగారు పతకం'' వర్ణ చిత్రానికిగాను ఆచార్య ఆత్రేయ ఒక విప్లవాత్మకమైన గేయాన్ని రాశారు. అదేమిటన.

కాలం కాదు; కర్మకాదు;
విధి వ్రాసిన వ్రాత కానేకాదు;
మనిషే మనిషికి ద్రోహం చేశాడు; అది
విధి నెత్తిన తానే రాశాడు.'' — ఈ పాటను పాడగల కంఠం స్వర్గీయ ఘంటసాలకు మాత్రమే వున్నదనుకొన్నాను. ఆయన వాయిస్‌ను బోలిన




''బాబు''లో ఒక దృశ్యం

గుంటూరు అని తెలిసింది. ''సంగీత సామ్రాట్'' రాజేశ్వరరావుకు యితగాడి వాయిస్ నచ్చింది. గడుసరి దర్శకుడు దాసరికి విల్సన్ వాయిస్‌పట్ల సదభిప్రాయం వున్నది.

''బంగారు పతకం'' చిత్రంలో ''నటరత్న'' ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణ. ముఖ్య పాత్రలను జమున, మంజుల, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, ధూళిపాళ, నాగేష్ పోషిస్తు న్నారు.







''భారతంలో ఒక అమ్మాయి''లో మురళీమోహన్, జయమాలిని



''మాయా మచ్ఛీంద్ర''లో రామకృష్ణ, ధనశ్రీ

రామకృష్ణకు బలి వేషం

కాలం కలిసివచ్చేప్పుడు, అన్నీ బాగా జరుగుతాయి. కన్నడంలో మకుటం లేని మహారాజుగా రాజకుమార్‌కు పేరు వున్నది. ఆయన ధరించిన పాత్ర రామకృష్ణకు వచ్చిందంటే, ఎంత అదృష్టవంతుడై యుండాలి.

పైగా వాణిశ్రీతో రామకృష్ణ కలిసి నటిస్తున్నాడంటే, కాలం మంచి దశను సూచిస్తున్న దనేగా భావం.

పి. వి. ఎమ్. కుమరన్, మురుగన్‌గార్ల దర్శకత్వంలో ''పూజ'' వర్ణచిత్రం సర్వాంగ సుందరంగా తయారవుతున్నది. ఈ మధ్య ఒక ప్రముఖ వ్యాపారస్తుడు ''పూజ'' రష్ చూసి చెప్పిన మాటలను పాఠకులకు తెలుపుతాను.

''**రామకృష్ణ** ఎంత చక్కగా చేశాడు. కుమారి **మంజుల తెలుగులో** పెద్ద హీరోయిన్ కాగలదు. **ఆగనటి ముందు** ఎవరూ ఆగలేరు. ఇక సావిత్రి, కాంతారావు గూర్చి వేరే చెప్పాలా'' అంటూ దర్శక ద్వయాన్ని గూర్చి గొప్ప కామెంటు చేశారు.

''పూజ''కు నంది రచనను, రాజన్—నాగేంద్ర సంగీతాన్ని సమకూరుస్తున్నారు. విజయా విడుదల.



''బలిపీఠంలో'' ఒక దృశ్యం	***	''వైకుంఠపాళి''లో శారద



విల్సన్ ఆత్రేయ పాటకు పూర్తి న్యాయం చేశాడు.

ఇంత మంచి వాయిస్‌ను గొన్న విల్సన్‌ది

ఈ చిత్రానికి దుద్దు వెంకటేశ్వరరావు, మహేష్ నిర్మాతలు.

బి. వి. కి కొత్త బాధ్యత !

ఇంతవరకు దర్శకుడుగా పేరెన్నికగన్న బి. వి. ప్రసాద్ రెండు కొత్త బాధ్యతలను చేపట్టారు. పాట రాయడం ఒక బాధ్యత; వేషం వెయ్యడం మరొక బాధ్యత. ఈ సంఘటన యస్. పి. ఫిలిమ్స్ వారి ''రాము—సోము' వర్ణ చిత్రంలో జరిగింది.

యస్. పి. ఫిలిమ్స్‌కు కర్నాటి పెద్ద వెంకయ్య అధినేత. ''రాము—సోము''గా రంగనాథ్, గిరిబాబు నటిస్తున్నారు. ఈ చిత్రానికి బి. వి. ప్రసాద్ కథను, సినిమా అనువాదాన్ని సమకూర్చారు.

ఈ చిత్రానికి గోపి మాటలను, పి. ఎస్. ప్రకాష్ ఛాయను, పూర్ణచంద్రరావు సంగీతాన్ని నిర్వహిస్తున్నారు.

వర్ధమాన నాయిక ప్రభ ముఖ్య భూమికను ధరిస్తున్న ''రాము—సోము'' లో రమాప్రభ, సుకుమారి, ఆనందమోహన్, కె. వి. చలం సహాయ పాత్రధారులు.

దర్శకుడు బి. వి. రాసిన పాటయొక్క మొదటి రెండు వాక్యాలను వ్రాస్తాను.

''నాలుగు కనులూ నాపైనా
నా కనులూ మనసూ నీపైనా



''రాముని మించిన రాముడు''లో ఒక దృశ్యం

సినిమా

నిర్మాత కోరిక !

''దే. ఇ. చె'' చిత్ర నిర్మాత గోవిందరాజుకు మూడు కోరికలు వున్నాయి. ఎప్పటికయినా నాగేశ్వరరావుగారితో చిత్రం నిర్మించడం. శోభన్ బాబు గారితో స్నేహం చెయ్యడం, ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత రాఘవ అడుగుజాడల్లో నడవడం.

ప్రిన్స్ విజయ్ ధ్యేయం ఏమిటి ?

నవత చిత్రా ఎంటర్ ప్రైజస్‌వారి వర్ణ చిత్రం ''రక్త సంబంధాలు'' రాబోయే రోజుల్లో రాజయోగ చిత్రంగా ప్రజలచేత ఆశీర్వదించబడే విధంగా, దర్శకుడు మల్లికార్జునరావు రూపొందించారు.

ఈ చిత్రంలో ప్రిన్స్ విజయ్ పాత్రను కృష్ణ గొప్పగా పోషించారు. తన కుటుంబానికి అన్యాయం చేసిన వ్యక్తిని గురిచూసి, గుణపాఠం నేర్పిన విజయ్‌గా కృష్ణ నటన థ్రిల్లింగ్ అని చెప్పొచ్చు.

శృంగార దృశ్యాలకు కృష్ణ — మంజుల వుండ కొదవ ఏముంటుంది ? సెంటిమెంటల్ సీన్సు అంటారా... అంజలీదేవి వుండనే వుంది. హాస్యం కోసం రాజబాబు, విలనీకి సత్యనారాయణ ఆ రసాలలో ప్రవీణతను ప్రదర్శించారు.

సహాయ భూమికలను నంద్రమోహన్, త్యాగరాజు, పండరీబాయి, కాంతారావు, గిరిబాబు, లత ధరించారు.

''రక్త సంబంధాలు'' కథను, మాటలను మహారథి రాశారు. ప్రతి దృశ్యం రక్తికట్టే విధంగా ఆయన రచన సాగింది.

సంగీతానికి సత్యం, ఛాయాగ్రహణానికి స్వామి అధినేతలైయుండ, ఫలితం గూర్చి దిగులేల ?

ప్రతి ప్రేక్షకుడు తనకు వర్తించే కథగా ''రక్త సంబంధాలు''ను భావిస్తాడు. అలా చేశారు, మల్లికార్జునరావు.

''అన్నదమ్ముల కథ''లో ఒక సన్నివేశం




దేవుడు ఇచ్చిన చెల్లెలు !

రాజశ్రీ కథ ఇచ్చి, మాట పాటలు రాస్తూ, దర్శకత్వం నిర్వహిస్తున్న చిత్రానికి ''దేవుడు ఇచ్చిన చెల్లెలు'' అని పేరు పెట్టినట్టు శ్రీ విజయలక్ష్మి నరసింహ ప్రొడక్షన్స్ అధినేత గోవిందరాజు చెప్పారు.

ఈ చిత్రానికి సత్యం సంగీతాన్ని, బాలు కూర్పును, సోమనాథ్ కళను, మధుసూదన్ ఛాయను నిర్వహిస్తున్నారు.

కథానాయకుని పాత్రను రామకృష్ణ పోషిస్తున్నారు. పొట్టకోసం అయిదురూపాయలు కొట్టేసే దొంగగా ఆయన నటిస్తున్నారు. ఆయన మనసును దొంగిలించే మగువగా మమత నటిస్తున్నది. హీరోకు దేవుడు ఇచ్చిన చెల్లెలుగా 'చల్లనితల్లి' సుమిత్ర నటిస్తున్నది.

''దేవుడు ఇచ్చిన చెల్లెలు'' చిత్రం షూటింగు ఏప్రిల్‌లో ప్రారంభమవుతుంది.


డాక్టర్లు అంటున్నారు
3 నెలలు దాటిన తరువాత మీ బిడ్డకు సంపూర్ణ పెరుగుదలకు కావలెను ఘన ఆహారం.
ఫారెక్స్
పెరుగుచున్న మీ బిడ్డకు ఫారెక్స్ ఏమి సమకూరుస్తున్నదో చూడండి. సులభంగా జీర్ణమయ్యే ప్రొటీన్; ఇంకా విటమిన్, కాల్షియమ్, ఐరన్ మరియు కార్బోహైడ్రేట్స్.
3 నెలల నుంచి 3 సంవత్సరముల వరకు
మీ బిడ్డకు పెరుగుదల కోసం కావలెను ఫారెక్స్
బిడ్డ వయస్సు
ఫారెక్స్ ఎంత ఇవ్వవలెను
3 — 6 నెలలు
1 — 2 టీ చెంచాలు, రోజుకు రెండు సార్లు
6 — 9 నెలలు
3 — 4 టీ చెంచాలు, రోజుకు మూడు సార్లు
9 నెలలు — 3 సంవత్సరాలు
4 — 6 టీ చెంచాలు, రోజుకు నాలుగు సార్లు
మీ ఫారెక్స్ చిన్న పుస్తకం ఉచితంగా 25 పైసల తపాలా బిళ్లలను డిపార్ట్‌మెంట్ A-5, పోస్టు బాక్స్ నం. 16558 బొంబాయి-400 025కి పంపి తెప్పించుకోండి.
(ఏ భాషలో కావాలో వ్రాయండి.)
గ్లాక్సో వారి
ఫారెక్స్®
సంపూర్ణ పెరుగుదలకు మీ బిడ్డ యొక్క
మొట్టమొదటి ఘన ఆహారం



"ఆడవాళ్లూ అపనిందలు"లో
కృష్ణంరాజు, జయంతి

సినిమా

దాసరి చేస్తున్న సాహసం

ప్రజలలో కావలసినంత పలుకుబడిని ఆర్జించిన దర్శకుడు దాసరి నారాయణరావు ఒక సాహస కార్యానికి వుపక్రమించారు.

ఈమధ్య ఒక మధ్యాహ్నం నన్ను న్యూటోన్ స్టుడియోకు రమ్మంటె వెళ్లాను. ఆ రోజు కెమెరా ముందు కొత్తవాళ్లు డజనుమంది కనిపించారు.

"ఈరోజు మేకప్ టెస్టు, వాయిస్ టెస్టు, కెమెరా టెస్టు చేయిస్తున్నాను. వచ్చే రిజల్టు తృప్తికరంగా వుంటె, యీ కొత్తవాళ్లతో 'స్వర్గం — నరకం' చిత్రాన్ని నిర్మించ నిర్ణయించాను", అన్నారు దాసరి.

శ్రీ లక్ష్మీనరసింహా ఫిలింస్ నిర్మిస్తున్న "స్వర్గం—నరకం" చిత్రానికి దాసరి అన్నీనూ. ఆయన తీసుకునే ఏ నిర్ణయానికయినా సుముఖంగా వుంటారు, నిర్మాతలు మావుళ్లయ్య, భాస్కరరావు మరియు రామతారకమ్. నిర్వహణాధిపతి దిడ్డి శ్రీహరిరావు కాదంటారా?

ఆనాడు అదుర్తి వలె, యీనాడు దాసరి ధైర్యం చేస్తున్నందుకు అభినందించడం పరిశ్రమ ధర్మమైతే, చిత్రాన్ని ఆదరించడం ప్రేక్షకుల కర్తవ్యం కావాలి. అప్పుడే పరిశ్రమలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి.

నెప్టా 11వ వార్షికోత్సవంలో
పాల్గొంటున్న శారద, చలం



భాస్కరరావు క్రొత్త చిత్రం

నటసామ్రాట్ (అక్కినేని) తో చిత్రం (ప్రేమలు—పెళ్ళిళ్ళు) నిర్మించి, మంచి చిత్రమే తీశాడనిపించుకున్న దగ్గుపాటి భాస్కరరావు మరో చిత్రాన్ని నిర్మించే సన్నాహాలు పూర్తిచేశారు. మాదిరెడ్డి సులోచన వ్రాసిన "భిన్న ధృవాలు" నవల పై చిత్రానికి మూలం అన్నారు భాస్కరరావు. సినిమాకు వలసిన మార్పు, చేర్పులు చేసి, స్క్రిప్ట్, దర్శకత్వం బాధ్యతలను క్వాలిటీ దర్శకుడు పి. లక్ష్మీదీపక్‌కు అప్పగించారు. సరస సంభాషణలు వ్రాయ సత్యానంద్‌ను, శ్రావ్య సంగీత మీయ సత్యంను, తదితర శోభలైన ఛాయకు రామకృష్ణను, కళకు జి. వి. సుబ్బారావును ఎన్నుకున్నారు.

ఇక తారల విషయానికొస్తే, రామకృష్ణకు జంటగా ప్రభను, కుమారి శ్రీదేవి, కాంతారావు, పి. ఆర్. వరలక్ష్మి, ప్రభాకరరెడ్డి, జి. వరలక్ష్మి, మరియు ఓ సీత కథ ఫేమ్ దేవదాస్‌ను సహాయ భూమిక వేషధారణలకుగానూ ఎన్నుకున్నట్లు చెప్పారు దగ్గుపాటి.

అన్నపూర్ణా సంపిణీ చేసే ఈ చిత్రం షూటింగు ఏప్రిల్ ఇరవై ఆరు నుంచి నిర్విరామంగా జరుగుతుంది. "భిన్నధృవాలు" నవల ఎందరి పాఠకులనో వోలలాడించింది. ఆ నవల ఆధారంగా తయారౌతున్న అనంతలక్ష్మీ కంబైన్స్‌వారి "ఈ కాలపు పిల్లలు" చిత్రం గూడా బహుజన ప్రియమయ్యేలా రూపొందాలని ఆశించవచ్చు.

— శ్రీనివాస్



"సంసారం"లో రామారావు, రోజా రమణి

డాక్టర్ సలహాలు

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

బి. ఎల్. బి. — పిఠాపురం

నా వయస్సు 18 సం.లు. నాకు 4 నెలలుగా ఊపిరితిత్తులు బరువుగా వున్నట్లు తోచుచున్నది. జలుబు ఎక్కువగా నున్నది. శ్లేష్మము పోవుచున్నది. ఈ రోగం పోవుమార్గము తెలియచేయగోర్తాను.

★ ఇలా దీర్ఘకాలంగా దగ్గు, కఫం వస్తున్నప్పుడు, నెత్తురు పరీక్ష, కఫం పరీక్ష, ఎక్స్‌రే మొదలయినవి తీయించుకోవటం చాలా అవసరం. రోగాన్ని నిర్ణయించిన తర్వాత వైద్యం చెయ్యటం మంచిది. మీరు వ్రాసిన లక్షణాలను బట్టి — 'ఇస్నోఫీలియా', లేక 'ప్లూరెసీ' గాని అయి ఉంటుందని నా అభిప్రాయం.

కె. వి. — మద్రాసు

నాకు చాలాకాలంగా, దగ్గు, ఆయాసం వస్తూవున్నాయి. ప్రతి సంవత్సరమూ దాదాపు 4, 5 నెలలపాటు యీవిధంగా బాధపడవలసి వస్తోంది. వానాకాలంలో మొదలవుతాయి. దగ్గు, ఎక్కువగా ఆయాసం వచ్చినప్పుడు చెమటలుపోసి, ప్రాణం పోయేంత పరిస్థితి అవుతున్నది. దీనికి తగిన నివారణోపాయము ఏమిటి ?

★ మీరు వ్రాసిన లక్షణాలను బట్టి — ఈ రోగం 'ఆస్తమా' అని నిర్ధారణగా చెప్పవలసివుంది. ఈ 'ఆస్తమా' అనేది, 'అలర్జీ' — అంటే శరీరానికి ఏదైనా వస్తువు, పదార్థము, గాలి పడనప్పుడు, శరీరంలో ఏర్పడే మార్పులు — వలననే అవుతుంది.

తాత్కాలిక ఉపశమనంగా, ప్రస్తుతం మందులు, మాత్రలు, ఇంజక్షన్లు వున్నా నిరంతరంగా ఈ రోగాన్ని పోగొట్టడానికి ఓపికగా 'డీసెన్సిటైజేషన్' అంటే శరీరాన్ని అలర్జీ కలిగించే వాటికి తట్టుకొనేవిధంగా మలచటం — కొన్ని కేంద్రాలలో అమలుపరచటం దృష్ట్యా — ప్రయత్నించడం మంచిది.

ఆర్. ఎస్. — ఏలూరు

నా వయస్సు 17 సం. లు. వక్షస్థలములో బిళ్లలు మాదిరిగా కట్టినవి. ఎడమవైపుననే ఈ మాదిరిగా వున్నది. బాగా కదల్చటానికి వీలుపడేటట్లుగా కాయలాగా వున్నది. దీనికి ఏదైనా మార్గం చెప్పండి.

★ ఇలా వక్షస్థలములో కాయలాగా గుండ్రంగా, కదులుతూవున్నదాన్ని — "ఫైబ్రో అడినోమా ఆఫ్ బ్రెస్ట్" అంటారు. ఈ రోగానికి, శస్త్ర చికిత్స ద్వారా, ఆ కాయవంటి దానిని తీసివేయటంమినహా, మందులు ఏమీ లేవు. ఈ శస్త్రచికిత్స చాలా తేలిక అయినది. అనవసరంగా భయపడవలసిన అవసరంలేదు. మీకు దగ్గరగావున్న ఆస్పత్రులలో శస్త్ర వైద్యులను కలుసుకొని, వారి సలహాప్రకారం, ఆపరేషన్ చేయించుకోవటం మంచిది. ఆపరేషన్ తర్వాత, చర్మంపైన గాటుకూడా చాలా చిన్నదిగానే వుంటుంది. అసహ్యంగా కనబడదు.

ఎస్. వి. — ఒంగోలు

మా పాపకి 6 స.ల వయస్సు. శరీరం అంతా చర్మంలో గజ్జికురుపులు వచ్చి చాలా రోజులయింది. ఎన్ని మందులు వాడినా తగ్గినట్లే తగ్గి తిరిగి వస్తున్నాయి. దీనికి తగిన నివారణోపాయం ఏమిటి ?

★ ఈ చర్మరోగాన్ని 'స్కేబీస్' అంటారు. ఇది "అకారస్ స్కేబియై" అనే క్రిములు లేక పురుగులు చర్మంలో ప్రవేశించటంవల్ల ఈ రోగం వస్తుంది. కురుపులు, దురద యీ రోగానికి ముఖ్య లక్షణాలు. ఈ రోగం వున్నవారికి — "బెన్‌జైల్ బెన్‌జో వేట్" అనే ఆయింట్‌మెంట్ లేక 'లోషన్' చర్మంమీద పైపూతగా వాడవలసి వుంటుంది. కాని, కొన్ని ముఖ్యమైన పరిస్థితులు గమనించాలి. చర్మాన్ని పూర్తిగా సీకాయపొడితో రుద్దిన తర్వాత, ఈ మందు పూయటం, దుస్తులను, పడక గుడ్డలను, వేడినీళ్లతో మరిగించటం, సబ్బు వాడకం తగ్గించడం చాలా అవసరం. ఈ రోగం వున్నవారితో కలసినవారి గుడ్డలుకూడా యిలాగే మరిగించిన తర్వాత వాడటం మంచిది.

ఎస్. ఎల్. — సిర్‌పూర్ కాగజ్‌నగర్

మా పాపకు 7 స.ల వయస్సు. మాటలు నత్తిగా వస్తున్నాయి. ఎన్ని వైద్యాలు చేయించినా అలాగే వున్నది. దీనికి ఏదైనా నివారణ వున్నదా ?

★ దీనికి 'స్పీచ్ తెరపీ' అవసరం. స్పీచ్ తెరపీ అంటే — మాట్లాడటానికి పనిచేసే కండరముల కదలికను సమన్వయింపచేయటమే ! దీనికి ప్రత్యేక శిక్షణ పొందినవారి, సహాయం చాలా అవసరం. ఇలా నిపుణులైనవారి సహాయం మన దేశంలో మైసూరులో దొరుకుతుంది.

మీరు, అక్కడ తప్పకుండా ప్రయత్నిస్తే తగిన ఫలితం ఉంటుందని నా అభిప్రాయం.



నమ్మూ నమ్మకపో

సేకరణ:- దూవలి సుబ్బలక్ష్మి

★ వ్రడంగి పిట్టలు ఆహారంకోసమే కాకుండా ఇతర వ్రడంగి పిట్టలతో సంభాషించడం కోసం ముక్కుతో చెట్లను పొడుస్తాయట.

★ ప్రపంచంలో పొడవైన రైలు మార్గం "ట్రాన్స్ సైబీరియన్ రైల్వే" సుమారు ఐదువేల మైళ్ళ పొడవు.

★ మనుష్యుల వ్రేలిముద్రలలో ఒకరికి ఒకరికి ఎంత తేడా వుంటుందో చిరుత పులుల చర్మంమీద గల మచ్చలలోకూడ అంత వైవిధ్యం వుంటుంది. [ఇది అన్ని జంతువులకు వర్తించవచ్చునట.]

★ ప్రాచీన గ్రీకుయోధులు రహస్య వార్తలను తెలియజేసేందుకు వారి "డాలు"ను సూర్యునివేపు త్రిప్పి -- ఆ మెరపుతో సంకేతాలను తెలియజేసుకొనేవారట.

★ పక్షి జాతిలో "హమ్మింగ్‌బర్డ్" మాత్రం వెనక్కికూడ ఎగురగలదు.

★ ప్రపంచంలో పొడుగైన వృక్షం అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో వుంది. దాని పేరు "రెడ్‌వుడ్". పొడవు 368 అడుగులు.

★ ఒంటె పది నిమిషాలలో సుమారు ఇరవై అయిదు గాలన్ల నీరు త్రాగుతుంది.

(47 వ పేజీ చూడండి)

పెరగటంలేదు పి యు సి నే పూర్తిచెయ్యలేక డింకీలు కొడుతున్నాడు పైగా అతడి సహవాసాలూ అంత మంచివిగా కనబడలేదామెకి అయినా చిన్నవాడే కనుక, బుద్ధి వికసించినకొద్దీ వాడే దారిలో కొస్తాడని వూరుకుంటోందామె. ఊరుకోక చేయగలిగిందీ లేదు తన పిల్లల్ని ఎవరినేమన్నా, కారణంగూడా గమనించకుండా దెబ్బలాటకు దిగుతుంది శమంతమీద సావిత్రి

అదెలా వున్నా, యీమధ్యే మళ్ళా బలరామయ్య ఆరోగ్యం వుండుండి తిరగబెడుతుండటమే ఆమెకు ఆందోళన కలిగిస్తోంది. చిరకాలంగా తమకి సహాయం చేస్తున్న డాక్టర్ కూడా డబ్బు కక్కుర్తికి లొంగిపోయి, అలక్ష్యంగా ప్రవర్తిస్తూండటంతో ఆమె ఆందోళన రెట్టింపయింది

అటువంటి పరిస్థితుల్లో ఆదిత్య పరిచయమూ, అతడు కేసుని చేపట్టటమూ ఆమెలో నవ్యానందాన్ని, కొత్త ఆశనీ చిగురింపజేశాయి

మొదట్లో పిన్నికి జడిసీ, పరాయి మగవాడు, అతడి బుద్ధి ఎలాటిదోనన్న భావంతోనూ అతడితో ముభావంగానే వున్నా, రోజులు గడిచినకొద్దీ అతడిలోని నైర్మల్య హృదయపుటందాలూ, అతడు తను యిచ్చినపాటి డబ్బు మాత్రమే పుచ్చుకొంటూ, సంపూర్ణ శ్రద్ధాసక్తుల్తో, మానవత్వంతో తండ్రికి ట్రీట్‌మెంట్ చేస్తూండటమూ ఆమె ముభావాన్ని కరగింపజేశాయి పిన్ని తిడుతుందేమో నన్న భావాన్ని కూడా విడిచి కృతజ్ఞతాపూర్వకమైన అభిమానంతో అతడితో మాట్లాడసాగింది

7

దాదాపు ప్రతి రోజూ సాయంత్రం వచ్చి, బలరామయ్యగారిని పరామర్శించి వెళ్లటం సాధారణ కార్యక్రమమైపోయింది ఆదిత్యకు. కేవలం రోగి — వైద్యుల సంబంధమే కాకుండా అంతకుమించిన అనుబంధమేదో చోటుచేసుకోసాగిందివాళ్ళిద్దరిమధ్యా.

శమంత — హేమంత

(23 వ పేజీ తరువాయి)

చిన్ననాడే తండ్రిని కోల్పోయి, ఆ ప్రేమకు నోచుకోని ఆదిత్యకు బలరామయ్యగారిని చూస్తుంటే, ఆయన దగ్గర కూర్చుని కబుర్లు చెప్తుంటే, అలౌకికమైన విశ్రాంతి ఏదో లభ్యమైనట్లనిపించేది కుర్రవాడైనా దురుసుతనం, డాక్టరయినా గర్వం, డబ్బున్నవాడైనా అహంకారం లేని ఆదిత్యమీద అభిమానం పెరిగింది బలరామయ్యగారిలో

సావిత్రికి మాత్రం ఎందుకో అతడంటే కిట్టలేదు. తండ్రీ కూతుళ్లిద్దరూ ఆ అపరిచితుణ్ణి అంతగా మర్యాద చెయ్యటం, అభిమానం ఒలకబొయ్యటం ఆమెకు నచ్చలేదు కానీ అతడు భర్తకు వైద్యం చేస్తున్నమూలాన — తన అభ్యంతరాన్ని తీవ్రంగా వెల్లడించలేక వూరుకుంటోందామె

ఆరోజు సాయంత్రం మామూలు వేళకే బలరామయ్యగారిని చూడటానికి వచ్చాడు ఆదిత్య మధ్య గదిలో అడుగు పెట్టిన అతడికి మంచంమీద బలరామయ్యగారి దర్శనం కాలేదు

'ఎక్కడికి వెళ్లారబ్బా' అనుకుంటూ పిలవబోతున్న అతడికి అంతలోనే అటుగా వచ్చిన సావిత్రి కనబడింది

"బలరామయ్యగారు లేనట్లున్నారే!" అన్నాడు ఆదిత్య, ఆవిడ నుద్దేశించి

"లేకేం బాబూ, తీరిగ్గా 'తోట'లో కూర్చున్నారు కూతురూ — ఆయనా. నేనంటే, యీ సంసారం యీదలేక యిరవైనాలుగ్గంటలూ సతమతమైపోతూ వుంటానుగానీ, ఆయనకేం బరువా? భారమా?"

విసురుగా అంది సావిత్రి, దొడ్డివైపు చూపిస్తూ

ఈ కొద్దిరోజుల్లోనే సావిత్రి ప్రవర్తన పసిగట్టిన ఆదిత్య, నిర్లిప్తంగా దొడ్డివైపు అడుగులు వేశాడు.

దొడ్లోకి అడుగు పెడుతూనే చటుక్కున ఆగిపోయాడు తండ్రీ కూతుళ్ళు ఏదో ఘర్షణ పడుతున్నట్లుగా మాట్లాడుకొంటున్నారు

" బాగా ఆలోచించే అంటున్నాను నాన్నా! ఏది ఏమైపోయినాసరే, నా కిష్టంలేదు అంతే!" విసురుగా అంటోంది శమంత

"ఆ తల్లికి తీసిపోని కూతురివి తయారయ్యావ్! మీరంతా త్యాగాలుచేసి ఉద్ధరించే వాళ్ళూ, మేము మీ త్యాగఫలితా లనుభవిస్తూ ఆనందించే స్వార్థపరులమూనూ?" అరిచాడు బలరామయ్య

"ఇందులో స్వార్థమూ, త్యాగమూ ఏమీ లేవు నాన్నా! నా వ్యక్తిత్వమూ, యిష్టమూ నిలబెట్టుకోవాలన్న నిశ్చయంతోనే చెబుతున్నాను నాకిప్పుడే పెళ్లి యిష్టంలేదు అందునా యీ పెళ్లి అసలిష్టంలేదు. అంతే!"

"ఇన్నాళ్లూ యిష్టమై, యిప్పుడెందుకు యిష్టంలేకుండా పోయిందీ అంటున్నాను ఏం ఆనందుకేం లోపముందని "

అప్పుడే వస్తున్న ఆదిత్యని చూస్తూనే గబుక్కున ఆపేశాడు బలరామయ్యగారు

"రా బాబూ! రా!" వగరుస్తూనే, లేచి కూర్చోబోయారు

"ఫర్వాలేదు మీరు పడుకోండి." అంటూ ఆయన్ని సమీపించాడు ఆదిత్య

"ఎలాగూ లోపలకు వెళ్లాల్సిందేగా" అన్నాడు బలరామయ్య

"ఎందుకు యిక్కడే పరీక్ష చేస్తాన్లెండి" అంటూ ఆ పక్కనేవున్న మరో అరుగుమీద కూర్చున్నాడు.

"అయ్యో. నువ్వు యిక్కడ కూర్చుంటున్నావా?"

"ఏం ఫర్వాలేదండీ! ఏమయిందిక్కడ?" చుట్టూ చూస్తూ అన్నాడు ఆదిత్య [ఇంకా వుంది]

వారఫలం

—మహేష్—

25-4-1975 శుక్రవారంమొదలు 1-5-1975 గురువారం వరకు

మేషం :— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు బాగుంటాయి. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయంచేస్తారు.

వృషభం :— వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది ప్రయోజనం గల వ్యక్తులను కలుసుకుంటారు. వారం ఆఖరులో అనవసరమయిన శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. శుభకార్యాల విషయములో అనుకూలత లభిస్తుంది.

మిధునం :— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పోటీవారితో మాటపట్టింపులు తగవు. అనవసరమయిన సందేహాలు కలుగుతాయి. నూతనవ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం:— స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

సింహం :— అధికారుల వద్ద జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కన్య :— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగించగలదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. నూతనవిషయాలను తెలుసుకుంటారు.

తుల.— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

వృశ్చికం :— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. వృత్తిలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకుంటారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

ధనుస్సు :— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో అధిక వ్యయం జరుగుతుంది. చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం :— మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో అనవసరమయిన శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కుంభం :— వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకుంటారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు—సంతోషకరమయిన సమాచారం అందుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం.— మీరు శ్రమపడినా, ఫలితం దక్కదు. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ఐఫిల్ టవర్

పారిస్‌లోని ఐఫిల్‌టవర్‌కి త్వరలో రిపేర్లు జరగబోతున్నాయని పారిస్‌లో అధికారులు ప్రకటించారు. దీనికి పెయింట్ పూయడం ఒక బ్రహ్మాండమైన పని. 30 మంది పెయింటర్లు నియమించబడతారు. 52 టన్నుల పెయింట్ అవసరమవుతుంది. ఐఫిల్ టవర్‌ని మొత్తం పెయింట్ చేయడానికి 3 ఏళ్ళు పడుతుందిట.

సీరియల్

రంగుల వల

పాలడుగు వెంకటేశ్వరరావు

'అతను ఈ వూళ్ళోనే ఒక డాక్టరు. ఎసిస్టెన్సు. అవసరంకోసం అతన్ని అతనికి తెలియకుండానే వుపయోగించుకోవటం జరిగింది. సుందర్రావుకీ అతనికీ ఏం సంబంధంలేదు'

'డాక్టర్ సుందర్రావుకి ఈ కుట్రలో ఎంత పాత్ర వుంది ?'

'పాపం అతనికేం తెలీదు అతను. నిర్దోషి. ఏదో ఎర్రగా బుర్రగా వున్నాడు. పాత్రధారణకి పనికొస్తాడనిపించాడు. వాడుకొన్నాను'

'చలపతిరావు ఎవరు ? -అతనికీ డాక్టర్ సుందర్రావుకీ ఏమిటి సంబంధం ?'

'వాళ్ళిద్దరికీ అసలు సంబంధమేంలేదు. చలపతిరావు హైద్రాబాద్‌లో డి. పి. ఐ. ఆఫీసులో ఒక గుమస్తా. బ్రోకరు నాకు బాగా పరిచయస్తుడు. అతను మంచి యాక్టరు కూడాను. అతనికి ఆ రోజుకి కొంత పారితోషికంఇచ్చి అతని నటనని ఉపయోగించుకోటం జరిగింది. ఆ లాల్చీ పంచా అన్నీ నేను కొని ఇచ్చినవే. వేళ్ళ వుంగరాలు గొలుసూ అన్నీ రోల్డు గోల్డువి. హోటల్ రూం కూడా నేను మాట్లాడిందే. అతను కేవలం తన పాత్రని నటించి, కిరాయి పుచ్చుకుని వెళ్ళిపోయాడు'

(గతసంచిక తరువాయి)

'ఆ డబ్బు ఏమయింది ?'

రాజారావు నవ్వాడు. 'డబ్బునేమంటారు ద్రవ్యమనిగదా. కనుక అది ఎప్పుడో కరిగి పోయింది.'

ఇదంతా ఇట్లా ఎందుకు చేసావు? ఏం ఆశించి నువ్వు ఇట్లా నీ మేనగోడలి బ్రతుకుని బండలు చేసావు ? మంచీ, చెడూ ఏమయేయి ?'

రాజారావు ఒక్క క్షణం ఆగేడు.

'ఇదే నీ ఆఖరి ప్రశ్న అనుకుంటాను.' అన్నాడు చలమయ్యని.

'కాదు యింకా వున్నాయి.'

'అయితే ముందు వాట్ని కానివ్వండి మయ్యా'

'సరే. ఇప్పుడు నువ్వు చేసిన పనికి నిన్ను పోలీసులకు పట్టించితే ఏంచేస్తావు ?'

రాజారావు చిర్నవ్వు నవ్వాడు. 'కానీండి. మీరే అల్లరి పాలవుతారు. నాకేం భయంలేదు. నేను అందుకు సిద్ధంగా వున్నాను బ్రదరిన్లా. నా ధ్యేయం నెరవేరింది, మీరు ఏంచేయ దల్చుకొన్నా అందుకు సిద్ధమే' అన్నాడు.

'ఏమిటి మీ ధ్యేయం ?'

'ఇదీ, నీ ఆఖరి ప్రశ్నా ఒకటే లనుకొంటూను. కనుక ఇప్పుడు నేను అడగనా ? లేక ఇంకా ఏమయినా ప్రశ్నలున్నాయా ?'

చలమయ్య తెల్లమొహం వేసాడు.

రాజారావు గబగబా లోపలికి వెళ్ళాడు. పెట్టె తెరిచి అడుగున వెతికి ఒక వుత్తరం పట్టుకొచ్చి చలమయ్యకిచ్చాడు ఇచ్చి చదవ మన్నాడు చదివి తెల్లమొహం వేసాడు, చలమయ్య !

'చదివావుగదా చలమయ్యగారూ. నలుగురూ వింటారు చెప్పు ఆ ఉత్తరం ఏమిటి ?' రాజారావు అడిగాడు

'ప్రేమలేఖ' చలమయ్య సమాధానం.

'ఎవరు ఎవరికి రాసింది ? అది.'

'మంజుల బోసుబాబుకి రాసింది.'

'ఎప్పుడు వ్రాయబడ్డది అది ?'

'క్రితం సంవత్సరం జనవరిలో.'


'అంటే ఏడాదిన్నర క్రితం వరకూ మంజుల బోసుబాబుని ప్రేమించింది. ఆ తర్వాత హఠాత్తుగా ఆమె మనసు మారింది. అందుకు కారణం నీకూ తెలుసా ?'

చలమయ్య తెల్లమొహం వేశాడు.

'పోనీ మీ అన్నకి తెలుసేమో చెప్పమనండి.' అన్నాడు రాజారావ్. భూషయ్య రోషంగా కదిలాడు 'చెపుతాను. నాకేం భయమా ? నేనే మంజులకి చెప్పాను. అంతస్తులు తగవని, ఉన్నవాళ్ళకి లేనివాళ్ళకి ఎక్కడా పొంతన కుదరటం అసాధ్యమని నచ్చచెప్పాను.' అన్నాడు భూషయ్య.

'నచ్చచెప్పటంకాదు. మారిపోని మనసు విరిచావు. కూతుర్ని మనసు చెడగొట్టి ఆట బొమ్మలా ఆడించావు. నా కొడుకు నీ ఇంటికి వస్తే అవమానించి పంపించావు. ధనమదం నీ చేత అలా చేయించింది. సర్వం డబ్బే అను కున్నావు. డబ్బునే నమ్ముకున్నావు. అందు వలన నీ కళ్ళు మూసుకుపోయినాయి. అందర్నీ తూలనాడావు. మదంతో ప్రవర్తించావు. అయిన వాడినని చేరవస్తే అవమానించి పంపించావు. ఇవన్నీ ఒక ఎత్తు. బోసుబాబుని అలా పంపించటం ఒక్క ఎత్తు. వాడు ఈతరం మనిషి. అభిమానమే ధనంగా బ్రతుకుతున్న వాడు. మనసు మర్యాదవున్నవాడు వాడు నీవల్లనా, మనసు విరిగి అయోమయంగా ప్రవర్తించిన నీ కూతురు వల్లనా, పెళ్ళే వద్దని భీష్మించుకొని మా కడుపుల్లో చిచ్చు పెట్టాడు. ఏదయినా తనదాకా వస్తేగాని తెలియదు. ఈనాడు నీ కూతురు బ్రతుకు

జరిగిన కథ 7 : మంజులను పెండ్లాడే ప్రయత్నంలో వచ్చిన బోసుబాబును భూషయ్యబావ అవమానించి పంపగా, అక్క కాంతమ్మను సంప్రదించడానికి తానే వస్తాడు రాజారావు. మంజులకి నచ్చిన డాక్టర్ సుందర్రావు భూషయ్యకి నచ్చుతాడు. సుందర్రావు అన్నయ్యతో మాట్లాడ్డానికి బయల్దేరి వెళతారు రాజారావు, భూషయ్యలు. హైదరాబాద్ వెళ్ళి, సుందరరావు మేనమామ చలపతిగారితో అన్ని విషయాలు మాట్లాడి సంబంధం ఖరారు చేసుకుంటారు. అన్నగారు చనిపోతే సుందర్రావు హైదరాబాద్ వెళ్ళాడంటూ కాలయాపన చేస్తున్న రాజారావుతో అమీ తుమీ తేల్చుకోవాలని భూషయ్య కుటుంబంతో సహా వస్తాడు. సుందర్రావుకి పెళ్ళయిందనీ, ఓ పాప అని తెలియటంతో క్రుంగిపోతుంది మంజుల.



తప్పక
చూడండి!

పడటంచూసి భరించలేక 'అలా అయిపోయావే? ఆనాడు అలాగు అవమానం పాలయిన నా కొడుకునిచూసి, అది వాడిలో తెచ్చిపెట్టిన పరిణామాన్ని చూసి మా గుండెలు ఎంతగా క్షోభించి వుంటవో వూహించగలవా?'' అన్నాడు రాజారావు.

'ఆ అవసరం నాకేమిటి?' అన్నాడు భూషయ్య పట్టుపడ్డ దొంగలాగ.

'అవును. అవసరంకోసం మనసులు విరిచి బ్రతుకులు పాడుచెయ్యటమేగా నీ అవసరం. పోన్లె టిట్ ఫర్ టాట్. ఇప్పటికయినా మించిపోయింది లేదు. పాత చొక్కా తీసి కొత్త చొక్కా తగిలించుకున్నట్టు, నీ కూతురి చేత మరో ప్రేమాయణం మొదలు పెటించు. పోయిందేముంది?'

భూషయ్య బిక్కచచ్చిపోయాడు.

'అయినా నీతో నాకేంటి? ఏనుగుకీ కుక్కకీ సాపత్యమా?' అని లోలోపలే గొణుక్కున్నాడు.


'సరే మీరడగటం అయిందా? నా ఆఖరి ప్రశ్నకి సమాధానం చెప్పండి మరి. మేం పోతాం?' అన్నాడు చలమయ్య అందుకుని. రాజారావు నవ్వాడు విచారంగా.

'చెప్పాను గదయ్యా పిచ్చి నాయుడూ! టిట్ ఫర్ టాట్. ఒక మనిషి కళ్ళు మూసుకుపోయి ధనమదంతో నా బిడ్డ జీవితాన్ని బండలు చెయ్యటాన్కి సాహసించాడు. ఆ పని చేసాడు కూడా. అదే ఆయుధాన్ని తిరిగి అతని బిడ్డమీద ప్రయోగించి నేను నా ప్రతీకారం తీర్చుకున్నాను. నమ్ముకున్న డబ్బు, ఆస్తిపాస్తులు అవసరానికి ఏ మాత్రం వుపయోగపడవు. మనిషి మనిషిమీద నమ్మకం పెంచుకోవాలి. మనిషినే నమ్ముకోవాలి. కాని ప్రాణంలేని, ప్రాణాలు తీసే ఈ డబ్బు వలన ఏం వుపయోగంలేదని ఆ డబ్బునే నమ్ముకున్న ఒక వ్యక్తికి ఋజువు చెయ్యదల్చుకున్నాను చేసాను.' రాజారావు ఆగేడు.

'భూషయ్యగారు చదువు సంధ్యలు లేని మనిషి. కనక ఆయన ప్రవర్తనవి నేను అర్థం చేసుకోగలను. కాని ఇన్ని తెలిసుండి ఇంతమాటలు చెప్పగలిగిన మీరు ఇటువంటి పనులు ఎందుకు చేసారో నాకు అర్థం కాకుండా వుంది' చలమయ్య వుక్రోశంగా అన్నాడు. రాజారావు నవ్వాడు.

'పిచ్చివాడా. చదువు సంధ్యలకి సంస్కారానికి సంబంధంలేదు సక్రమమయిన చదువుల్ల సంస్కారం కొంత మెరుగు దిద్దుకోవచ్చు. అంతే. అయితే ఈ ప్రపంచంలో జరుగుతున్న తప్పొడు పన్లన్నీ ఆ చేసేవాళ్ళకి తెలికనే జరుగుతున్నాయనుకోవటం పొరపాటు. మనిషిలో బలహీనతలు సందర్భాన్నిబట్టి ప్రకోపిస్తుంటాయి. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు మనిషిని ప్రభావితం చేస్తు వుంటాయి. వాట్ని జయిస్తే మనిషికి మనిషిగా అస్తిత్వం అనవసరం. కనుకనే జ్ఞానులూ, అజ్ఞానులూ కూడా తెలిసీ తెలియకా తప్పొప్పులు చేస్తూనే వుంటారు. అలాగే ఇప్పుడు నేనూ, మా బావాను. మరొక సంగతి పుట్టినప్పుడు మనిషిలో కొంత దైవాంశ వుంటుంది. అమాయకత్వం వుంటుంది. ఆ మనసు విచ్చుకున్న పువ్వులా వుంటుంది. అయితే వయసు పెరుగుతూన్నకొద్దీ ఆ అంశ క్రమక్రమంగా మాయమయి, కుచ్చితం మస్తిష్కాన్నాక్రమించి మలిన పూరితం చేస్తుంది అట్టి మలిన మనస్కులైన పెద్దల మీదే నేటి యువత తిరుగుబాటు. ఆ ధైర్యం లేనివారు గనుకనే బోసుబాబు, మంజులా నష్టపడ్డారు. ఇట్లా చెప్పుకుంటూ పోనిస్తే సాయంత్రం వరకూ వాగగలను. పంతుల్ని గదా! పోనీండి. వంట సిద్ధమయినట్లుంది. అందరూ లేచి కాళ్ళు కడుక్కొని రమ్మని ప్రార్థిస్తున్నాను. దేనిదారి దానిదే.' అన్నాడు రాజారావు.

సద్రున లేచాడు భూషయ్య.




"బాబు పొడుగ్గా, వెడల్పయిన బుజాలతో,
గట్టి, తెల్లని పళ్ళతో పెరుగుతాడు."
"ఎందువల్లనంటే, నేను
కాల్షియం-శాండోజ్
తీసుకుంటున్నాను గనుక"
మీ పసిపాప పళ్ళూ, ఎముకలూ మీరు గర్భిణితో ఉన్నప్పుడే తయారవటం మొదలౌతాయి. అప్పుడే పాపకు కాల్షియం అత్యవసరం. దానిని మీరే ఇవ్వగలరు. తేలికైన కాల్షియం-శాండోజ్ పద్ధతిలో.
రోజుకు మూడు పూటలు 2-4 బిళ్ళల చొప్పున కమ్మని, రాస్ప్బెరీ రుచి కలిగి విటమిన్లు సి, డి మరియు బి12తో పుష్టివంతం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్ళలను చప్పరించండి.
మీ పాప గట్టి పళ్ళూ, పటిష్ఠమైన ఎముకలూ కలిగినదిగా తయారు అవుతుంది. మీకు కాల్షియం లోపంగాని, కాళ్ళు పట్టటంగాని, కండరాల నొప్పిగాని ఉండదు.
శాండోజ్‌ను విశ్వసించండి—వారు ప్రపంచంలో శుద్ధమైన కాల్షియం తయారీ చేయడంలో ముందంజ వేసారు.
గర్భస్థ శిశువు యొక్క కాల్షియం అవసరాలు గర్భిణీ సమయంలో, ముఖ్యంగా చివరి 3 నెలలలో హెచ్చుగా పెరుగుతాయి. అందువలన తల్లులు అవసరమైనంత కాల్షియం శాండోజ్‌ను మొదటి నెల నుండీ తీసుకోవటం అవసరం.
28.0
1.8
0.048
1. 2. 3. 4. 5. 6. 7. 8. 9. నెలలు
SANDOZ
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
dCP/CS/9dTel

ఆ వెనుకనే నడిచింది కాంతమ్మ.

తరువాత చలమయ్యా, ఆకర్న మంజులని పట్టుకొని జానకి.

ఇంతలో లోపల్నుంచి నీలమ్మ పరుగెత్తుకు వచ్చింది.

'అయ్యో, అయ్యో, వంటయిపోయింది. ఏమిటది?' అంటు మొత్తుకుంది.

'నేను ఈ ఇంట్లో మంచినీళ్లు కూడా తాగను.' అంటు శపధం చేసాడు, భూషయ్య కాంతమ్మ బావురు మంది.

'వూరుకో అక్కా ఏంచేస్తాం? జాగ్రత్తగా వెళ్లిరండి.' అంటు అనునయించాడు రాజారావు.

మంజుల మొహం ఎర్రగా చేసుకొని అడిగింది. 'మామయ్యా, నాదొక సందేహం వుండింది.'

'చెప్పుతల్లీ' అన్నాడు రాజారావు, నవ్వి.

'నేను ఖమ్మంలో వున్నప్పుడు డాక్టర్ సుందర్రావునని నాకు ఫోను చేసిందెవరు' అంది.

రాజారావు విషాదంగా నవ్వాడు.

'పిచ్చితల్లీ. అది నేనేనమ్మా. నే నెవరి నయినా క్షమాపణ కోరుకోవలసివస్తే అది నీవే మంజు తల్లీ. చాతనయితే మీ మామయ్యని క్షమించు. లేకపోతే కసిదీరా శపించు. ఈ పాపిష్టివాడు ఎందుకైనా సిద్ధపడే వున్నాడు.' అన్నాడు.

'ఛీ'. అంటూ ఛీత్కరించి కొంగులో మొహం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది మంజుల.


'ఉంటాను బావా! వుంటా అక్కా. మంజుతల్లీ వుంటాను. చలమయ్యా, వుంటాము. ఎంత చెప్పినా వినకుండా భోజనం చెయ్యకుండానె పోతున్నారు ఇదేం బాగలేదు దేనిదారి దానిదే. ఏదో నాలుగు మాటలు అనుకున్నామని భోజనం మానేస్తామా? తప్పులు మనుషులు కాక మానులు చేస్తాయా?'

రాజారావు అంటు వుండగానె కారు సాగి పోయింది. అప్పుడు నీలమ్మ భర్తని ఆశ్చర్యంగా చూసింది రాజారావు కళ్లనిండా నీళ్లున్నాయి. అవి బొటబొటా కారి చంపల మీద చారికలు కట్టాయి.

నీలమ్మ ఆశ్చర్యంగా అంది. 'మీరు ఏడుస్తున్నారా?''

'అవును నీలా! ఏడ్పు నన్ను ముంచేస్తు వుంది. నువ్వయినా నాకు ఆసరాగ నిలువు.' అంటూ తూలి పడబోయాడు రాజారావు. పరుగునవచ్చి అతన్ని పట్టుకొని ఆసరగా నిలిచింది నీలమ్మ.

'నాకు తెలుసు నీలూ. నీ నోరు పెద్దది. అయినా మనసు అంతకన్న దొడ్డది.' అంటున్న రాజారావుని 'సర్లె వూరుకోండి' అని హెచ్చరించి నెమ్మదిగా లోపలికి తీసుకు వెళ్లింది నీలమ్మ.



18

ఆ వూళ్లో ఒక క్షణం నిలవబుద్ధి కాలేదు భూషయ్యకి.

వెంటనే బయలుదేరేరు.

ఆకలిదప్పులు సంగతి ఎవరికీ జ్ఞాపకంలేదు.

రాత్రికి రాత్రేవెళ్లి కొంపలో పడ్డారు.

భూషయ్య నోటినుంచి ఒక మాటాలేదు. అతను పదేపదే రాజారావు మాటల్ని మననం చేసుకున్నాడు. రాజారావు ఎంత గుండెలు తీసిన బంటు! ఎంత నిక్కచ్చిగా మాట్లాడేడు! ఇంతకీ–ఇంత జరిగినా తన నోరే మయినట్టు? ఒక్కమాటా మాట్లాడలేక పోయేడు! అంత గ్రంధం జరిపి పెద్ద పెద్ద కబుర్లు అతి సులువుగా చెప్పుకొచ్చేడు రాజారావు. మోసానికి గురయినా తనే అతన్ని ఏమీ అనలేకపోయేడు.

అందుకు కారణం వుంది.

తనూ మోసాన్ని చేయపోయేడు.

మోసానికి మోసం జరిగింది

రెంటికీ చెల్లు

అందుకే తన నాలుక లేవలేదు.

అవమానం, విషాదం, భయం తన మనసు నాక్రమించేయి.

మంజుల వారం రోజులు మంచం పట్టింది. ఆ వారం రోజులలోనూ చిక్కి సగమయింది. పిచ్చి చూపులు చూసింది. నెలపాటు వైద్యం జరిగేక తిరిగి మనుషుల్లో పడింది.

కొన్నాళ్లు ఇంట్లోనె మొహం దాచు కొన్నాడు భూషయ్య.

తర్వాత క్రమ క్రమంగా మనుషుల్లో తిరగటం మొదలుపెట్టేడు.

కాంతమ్మ కొత్తగా 'దిగులు' అన్న జబ్బుని మొహంలోకి తెచ్చుకుంది.

ఒకరోజు మంజుల తండ్రితో కదిపింది. 'ఇక నేను ఏలూరు వెళ్తాను నాన్నా పరీక్షలు దగ్గరపడుతున్నాయి. చదువుకోవాలి!' అంది.

ఆ మాటలకి భూషయ్య ఎంతో సంతోషించాడు.

'అట్లాగేతల్లీ. నేనేవచ్చి దిగబెడతాను. జరిగింది పీడకలలా మర్చిపో. ఈ ఏడుగాక పోతే పైఏటికి దీని బాబులాంటి సంబంధం తెస్తాను. దిగులుపడకు' అన్నాడు.

మంజుల గద్గదికంగా అంది 'నాన్నా.

నన్ను క్షమించండి. దయచేసి ఇక నా వివాహం ప్రసక్తి నాదగ్గర తేవద్దు.!'

'అదేమిటి తల్లీ !? మా ఆశలన్నీ నీమీదే వున్నాయి.'

'కావచ్చు నాన్నా, ఇక ఆ అవకాశంలేదు. మనసు మైనపు ముద్దగాదు. ఇష్టంవచ్చి నప్పుడు కావలసినట్లు మలుచుకోవటానికి. పగిలిన అద్దం తిరిగి పూర్వపు రూపం ధరించటం అసంభవం అంది మంజుల ఖండితంగా

'అదేమిటి ?'

'అవున్నాన్నా. ఇక ఆ మాట నా జీవితంలో తలపటాన్కి కూడా లేదు. నేను పెళ్లి చేసుకోను. చదువుకొంటాను. ఇక చదువే నా జీవితానికి చుక్కాని.' అంది. అని లోపలికి పరుగెత్తి మంచంమీదపడి చాలసేపు ఏడ్చింది. ఏడ్చి ఏడ్చి గుండెలు తేలిక అయాయి.

మంజుల మనసులో బోసుబాబు మెదిలాడు. అతని అస్పష్టమయిన రూపు, అతనితో తన బాల్య జీవితపు సంఘటనలు తలపుకి వచ్చాయి. అతని ఆరాధన గుర్తుకి వచ్చింది. ప్రేమపూరితమయిన అతని చూపులు జ్ఞాపకం వచ్చాయి అతని ప్రేమలేఖ జ్ఞప్తికి వచ్చింది. అప్పుడు తను పొందిన ఆనందం, ఆ తరువాత అతనికి తను రాసిన ప్రేమలేఖా తలపుకి వచ్చింది. ఆ తర్వాత తండ్రి పనిగట్టుకొని చేసిన బోధనా, చపల చిత్తంతో తను వలలోపడటం. అతిశయంతో గర్వంతో తను మనసులోని బోసుబాబు చిత్రాన్ని చెరిపి–బలవంతాన తుడిచేసి–డాక్టర్ సుందర్రావుమీద వ్యామోహం పెంచుకోవటం, ఆ తర్వాత జరిగిన సంఘటనలు ఒకటొకటిగా గుర్తు తెచ్చుకొంది. వలవలా ఏడ్చింది మరల.

ఇప్పుడు ఏడ్చి వుపయోగంలేదు.

మనసు మకిలిగా తయారయింది. బ్రతుకు టద్దం పగిలి ముక్కలయింది.

త్రుప్పుపట్టిన పనికిరాని అద్దంలాగ లయింది, హృదయం. జీవితం నేలను ఒలికిన పాలుమల్లె వృథా అన్పించింది.

బొట బొటా కారుతున్న కన్నీటిని తుడుచుకొని, చాలసేపు ఆలోచించి చివరికి మొండిగా ఒక నిశ్చయాన్కి వచ్చింది మంజుల.

ఆ తర్వాత ఒకటి రెండు రోజుల్లోనె మంజులని ఏలూర్లో దిగపెట్టి వచ్చాడు భూషయ్య.

రంగుల వల

19

కాలం పరుగెత్తుతుంది. తప్పదు. ఆవసరమయి అరిచి గోల పెట్టినా ఒక క్షణం నిలవదు. గిర గిరా తిరుగుతూ, రంగుల రాట్నంలా పరుగెత్తిపోవటం దాని లక్షణం. ఋతువులు మారుతాయి. వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చలి గజ గజ లాడిస్తుంది. ఎండలు మండుతాయి. చిగురులు తొడుగుతాయి. చక్రం గిర గిర తిరుగుతుంది.

రథచక్రం తిరుగుతూనె వుంటుంది.

పిల్లలు పెద్దవాళ్లు అవుతారు.

ముసలివాళ్లు మట్టిలో కలిసిపోతారు. కొంతమంది ముసలితనం రాకుండానే ఏదో

పాలబూరెలు

కావలసిన వస్తువులు

గోధుమపిండి—అరకేజి, పాలు తగినన్ని, ఏలకులు 4, ఎండు కొబ్బరి—పావు కేజి, నూనె— 1 కెజి.

చేయుటకు ముందు గోధుమ పిండిలో పాలు పోసి బాగా కలుపవలెను. అంటే గరిటజారుగా నుండవలెను. దానిని ఒకగంట నానినతరువాత ఎండు కొబ్బరి తురిమిన దానిని ఏలుకులు పొడివేసి పిండిని బాగా గరిటతో కలుపవలెను. ఆ తరువాత బాణలిలో నూనె వేసి బాగా కాగిన తరువాత, గరిటతో ఒక్కొక్కటి వేయవలెను. చూచుటకు బూరెలవలె పొంగి ఎంతో రుచిగా యుండును. వారం రోజులు నిలవయుండును

వై. లక్ష్మి రవీంద్ర. (కారంచేడు)

వచ్చి మట్టిలో కల్సిపోతారు. కొన్ని కొన్ని మార్పులు అనుకోకుండా జరిగి ఆశ్చర్యం కలిగిస్తాయి.

కాంతమ్మ చచ్చిపోయింది.

భూషయ్యకి కళ్లుపోయాయి. ఓడలు బళ్లవుతాయి. బళ్లు ఓడలు అవుతాయి.

భూషయ్య చలమయ్య పంచనుచేరి కాలం వెళ్లదీస్తున్నాడు. జానకిది మంచి మనసు. అందుకే ఆమె చల్లని పాలనలో కాలం వెళ్లదీస్తున్నాడు భూషయ్య. తీరిక అయినప్పుడు అన్నకి భగవద్గీత వినిపిస్తాడు చలమయ్య. రెండూ పండిన బ్రతుకులే.

రాజారావు రిటయిరయాక అనుకోకుండా అతని కాళ్లు పడిపోయేయి. నడవలేడు అన్నీ మంచంమీదే జరగాలి. నీలమ్మ అన్నీ చూసుకొంటుంది. అయినా అతనికి తృప్తిలేదు.

తన అసహాయతకి సిగ్గుపడతాడు. తన దీనావస్థకి దిగులుతో కృంగిపోతాడు. బలహీనత ప్రకోపిస్తుంది. నీలమ్మమీద అరుస్తాడు. తిడతాడు. బెదిరిస్తాడు. చివరికి ఏడుస్తాడు.

నీలమ్మ నిమ్మకి నీరెత్తినట్లు వుంటుంది. నిశ్చలంగా తనపని తాను చేసుకుపోతుంది. అతన్ని జాగ్రత్తగా కనిపెట్టి వుండి అన్నీ చూసుకుంటుంది. రాజారావుని ఆలోచనలు ముసురుతాయి. తలపులు గుండెల్లో కేతలు రేపుతాయి. గాయాల్ని కదుపుతాయి. మనసు పుండవుతుంది.

ఒక్కగానొక్క కొడుకు అతన్ని చూసుకోవాలని మనసు పరితపిస్తుంది. పశ్చాత్తాపంతో గుండెలు ఆర్ద్రమవుతాయి. తీరని కోరికలు బలహీనతల్ని బయట పెడ్తాయి.

భూషయ్య పుట్టెడు దుఃఖాన్ని దిగమింగలేదు. కక్కలేడు. లోలోపలే పరితపిస్తాడు. ఆశతో ఎదురుచూస్తాడు. నిరాశతో క్రుంగిపోతాడు. వైక్లబ్యంతో మండి మ్రగ్గిపోతాడు. జానకి చల్లని మాటలతో అతన్ని ఓదార్చాలని ప్రయత్నిస్తుంది. వీలయినన్ని విధాల భూషయ్యని సేదతీర్చాలని చూస్తుంది. పొలాలు గొడ్డుపోయాయి చూసేవాడు లేడు. కౌలుదార్లు వాటినుంచి వీలయినంత ఫలసాయాన్ని లాగచూస్తారు. వాటికి కొంతయినా పెట్టాలన్న దృష్టి వుండదు. దీపం లేని ఇల్లులా తయారయింది, ఒకనాడు భూషయ్య చొంగలు కార్చుకొంటూ ఘనంగా చెప్పకొన్న క్షేత్రవైభవం! ఆ తర్వాత ఇరవై సంవత్సరాల చరిత్ర ఇది!

20

ఆంధ్ర ప్రదేశంలో ఒక మారుమూలబస్తీ. ఆ ప్రాంతానికి విద్యావసరాలు తీర్చటానికి ప్రభుత్వం అక్కడ మూడేళ్ళ క్రితం ఒక కళాశాలని స్థాపించింది. దానికి నియమించబడిన ప్రిన్సిపాలు వున్నత విద్యావంతుడు. అతను ఎంతో శ్రమించి కళాశాలని ఎంతో అభివృద్ధి చేసాడు. కొత్త కొత్త శాఖలు పెట్టి ఆ సంస్థని సర్వ సమగ్రంగా తీర్చిదిద్దాడు. జూనియర్ కళాశాలగా ప్రారంభమయిన ఆ సంస్థ అనతి కాలంలోనే అన్ని హంగులూ తెచ్చుకుని డిగ్రీ స్థాయికి చేరుకొంది.

అందుకు కారణం ప్రిన్సిపాలేనని అందరూ అనటం. అతను సన్నగా పొడుగ్గా వుంటాడు. గాలికి పడిపోయేలా వుంటాడు. ఆ కళ్ళలో మెరుపు. నిర్మలత్వం. సాధుత్వం. మొక్క.

సరిక్రొత్తది

అత్యంత లాభదాయకమైన

బిజ్

సాటిలేని ఫలితాలనిచ్చే శుభ్రపరచే పౌడర్

ఒక క్రొత్త
500 గ్రా.
మీడియమ్ ప్యాక్
కేవలం
రూ. 1.75
మాత్రమే
(పన్నులు అదనం)





ఒక్క బిజ్ మాత్రమే క్రొత్త 500 గ్రా. మీడియమ్ ప్యాక్‌లో వస్తోంది. దాని వెల కూడ కేవలం రూ 1.75 (పన్నులు అదనం.) ఇంకా ఎక్కువ లాభం పొందాలంటే మొదట మళ్ళీ మళ్ళీ వాడదగిన ప్లాస్టిక్ డబ్బాలో వచ్చే బిజ్ కొనండి ఆ తరువాత దీని ఖాళీ డబ్బాలో అత్యంత లాభదాయకమైన 5-రిఫిల్ లేక 2-రిఫిల్ ప్యాక్‌లు తీసుకొని నింపండి మీ వంట యింటి సామాను, గాజు సామాను, [illegible], స్నానాల గదులు మొదలైన వాటిని బిజ్‌తో శుభ్రపరచండి అప్పుడు చూడండి దాని అపూర్వమైన తళతళ, దానితోపాటు పొందండి అద్భుతమైన లాభం

బిజ్ ఉత్పత్తి గోద్రెజ్

అద్భుతమైన శుభ్రపరచే పౌడర్—
అధికంగా ఆదా చేసుకునే అవకాశం!

CMGS-64 234 TL8

రంగుల వల

వాని ధీరత్వం, ఎట్టిదల అతని చూపులో ప్రతిఫలిస్తుంది. అతను ఎవర్నీ ఏమీ అనడు. కాని అందరికీ అతనంటే ఎంతో అభిమానం, వినయం, శ్రద్ధ. అతను పన్నెత్తి ఎవర్నీ ఒక పనిచెయ్యమని అనడు. అతను దగ్గర వుంటే చాలు అన్నిపన్లూ సక్రమంగా యథాప్రకారంగా జరిగిపోతాయి. అది అతని గొప్పతనం.

ఆ కళాశాలకి జిల్లామొత్తంలోనే ఎంతో పేరు! అదే ఆ కాలేజీ నిర్వాహకుల గర్వానికి కారణం.

ఆ రోజు తనే స్వయంగా కాలేజీకి వచ్చాడు, కాలేజి కమిటీ ప్రెసిడెంటు. తిన్నగా ప్రిన్సిపాలు రూంకి వెళ్ళి 'నమస్కారమండీ, ప్రిన్సిపాలుగారూ!' అని పలకరించాడు. ప్రిన్సిపాలు తలెత్తి చూశాడు. చిర్నవ్వు నవ్వి 'నమస్కారం రండి కూర్చోండి' అని ఆహ్వానించేడు.

ప్రెసిడెంటు తిన్నగా విషయంలోకి వచ్చాడు. 'నేను హైదరాబాదు నుంచి రాత్రే వచ్చాను.'

'ఏమిటండీ విశేషాలు?' ప్రిన్సిపాలు అన్నాడు.

'విశేషమే వుంది. అందుకే రెక్కలు కట్టుకు వచ్చాను. ఈ కాలేజిని ప్రభుత్వంవారు టేకు కున్నారు. ఎన్నాళ్ళనుంచో మేము చేస్తున్న ప్రయత్నం ఫలించింది!'

'అలాగా?'

'అవునండీ. మరో సంగతి మీకు బెజవాడ బదిలీ అయింది. మీ స్థానంలో ఒకావిడని వేశారు. పని తొందరలో వుండి హడావుడిగా వచ్చేశాను. చెప్పండి మీకు ఇక్కడే వుండాలని వుందా? వెంటనే వెళ్ళి ఆర్డరు 'కాన్సిలు' చేయిస్తాను.'

ప్రిన్సిపాలు నవ్వాడు.

'మీరు వెళ్ళిపోవటమయితే మా కాలేజీకి ఇష్టం లేదు. అయితే రాజకీయాల సంగతి మీకు తెలుసుగా. మంత్రివర్గ విస్తరణ జరుగబోతోందాయె! ఆ గొడవలో మునిగి నాకు క్షణం తీరలేదు!'

'చాల థాంక్సండీ. మీ అభిమానానికి కృతజ్ఞుడ్ని. అయితే నాకు ఆర్డర్సు కాన్సిలు చేసుకొని ఇక్కడే వుండాలని లేదు. ఆర్డరు ఆర్డరే. దాన్ని కాదని వేరే ప్రయత్నాలు చెయ్యటం నా ప్రిన్సిపుల్స్‌కి విరుద్ధం.'

'అవుననుకోండి. మేము కోరుకుంటున్నాం గదా?'

'కావచ్చు. నేను జీవితంలో 'డిటాచ్‌మెంట్' సూత్రాన్ని నమ్మి అనుసరిస్తున్న వాడ్ని. అపేక్షలు లేవు, అభిమానాలు లేవు. అనుబంధాల్ని పెనవేయనిచ్చేది లేదు. ఆశలు లేవు. వున్నదల్లా నిష్కామమయిన కర్తవ్యనిర్వహణే! ఇలా అంటున్నానని ఏం అనుకోకండి. ఒకరకంగా నేను సన్యాసిని. ఈ మార్గమే లేకపోతే నా జీవితంలో ఎదురయిన ఎదురుదెబ్బల్ని తట్టుకొని నిలవటం నాకు దుష్కరమయేది' అన్నాడు ప్రిన్సిపాలు.

ప్రెసిడెంటు ఆశ్చర్యంగా నోరు వెళ్ళబెట్టాడు. 'మీ మాటలు నాకు అర్థంకావటం లేదు. వస్తానండి. నాకు అర్జెంటుపని వుంది. వెళ్ళి వస్తాను' అంటూ లేచాడు. గుమ్మంవరకు వెళ్ళి సాగనంపాడు ప్రిన్సిపాలు.

* * *

ఆ రోజు కాలేజీలో హడావుడిగా వుంది. కొత్త ప్రిన్సిపాలు ఆ రోజు వచ్చి చార్జి తీసుకుంటారని తెల్సింది. స్టాఫులోను, విద్యార్థుల్లోను అశాంతిగా అలజడిగా వుంది.

పదిన్నరకి కొత్త ప్రిన్సిపాలు వచ్చి చార్జి తీసుకుంది.

అందరూ నాలుగంటకి పెద్దపార్టీ ఏర్పాటు చేసారు. సభ ఏర్పాటుచేసి పూలదండలు వేసి చాలా ఉపన్యాసాలు ఇచ్చారు. కొందరు పద్యరత్నాలు చదివారు. మరికొందరు గద్గదస్వరంతో బాష్పాంజలులిచ్చారు.

సభలో అవన్నీ వింటూ కూర్చున్న తెలుగు పండితులు, హిస్టరీ మాస్టరుతో గుసగుసగా అన్నాడు.

'మొత్తానికి అస్ఖలిత బ్రహ్మచారి పోయి, వృద్ధకన్య మనపాలబడింది.'

'అలాగా! నాకు తెలియదే!' అంటూ ఆశ్చర్యం ప్రకటించాడు హిస్టరీ.

'ఛార్జి హేండోవరప్పుడు అనుకోకుండా నేను అక్కడ వుండటం జరిగిందిలే. అప్పుడు వాళ్ళిద్దరి మధ్యా కొంతసంభాషణ జరిగింది. ఆవిడయితే కంట తడిపెట్టింది. మనవాడు మాత్రం చలించలేదనుకో.'

'అలాగా. ఏమి సంభాషణ జరిగిందట?' చెవులు రిక్కించాడు హిస్టరీ.

మొత్తానికి ఇద్దరిమధ్యా ఏదో గ్రంథం వున్నట్టు నా అనుమానం. ఆమె అతన్నికూడా ఇక్కడే వుండమని ప్రాధేయపడింది. ఎంతయినా స్త్రీ కదా. ఎంత వృద్ధకన్యయినా ఆ కోమలత్వం, సున్నిత మనస్తత్వం విడనాడ


మీ కాఫీని తియ్యగా చేసుకోడానికి
ఇదొక మార్గం
రికరీ ఇన్‌స్టెంట్‌ను కొనండి
FREE
ఉచితం
300 గ్రాముల
పంచదార
ప్రతి 175 గ్రాముల
డబ్బాతోను
FREE
300 gms
SUGAR
Ricory
INSTANT
HI-STRENGTH
FREE


10 హేవి మార్కు అగ్గిపెట్టెలు
ఉచితం
త్వరపడండి!
స్టాకులు
ఉండగానే
ప్రతి ఒక
50 గ్రాముల
రికరీ
ఇన్‌స్టెంట్ తో
Ricory
INSTANT
HI-STRENGTH
COFFEE CHICORY
రికరీ®
ఇన్‌స్టెంట్

లేకపోయింది మనవాడు మాత్రం షేక్స్‌పియర్ మొహం పెట్టాడు పోనీ అలా కుదరకపోతే తనే వెళ్ళిపోయి వేరేచోటుకి పోస్టింగు తెచ్చుకుంటానని అంది (బలిమాలింది?

'ఐ – సీ !'

'మనవాడు ఏం చలించలేదు ఆమె మొహం కన్నీటితో తడిసింది మనవాడు ఖండితంగా అన్నాడు 'మేడం ఇది కాలేజీ ప్లీజ్ డోంట్ మేక్ ఏ సీన్?' అని వృద్ధ కన్య మొహం తుడుచుకుని అతని ఆజ్ఞని అక్షరాల పాటించింది'

'ఐసీ ఇంతకీ మన కొత్త ప్రిన్సిపాలు పేరేమిటట?' హిస్టరీ కుతూహలంగా అడిగాడు

'మిస్ మంజులాదేవి ఎం ఏ పి హెచ్ డీ'

రంగుల వల

'చక్కని పేరు.'

'ఇంకో విశేషం విన్నావా? మిస్ మంజులా దేవి మనవాణ్ణి 'బాబా' అని సంబోధించ బోయింది. మనవాడు ఖండితంగా అన్నాడు 'మేడమ్. నా పేరు బోసుబాబు దయచేసి ఆ పేరుతోనే పిలవండి' అని. ఆమె తెల్లపోయి బిక్కమొహం వేసింది ఈ మగ వాళ్ళకి 'ఎటికెట్' తక్కువయ్యా అందులో మనవాడు పోతపోసిన శిలా విగ్రహమయ్యే. పోన్లే. అయినా మనకెందుకు? ఇవన్నీ పెద్దవాళ్ల విషయాలు మరల ఎక్కడా అనకయ్యా కొంపలు మునుగుతాయి'

హిస్టరీ తల వూపాడు.

స్టేజిమీద జనగణమన పాడుతున్నారు.

భారమయిన గుండెలతో మంజులాదేవి, శిలాసదృశమయిన మనసుతో బోసుబాబూ నలుగురితోపాటు మొహాలు క్రిందికి దించుకొని నిల్చున్నారు రెండు మొహాలు విషాదంతో నిండి మ్లానంగా వున్నాయి ఆ విషాదానికి కారణాలు వేరుకావచ్చు కాని, అవస్థ మాత్రం ఇరువురిదీ ఒకటే! [అయిపోయింది]

"అంకితము—
సాహితీ బంధువు
శ్రీ కుందేం మహాలక్ష్మీశ్వరరావు
ఫ్యాక్టరీల ఇనస్పెక్టరు గారికి
— రచయిత"

కృష్ణశాస్త్రి కవితా స్వర్ణోత్సవం

తేదీ మార్పు

అనివార్య కారణాలవల్ల కృష్ణశాస్త్రి సన్మాన మహోత్సవం మార్చి 29 నుంచి **మే 11వ తేదీకి** మార్చవలసి వచ్చింది. దానితోపాటు సన్మాన సంఘంలో చేరకోరేవారికి పెట్టిన గడువు మార్చి 22నుంచి **మే 2వ తేదీకి** పెంచడమైంది అర్ధనూట పదహార్లో, అయిదు పదులకు తక్కువకాకుండానో కట్నంగా పంపి, దేశం నలుమూలలా ఉన్న కృష్ణశాస్త్రి కవితారసజ్ఞులు సభ్యులుగా చేరుతున్నారు. రోజురోజుకీ సన్మాన సంఘం విస్తృతమవుతున్నది. మే 2 తేదీలోగా మరింతమంది సభ్యులై (1) సభ్యత్వ గౌరవలాంఛనము, (2)స్వర్ణోత్సవ సంపుటాలారూ /**కృష్ణ పక్షము** (తొలిఖండ కావ్యసంపుటి), **పల్లకీ** [మలిపద్య కావ్య సంపుటి], **శర్మిష్ఠ** [ఆరు రేడియో నాటికలు,] **ధనుర్దాసు** [మరో నాలుగు నాటికలు], **శ్రీ ఆండాళ్లు తిరుప్పావు** [కీర్తనలు—స్వరకల్పన—నాటిక], **మేఘమాల** [సినీ గేయ సంపుటి];/ (3) స్వర్ణోత్సవ సంచిక అందుకొని, శ్రీ శాస్త్రిగారి పట్ల తమకుగల భక్తి గౌరవాలు ప్రకటించ గలరనీ మే 11 నాటి మహోత్సవాన్ని మహాజన సమ్మానంగా పరిఢవిల్ల చెయ్యగలరనీ ఆశిస్తున్నాము మని యార్డర్లు గాని, డ్రాఫ్టులు గాని

"శ్రీ **M.U.** *రావు, ప్రచార కార్య నిర్వాహకులు, కృష్ణశాస్త్రి సన్మాన సంఘం,*

14 సుంకురామచెట్టి స్ట్రీట్, మదరాసు–1" అన్న చిరునామాకు పంప ప్రార్థన.

దేవులపల్లి కృష్ణశాస్త్రి సన్మాన సంఘం, మదరాసు.

రష్యన్ ప్రజల దృష్టిలో కళాకారులకే ప్రథమ స్థానం

"రష్యన్ ప్రజల దృష్టిలో కళాకారులకే ప్రధాన స్థానం వుంది. వారినే ఎక్కువగా ప్రజలు అభిమానించి గౌరవిస్తారు. తరువాత స్థానం విజ్ఞాన శాస్త్రవేత్తలది తరువాత రాజకీయ నాయకులు వస్తారు. ఇటీవల నా రష్యా పర్యటనలో నాకు ఈ అభిప్రాయం కలిగింది" అని ప్రముఖ నృత్యదర్శకుడు, నర్తకుడూ అయిన శ్రీసంపత్‌కుమార్‌ విశాఖపట్నంలో ఆంధ్రపత్రిక విలేఖరితో ఇష్టాగోష్ఠి జరుపుతూ అన్నారు.

శ్రీ సంపత్ కుమార్, శ్రీమతి ఉమాసంపత్ కుమార్‌లు ఈ సెప్టెంబరు నెల 7 వ తారీఖున రష్యా వెళ్లి సెప్టెంబరు 19 వ తారీఖు వరకూ అక్కడ నృత్య ప్రదర్శనలు ఇచ్చి ఇటీవల స్వరాష్ట్రం తిరిగి వచ్చారు. రష్యాలోని తాష్కెంట్ సమర్కండ్, ఆల్మాఆటా, రీగా, కీవ్, ఒడెస్సా, సోచీ, మాస్కో నగరాలలో కూచిపూడి, జానపదనృత్య ప్రదర్శనాలు వారు ఇచ్చారు. శ్రీశ్రీ రచించిన "విప్లవ శంఖం"ని నృత్య నాటికగా ప్రదర్శించారు.

మాస్కోలోని "సొసయిటీ ఫర్ ఇండో—సోవియట్ కల్చరల్ రిలేషన్స్" సంస్థ వారి ఆహ్వానాన్ని పురస్కరించుకుని భారత దేశంలోని "ఇస్కస్" (ఇండో— సోవియట్ కల్చరల్ సొసయిటీ) వారు శ్రీ సంపత్‌కుమార్‌ని రష్యా, పంపారు. అక్కడ సంగీతదేవి, తరంగం, శివపార్వతి, జాలరి (జానపదం) విప్లవ శంఖం (శ్రీశ్రీ రచన) ప్రదర్శించారు.

తన పర్యటనానుభవాలు వివరిస్తూ శ్రీ సంపత్ కుమార్ ఇలా చెప్పారు. "రష్యన్‌లకు భారతీయ సాంప్రదాయ నృత్యాల పట్ల ఎంతో మోజు వుంది. మాస్కోలో మా నివాస గృహానికి అక్కడ కొందరు "బాలే నర్తకులు" వచ్చి మన నృత్యాలలోని ముద్రలు భంగిమలు గురించి ఎన్నో ప్రశ్నలు నన్ను వేసి సమాధానాలు తెలుసుకున్నారు. ఒక బాలే నర్తకి అక్కడికక్కడే ఒక చీర కట్టుకుని మన నృత్య భంగిమలు కొన్ని ప్రదర్శించి నన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేసింది" అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు "నన్ను ఇంకా ఎక్కువ ఆశ్చర్య పరచినది ఏమిటంటే వారికి భారత దేశం గురించి ముఖ్యంగా ఆంధ్రదేశం గురించి పుష్కల విజ్ఞానం. మా కూచిపూడి నృత్యాలు మాస్కోలో టెలివయిజ్ చేశారు. ఈ నృత్యాలు టెలివిజన్‌లో ప్రసారం చేసినప్పుడు నర్తకి వెనుక తిరునాళ్ళలోని రామప్ప గుడి దృశ్యాల్ని ప్రదర్శించారు.

మన సాంప్రదాయ నృత్యాలకూ, కోవెళ్ళకూ

అవీ ఇవీ-అన్నీ

వుండే అవినాభావ సంబంధం, ముఖ్యంగా కూచిపూడి నృత్యానికి తెలుగు దేశానికి రావున్నగుడి దృశ్యాల్ని జతచేదామనే ఆలోచన రష్యన్‌లకి కలిగిందంటే వారికి మనసుకరించిన విజ్ఞానం ఎంతవుందో గ్రహించవచ్చు" అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. "మాస్కోలో మరో ఆసక్తిదాయకమైన సంఘటన జరిగింది. మాస్కో రేడియోతో నా అనుభవాల గురించి ప్రసంగించమన్నారు. నేను తెలుగులో ప్రసంగిస్తానని చెప్పాను. నన్ను తెలుగు విభాగానికి తీసుకువెళ్ళారు. అక్కడ తెలుగు విభాగం ఒక రష్యన్ నిర్వహిస్తున్నాడు. ఇతని పేరు అలెగ్జాండర్. ఈయన నాతో తెలుగులో మాట్లాడడం ప్రారంభించాడు. "నేను విశాఖపట్నంలో తెలుగు నేర్చుకున్నాను" అన్నారు. "మాది విశాఖపట్నం దగ్గర విజయనగరం" అని నేను చెప్పాను. వెంటనే అతను "విశాఖపట్నంలో నేను వున్నప్పుడు మీ విజయనగరం కూడా ఒక మారు వచ్చాను" అన్నాడు. ఈ సంభాషణతో నా ఆనందానికి అవధులు దాటాయి. తరువాత తెలుగులో 15 నిముషాల ప్రసంగం రికార్డు చేశారు." అన్నారు శ్రీ సంపత్‌కుమార్.

Printed and Published by S NageswaraRao at the Andhra Patrika press MallikarjunaRao Street Gandhinagar Vijayawada 3 Editor S Radhakrishna




నమ్మా నమ్మకపో

(30వ పేజీ తరువాయి)

★ లిబియా దేశంలోని 'అజీజియా' పట్నంలో ఉష్ణోగ్రత ఒక సమయంలో 136 డిగ్రీలు చేరింది

★ మంచి జాతికి చెందిన త్రాచుపాము పడగ విప్పి తన తోకమీద ఎదుమెనిమిది అడుగుల పొడవున నిలబడగలదు (18 అడుగులు) [అని కొందరంటారు]

★ ఆడ పెంగ్విన్ పక్షి గ్రుడ్డు పెట్టిన తరువాత మగ పెంగ్విన్ పక్షి ఆ గ్రుడ్డును తన కాళ్ళమీద పెట్టుకుని పొదుగుతుందిట



★ ఏనుగు తొండంలో నలభైవేల కండరాలున్నాయి

★ ఏమ్స్టర్‌డామ్ పట్నం మూరుద్వీపముల కలయిక

★ అమెరికాలోని కేప్‌కెన్నడీ వద్ద గల అంతరిక్షయానానికి సంబంధించిన సాటరన్ రాకెట్ వుండే స్థలంలో — న్యూయార్కులోని యునైటెడ్ నేషన్స్ కార్యాలయం యిమిడిపోగలదు

★ ఆకాశంలో ఒకసారి చూస్తే మన కంటికి కనబడే నక్షత్రాలు సుమారు ఆరువేలు ?! చంద్రుని మీదనుంచి చూస్తే నక్షత్రాలు మినుకు మినుకు మనవు ●

ప్రశ్నావళి

—కె రామలక్ష్మి

శేషు ధవళేశ్వరం

నేడు స్త్రీలకి జరిగే అన్యాయాలన్నీ మీకే అన్వయించుకొని వుండే మీ వాగ్ధోరణి చాలా బాగుంటుందండీ

★ నాకే జరగక్కరలేదు — ఎవరికి జరిగినా మనలో స్పందన రియాక్షన్ వుంటుంది అది లేకపోతే—మనిషెలా అవుతారు ? ఎం గోటికి దెబ్బ తగిలితే కంటికి నీరెందుకు వస్తుంది ?

ఆర్ ఎమ్ సికింద్రాబాదు

ఎన్నిసార్లు చదివినా జ్ఞాపకం వుండకపోతే ఎం చెయ్యాలి ?

★ గుడ్డెద్దు చేలో పడ్డట్టు చదివితే ప్రయోజనం లేదు చదివినది బుర్రకి నిజంగా ఎక్కాలంటే — రాయాలి అప్పుడే మనస్సుని పట్టి—జ్ఞాపకం వుంటుంది

వి పి బెంగుళూరు

నా ప్రశ్నకి సమాధానం యివ్వకపోతే మీ తల పగులుతుంది ఏమంటారు ?

★ ఏమంటాను — పగిలిపోయింది నీ ఉత్తరం చదివాక చిన్నాభిన్నమైన నా మెదడు ముక్కలు ఏరుకుంటున్నాను !

ఎస్ ఎస్ హైద్రాబాదు

ఒక మనిషి మరణించినప్పుడే మనిషిని గురించి గొప్పగా చెప్పుకుంటారెందుకు ?

★ చనిపోయిన ప్రాణి తనని తను డిఫెండు చేసుకోలేదు సుక — మంచే చెప్పి వూరుకుంటారు నిల్ నిసి బోనమ్ అన్నారు — మంచి తప్పించి మరేం చెప్పరు — చనిపోయిన వారి గురించి అని

ఎ ఆర్ కె ఆర్ పామూరు

ఇప్పటికి మూడు సంవత్సరాల [illegible] నా మనస్సు దోచు [illegible] చెయ్యమంటారు ?

కె జె ఆర్ కరీంనగరు

మీరు తెలివిగల అభివృద్ధి నిరోధకులు అంటాను

★ మధ్య నా తెలివికూడా చేర్చడం ఎందుకు ? సూటిగానే అనండి — అభివృద్ధి నిరోధకురాలనని ! (నా పద్ధతి కాదన్నవాళ్ళని నేను విప్లవవాదులనడం లేదు నా మాటతో ఏకీభవించని వారిని — బూర్జువాలని అనడంలేదు నేను నమ్మనివాటిని నమ్ముతున్న వాళ్ళని మూఢులనీ మూర్ఖులనీ అనడంలేదు మరింక నేనెలా అభివృద్ధి నిరోధకురాల నయ్యానబ్బా !)

★ ఇప్పుడు పుస్తకంలో చిక్కింది కనుక — కొనుక్కుని దాచుకోండి

కె ఎస్ ఎల్ రాయగడ

తాను చెడిపోతూ ఇతరులను బాగు చేయడంలో త్యాగం వుంది

★ మన తెలుగు సినిమా నగటు స్త్రీ పాత్రలు చేసే ఘనకార్యమే అది !

జి ఏ ఎస్ హైద్రాబాదు

శ్రీరామచంద్రుడు నరుడా ? దేవుడా ?

★ ఈ ప్రపంచంలో మానవ ప్రవర్తన కొక నమూనా వ్యక్తిగా నరరూపం దాల్చిన దేవుడనేవారు కాని ఇప్పుడలా అనడంలేదు—తెలుగు సినిమా హీరోల్లాగా వెన్నెముక లేనివాడిగా శరత్ హీరోలాగా ఓ నిర్ణయం తనకై తాను తీసుకోలేని వాడిలాగా రూపాంతరం చెందించాలని నమూనాలు రాస్తున్నారు (దీన్నిబట్టి నేర్చుకోవలసిన నీతి ఏమిటో తెలుసా ? — నిస్వార్థ సేవాపరాయణత అపార్థాలకు దారి తీస్తుందని)

ఎం ఎం ఆర్ కలకత్తా

సంఘంలో పెద్దమనిషిగా తిరుగుతూ దొంగతనం చేసే పెద్దమనిషిని ఏమనాలి ?

★ ఏమీ అని మాట మిగలకండి ఏ మీసా కిందో కావలసిన వి ఐ పి లైతే మనకే నష్టం !

ఎన్ ఎస్ వి ఆర్ ఆముదాలవలస

మన రాష్ట్రంలో వున్న పత్రికలు అభ్యుదయ రచయితలకు ప్రోత్సాహం ఇవ్వలేకపోతున్నాయి మావాడు మూడు నవలలు రాశాడు

★ ఆదీ ఎంగతి ! మీవాడి మూడు నవలలూ వేసివుంటే మీరీ మాట అనేవారే కాదు కాకిపిల్ల కాకికి ముద్దు మీవాడి కథలు మీకు ముద్దు పత్రికల వారికి నచ్చకపోతే — వారిని తప్పు పట్టడం అర్థంలేనిది

వి ఎమ్ వి ఎస్ టి జె వి జె ఆర్ జి చిత్తూరు

ముందొక మాట వెనక ఒక మాట అనేవారిని ఏమనాలి ?

★ పట్టించుకోకూడదు అంతే మనం లెక్కచెయ్యమని గ్రహించిన నాడు వాళ్ళే మానుకుంటారు

ఎమ్ వి ఆర్ తిరుపతి

నేను మగవాడ్ని నేను మీ బాధ అర్థం చేసుకోగల్గుతున్నాను

★ రక్షించారు కొందరు మనని అర్థం చేసుకోవడమే — మహద్భాగ్యం అనుకోవాలి !

డి హెచ్ ఆర్ హైదరాబాదు

మీ పెద్ద లెంతసేపూ అనుభవజ్ఞులం — మా సలహాలు పాటించండి అంటూ గోల పెడతారు మేం ఆమాత్రం బోడి అనుభవం సంపాదించలేమా ?

★ ఎందుకు సంపాదించలేరు — విశేషంలా సంపాదించవచ్చు కాని అనుభవజ్ఞుల సలహా—అనుభవశూన్యుల తప్పులకంటే ఖరీదు కాదే జ్ఞాపకం వుంచుకుంటారు కదూ ?!

మావూరి గంగ లో శుభ లక్ష్మి



Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

